RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :150 గురువారం , సెప్టెంబర్ 18, 2025, పేజీలు -20 వెల :5/-



# ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది

-దాని స్ఫూర్తి ఆధారంగానే తెలంగాణ పోరాటం
-సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది
-బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి తావులేకుండా పాలన
-విద్యారంగంలో సమూల మార్పులు తీసుకుని వస్తున్నాం
-విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యానికి పెద్దపీట వేస్తున్నాం
-సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్న రైతు సంక్షేమ పథకాలు
-డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు
-పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహణ..ఫలితాల వెల్లడి
-సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం
-కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు
-తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి
-అమరుల స్థూపం వద్ద ఘనంగా నివాళి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాటస్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టాం అని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యతో పాటు–క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం అని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సత్తాచాటారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం తెచ్చే పథకాలు - మిగతా2లో

# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

పాక్ అణుబెదరింపులకు లొంగేది లేదు
ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తా చాటాం
మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. 2లో

# తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ

**అదే పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ నియంతృత్వంపై పోరు**
**తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఎగరేసిన కెటిఆర్**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం అన్నారు. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. - మిగతా2లో



# విద్యావిధానంలో సమూల మార్పులు

**-పేదరిక నిర్మూల జరిగేలా ఉండాలి -దేశానికి రోల్‌మోడల్‌గా తీర్చి దిద్దండి**
**-అధికారులకు సిఎం రేవంత్ సూచన**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) విద్యావిధానంలో సమూల మార్పులు, ప్రక్షాలళనకు నిర్ణయం తీసుకున్నామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యా విధానంలో మార్పులతో పాటు పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. అంతేగాకుండా- మిగతా2లో




# అమరుల ఆశయాలను కొనసాగిస్తున్నాం

**సిద్దిపేటలో జెండా ఎగురేసిన మంత్రి పొన్నం**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) : తెలంగాణ ఉద్యమం అనేది నీళ్ళు, నిధులు, నియామకాలు, ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజల ఆకాంక్షలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ లో జాతీయ జెండాను పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. అనంతరం బైరాన్ పల్లి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. 1948 ఆగస్టు 27న వందలాది మంది అసువులు బాసిన అమరులకు నివాళు లర్పించారు. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు, తెలంగాణ అమరవీరులకు జోహార్లు అని అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజా పాలన దినోత్సవం గా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, సిపి అనురాధ, ఇతర అధికారులు పాల్గొన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విలీనం సందర్భంగా సిద్దిపేట జిల్లా వీర బైరాన్ పల్లి అమరవీరుల స్థూపం, చారిత్రాత్మక బురుజు వద్ద ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, డిసిపి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, పూజల హరికృష్ణ, ఇతర ముఖ్య నేతలతో కలిసి అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది.

## నిరుద్యోగుల సమస్యలను రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తా: రాజగోపాల్ రెడ్డి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) నిరుద్యోగ యువత కష్టాల్లో ఉన్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మేనిఫెస్టో ప్రకారం ఉద్యోగ అవకాశాలు భర్తీ చేయాలని అన్నారు. ప్రజాపాలన దినోత్సవం - మిగతా2లో

## ఓటర్ల జాబితా ప్రక్షాళలను స్వాగతిస్తున్నాం

-చొరబాటుదారులను కాపాడే యత్నంలో రాహుల్
-మండిపడ్డ కేంద్రహోంమంత్రి అమిత్ షా



(తెలంగాణపత్రికప్రతినిధి)ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం 'ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియకు భాజపా మద్దతిస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించారు. 2లో




## తెలంగాణ RTCలో డ్రైవర్లు, శ్రామిక్ పోస్టులకు నోటిఫికేషన్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) : తెలంగాణలో నిరుద్యోగులకు కాంగ్రెస్ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(TGSRTC)లో డ్రైవర్లు, శ్రామిక్ పోస్టులకు తెలంగాణ పోలీస్ నియామక మండలి నోటిఫికేషన్ జారీ చేసింది. 2లో




## ఇవిఎంలపై ఇక అభ్యర్థుల ఫోటోలు

2లో
వెల్లడించిన కేంద్రెన్నికల సంఘం

## మోడీకి రాష్ట్రపతి జన్మదిన శుభాకాంక్షలు

2లో
విషెష్ తెలిపిన పులువురు నేతలు



## ఎందరో త్యాగాల ఫలితం తెలంగాణ

ప్రజాపాలనలో జెండా ఎగురేసిన మంత్రి శ్రీధర్ బాబు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) సాయుధ పోరాటంలో ఎందరో తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి పాత్ర ఎనలేదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అమరులు చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సాయుధ పోరాటం పాల్గొన్నారని గుర్తు చేశారు. ప్రజలందరికీ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ ఉద్యమాల చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటం గొప్పదని, తెలంగాణ చరిత్రకు శ్రీకారం చుట్టిన శుభదినమని, బానిసత్వ సంకెళ్లను తెంచడానికి అమరులైన వారికి నివాళులర్పి స్తున్నామని, నాటి సాయుధ పోరాట స్ఫూర్తితోనే ఇప్పుడు ప్రజాపాలన సాధించుకున్నామని, కష్టమో, నష్టమో ప్రజలతో పంచుకుంటున్నామన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా సూర్యాపేటలో మంత్రి జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. 2లో



## తెలంగాణ చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) తెలంగాణ చరిత్రను బిజెపి వక్రీకరిస్తోందని తెలంగాణ జాగృతి నేత కవిత మండిపడ్డారు . తెలంగాణ జాగృతి కార్యాలయంలో విలీన దినోత్సవంలో భాగంగా జాతీయ జెండాను కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విలీన దినోత్సవమేనని స్పష్టం చేశారు. ఫెడరల్ స్ఫూర్తికి ఎప్పటికీ బిజెపి వ్యతిరేకం కాదని, - మిగతా2లో



## 140 కోట్ల మందికి ప్రయోజనం కలిగేలా జిఎస్టీ

-జిఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతికి ఊరట
-ముఖ్యంగా వ్యవసాయరంగంపై భారీ ఓదార్పు
-ఉప్పులు, పప్పులు,సబ్బులవంటి నిత్యావసరాల ధరలు తగ్గుదల 2
-కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

## గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్

2
ఇద్దరు మహిళా మావోయిస్టుల మృతి



## పంట వ్యర్థాలను తగులబెడుతూ పర్యావరణ విధ్వంసమా

2లో
కొందరినైనా జైలుకు తరలిస్తే బుద్ధి వచ్చేలా లేదు
సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ కీలక వ్యాఖ్యలు

## జార్జియాలో భారతీయులకు అవమానం

**చలిలో వీధుల్లో కూర్చోబెట్టిన అధికారులు**



(తెలంగాణపత్రికప్రతినిధి)ఈ వీసాలు, సరైన పత్రాలతో జార్జియాకు వెళ్లిన తమ పట్ల అక్కడి అధికారులు అమానవీయంగా ప్రవర్తించారని ఓ భారతీయ మహిళ ఆరోపించారు. జంతువుల్లా వీధుల్లో కూర్చోబెట్టారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. 2లో

## ఉత్తరాఖండ్ వర్షాలకు 15మంది మృత్యువాత

**900మందిని కాపాడిన సహాయక సిబ్బంది**

(తెలంగాణపత్రికప్రతినిధి)ఉత్తరాఖండ్‌లోసోమవారం రాత్రి కురిసిన క్లౌడ్ బరస్ట్ భారీ వర్షాలకు 15 మంది మృతి చెందారు. డెహ్రాడూన్‌లో 13 మంది, పిథోరాఘర్, నైనిటాల్‌లో ఒక్కొక్కరు చొప్పున మొత్తం 15 మంది చనిపోయారని రాష్ట్ర అత్యవసర ఆపరేషన్ విభాగం బుధవారం తెలిపింది. - మిగతా12లో



## తెలంగాణ RTCలో డ్రైవర్లు, శ్రామిక్ పోస్టులకు నోటిఫికేషన్

-మొదటి పేజీ **తరువాయి:** ఈ మేరకు మొత్తం 1,743 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చింది. దీని ద్వారా 1,000 డ్రైవర్ పోస్టులు, 743 శ్రామిక్ (వర్క్‌మెన్) పోస్టులను భర్తీ చేయనున్నారు.అక్టోబర్ 8వ తేదీ ఉదయం 8:00 గంటల నుంచి అక్టోబర్ 28వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. దరఖాస్తు ప్రక్రియ ఆన్‌లైన్ మోడ్‌లో మాత్రమే జరుగుతుంది. పూర్తి వివరాల కోసం https://www.tgprb.in/ వెబ్‌సైట్ చూడవచ్చు.

## ఓటర్ల జాబితా ప్రక్షాళలను స్వాగతిస్తున్నాం

-మొదటి పేజీ **తరువాయి:** చొరబాటుదారుల ఓట్లతో గెలవాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా దిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంలో స్థానిక ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. చొరబాటుదారులను కాపాడేందుకే రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇటీవల 'ఓటర్ అధికార్ యాత్ర' నిర్వహించింది. వారి ఓట్లతో ఎన్నికల్లో గెలవాలని చూస్తోంది. దేశ ఓటర్లను విశ్వసించడం లేదు. హస్తం పార్టీ అసలు స్వరూపాన్ని గుర్తించే సమయం ఆసన్నమైంది. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం ప్రత్యేక సమగ్ర సవరణకు భాజపా మద్దతిస్తోందని అమిత్ షా పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని అమిత్ షా తెలిపారు. గత 11 ఏళ్లలో 60 కోట్లమంది పేదలకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించినట్లు- చెప్పారు. సర్జికల్ స్ట్రైక్స్ వైమానిక దాడుల ద్వారా ప్రధాని మోదీ దేశ సరిహద్దుల్లో భద్రతను కాపాడుతున్నారని ప్రశంసించారు. 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పారన్నారు.

## మోడీకి రాష్ట్రపతి జన్మదిన శుభాకాంక్షలు

-మొదటి పేజీ **తరువాయి:** ప్రధాని నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు రాష్ట్రపతి ద్రౌపదిముర్ము శుభాకాంక్షలు తెలిపారు. 'భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీజికి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు. మీ అసాధారణ నాయకత్వం ద్వారా దేశంలో గొప్ప లక్ష్యాలను సాధించే సంస్కృతిని పెంపొందించారు' అని ముర్ము ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.మోడీ పుట్టినరోజు సందర్భంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మోడీ త్యాగం, అంకితభావానికి చిహ్నమని, కోట్లాది మంది దేశ ప్రజలకు ప్రేరణగా నిలుస్తారని అమిత్‌షా ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు. ప్రధానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీలు బర్త్‌డే విషెస్ తెలిపారు. ఆయన ఆరోగ్యంగా, ఆయుష్షుతో ఉండాలని కోరుకుంటూ.. ఎక్స్‌లో పోస్టు చేశారు. ఢిల్లీ మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ కూడా మోడీకి పుట్టినరోజు శుభాకాంక్షు తెలిపారు.

## ఎందరో త్యాగాల ఫలితం తెలంగాణ

-మొదటి పేజీ **తరువాయి:** పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనదన్నారు.రైతుల కోసం తీసుకొచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని, ఏ రాష్ట్రంలో చేయని విధంగా రైతులకు మేలు చేస్తున్నామని, ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయం రాజీ పడడంలేదని స్పష్టం చేశారు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, పారదర్శకంగా పోటీ- పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించామని, సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ధరణి అవకతవకలను భూభారతితో తో ఆధునీకరించామని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తీసుకొచ్చి సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. తమ పాలనలో తావులేదని, స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్ మోడల్‌గా ఉన్నామని తెలియజేశారు.పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయం త్వరలో ముగిసిపోతుందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. దీనిపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని అన్నారు. సూర్యాపేటలో జరిగినప్రజా పాలన వేడుకల్లో ఆయన మాట్లాడారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయం స్పీకర్ పరిధిలో ఉందన్నారు. అఫిడవిట్లలో ఎమ్మెల్యేలు అన్ని విషయాలూ వెల్లడించారని చెప్పారు. టీజీపీఎస్సీ చిత్తశుద్ధితో ముందుకెళ్తోందన్న ఆయన.. గ్రూప్ 1 పరీక్షల్లో ఎలాంటి అక్రమాలు జరగలేదని పునరుద్ఘాటించారు. ఉద్యోగాలు సాధించిన ప్రతిభావంతులపై నిందలు వేయడం అన్యాయమన్నారు.

## తెలంగాణ చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి: కవిత

-మొదటి పేజీ **తరువాయి:** ఫెడరల్ స్ఫూర్తికి ఎప్పటికీ బిజెపి వ్యతిరేకం కాదని, మతవిద్వేషాలను బిజెపి రెచ్చగొడుతోందని విమర్శించారు. తెలంగాణ విలీనంలో కాంగ్రెస్ చేసిందేమీ లేదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీపై ప్రేమ లేకపోతే దుష్ప్రచారం ఆపాలని బిజెపి నేతలకు చురకలంటించారు. కేంద్రానికి సీఎం రేవంత్ లేఖ రాయాలని సూచించారు. ఇతర రాష్ట్రాల్లో విమోచన దినోత్సవాలు బిజెపి వాళ్లు చేశారా? అని ప్రశ్నించారు. తెలంగాణలో రెచ్చగొట్టడానికి బిజెపి వాళ్లు విమోచన దినోత్సవం జరుపుతున్నారని దుయ్యబట్టారు.

## గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్

-మొదటి పేజీ **తరువాయి:** మహారాష్ట్రలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గడ్చిరోలి దండకారణ్యంలో భద్రత బలగాలు, నక్సల్స్ మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఇందులో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. ఎటపల్లి తాలూకాలో మోదస్కే గ్రామాన్ని ఆనుకుని ఉన్న అడవిలో మావోయిస్టుల గట్టా లాస్ సభ్యులు ఉన్నారనిపోలీసులకు సమాచారం అందింది.. అప్రమత్తమైన భద్రతబలగాలు, పోలీసులు కూంబింగ్ నిర్వహించాయి. గడ్చిరోలి పోలీసుల ప్రత్యేక యాంటీ-నక్సల్ కమాండో స్క్వాడ్ సీ60 ఐదు యూనిట్లతో పాటు-, అహేరి నుంచి సీఆర్పీఎఫ్ బృందం వెంటనే సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది. ఈక్రమంలో మావోయిస్టులు వారిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈఘటన నలో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. వారి వద్ద నుంచి ఆటోమేటిక్ ఏకే 47 రైఫిల్ సహా పెద్ద ఎత్తున ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈప్రాం తంలో నక్సల్ వ్యతిరేక కూంబింగ్ కార్యకలా పాలు ఇంకా కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.

## జార్జియాలో భారతీయులకు అవమానం

-మొదటి పేజీ **తరువాయి:** తమ వద్ద అన్ని పత్రాలు ఉన్నప్పటికీ, 5 గంటలకు పైగా గడ్డకట్టే చలిలో ఉంచారన్నారు. ఆ సమయంలో ఆహారం ఇవ్వకపోగా, కనీసం టాయిలెట్‌కు వెళ్లేందుకు కూడా అనుమతించలేదని పేర్కొన్నారు. 2 గంటల పాటు- తమ పాస్‌పోర్టులను తీసుకుని జంతువుల్లా ఫుట్‌పాత్‌పై కూర్చోబెట్టార న్నారు. నేరస్థుల్లా తమను వీడియోలు కూడా తీసినట్టు- తెలిపారు. కానీ అధికారులు ప్రవర్తించిన తీరుపై వీడియో తీస్తున్న తమను అడ్డుకున్నట్టు- వివరించారు. పత్రాలను పూర్తిగా పరిశీలించకుండానే వీసాలు తప్పుగా ఉన్నాయని చెప్పారని వెల్లడించారు. భారతీయుల పట్ల జార్జియా అధికారుల తీరు సిగ్గుచేటని, ఆమోద యోగ్యం కాదంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పోస్టుకు ప్రధాని మోడీ , విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ లను ట్యాగ్ చేశారు. ఈ సంఘటనపై మన ప్రభుత్వం స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ధ్రువీ పోస్టు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఈ క్రమం లోనే కొంతమంది నెటిజన్లు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సమస్య చాలా కాలంగా ఉందని, జార్జియా గురించి ఇలాంటి పోస్టులు తాను గతంలో కూడా చూశానని, ఓ నెటిజన్ కామెంట్ చేశాడు.

# ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది

-మొదటి పేజీ **తరువాయి:** ఏ రాష్ట్రం చేయని విధంగా వారికి మేలు చేస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించాం. సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' వల్ల రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. మా ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తెచ్చి సమర్థంగా అమలు చేస్తున్నాం. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు. దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం. 904 టీఎంసీల సాధనకుట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపిస్తాం. కృష్ణా జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాం. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా వెనకడుగు వేసేది లేదన్నారు. హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. ఈ నగరాన్ని గేట్‌వే ఆఫ్ వరల్డ్‌గా తీర్చిదిద్దుతాం. 2047 నాటికి మన రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలి. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకొస్తున్నాం. కాలుష్యం లేని నగరంగా మారుస్తున్నాం. మూసీ నది పక్కన జీవించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు కల్పిస్తాం. ఈ పరిధిలో ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పర్యాటకులను ఆకర్షించేలా మూసీ నదిని మారుస్తాం. ఈ ఏడాది డిసెంబర్ 9 లోగా అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. త్వరలోనే మెట్రో విస్తరణ పనులు ప్రారంభిస్తాం. తెలంగాణ అంటేనే పోరాటాలు, త్యాగాలకు వేదిక. యువత పాలిట శాపంగా మారిన డ్రగ్స్ సమస్యను అరికడతాం. మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి. వీటిని అరికట్టడంలో మన పోలీసులు సత్తా చాటారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నాం. డిసెంబర్ 9న రాష్ట్ర ప్రజలకు దీన్ని అందిస్తాం. దేశానికి గొప్ప నగరం నిర్మించాలనే ఉద్దేశంతో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ తెస్తున్నాం. దీంతో రాష్ట్ర ఆదాయం బాగా పెరుగుతుంది. రీజినల్ రింగ్ రోడ్డు కూడా అభివృద్ధి సూచిక కానుంది. 12 రేడియల్ రోడ్లు వేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిది 1948, సెప్టెంబర్ 17... ఈ పోరాటంలో ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛాపతాకను ఎగుర వేసిన రోజు.. ఈ గడ్డపై రాచరికానికి గోరీ కట్టి... ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు సెప్టెంబర్ 17.. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం.. రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వేచ్ఛ మన జీవన విధానం.. ఆ స్వేచ్ఛా సాధనకు ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనది.. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వం సంకెళ్లను బద్ధలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను.. సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి.. అదే విధంగా డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరోమైలు రాయి.. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో మొదలైన స్వరాష్ట్ర ప్రస్థానం తిరిగి మళ్లీ నియంతృత్వ నిర్బంధంలోకి జారి పోయిన తీరు గడచిన పదేళ్లలో మనం చూశాం.. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో నిన్నటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా పాలనను తెచ్చుకున్నాం అని అన్నారు. విద్యనే మన విజయానికి వజ్రాయుధం అని మేం నమ్ముతున్నాం.. గొప్ప విజన్ తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ఆలోచన చేశాం.. భవిష్యత్ లో తెలంగాణ విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ఈ స్కూళ్లు కేంద్రాలుగా మారబోతున్నాయి.. విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు.. భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడిగా మేం భావిస్తున్నామని అన్నారు. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇన్నోవేషన్ కు పెద్దపీట వేస్తున్నాం.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-, తెలంగాణ రైజింగ్ 2047 రాష్ట్రాన్ని సగర్వంగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంతకుముందు అమరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

## విద్యావిధానంలో సమూల మార్పులు

-మొదటి పేజీ **తరువాయి:** అంతేగాకుండా తెలంగాణ విద్యావిధానం దేశానికి రోల్ మోడల్ కావాలని అన్నారు. తెలంగాణ నూతన విద్యా విధానంపై సిఎం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం అని అంతర్జాతీయ స్థాయికి మన విద్యా విధానం సరితూగట్లేదని తెలియజేశారు. ఏటా లక్షా 10 వేల మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు వస్తున్నారని, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లతో 15 శాతం మందికే ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. విద్యాశాఖ కు రూ. 21 వేల కోట్లు- కేటాయిస్తే.. 98 శాతం జీతాలకే పోతోందని, విద్యా విధానంలో మార్పులు తీసుకురావడమే తన ధ్యేయం అని పేర్కొన్నారు. 73 లక్షల మంది యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే తన లక్ష్యం అని దేశ విద్యా విధానాన్ని మార్చేలా తెలంగాణ విద్యా విధానం ఉండాలని అధికారులకు సూచించారు. పాఠశాల విద్యలో లోపాలున్నాయని, విద్యా అంశంలో రాజకీయ ఇబ్బందులు ఎదుర్కోవడానికి సిద్ధం అని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. సమీక్షలో కె. కేశవరావు, ఆకునూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

## పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

-మొదటి పేజీ **తరువాయి:** సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం అని మోదీ అన్నారు. దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. అణు ముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మన బలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు కథనాలు వచ్చాయి. తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడించాడు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోదీ వ్యాఖ్యలు చేశారు. పుట్టిన రోజున మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తోన్న ప్రధాని మోదీ.. స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకాలను తీసుకొచ్చారు.

## నిరుద్యోగుల సమస్యలను రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తా: రాజగోపాల్ రెడ్డి

-మొదటి పేజీ **తరువాయి:** ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా గన్ పార్క్ వద్ద ఉన్న అమరవీరుల స్తూపానికి రాజగోపాల్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్ గద్దె దించడంలో యువత పాత్ర కీలకమన్నారు. నిరుద్యోగులకు అండగా ఉంటామని అమరవీరుల సాక్షిగా చెప్తున్నానని, సిటీ సెంట్రల్ లైబ్రరీ, అశోక్ నగర్ వస్తానని తమ నిరసనలకు మద్దతిస్తానని తెలియజేశారు. నిరుద్యోగుల సమస్యలను సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, తెలంగాణకు అన్యాయం జరగవద్దనే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ

-మొదటి పేజీ **తరువాయి:** సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కొందరు విమోచనం అని, మరికొంత మంది విలీనం అని, ఇంకొంత మంది విద్రోహమని రకరకాలుగా అనవచ్చు గాక, కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది అసువులు భాసారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శం. వారందరికి బీఆర్ఎస్ తరపున, కేసీఆర్, ప్రతి గులాబీ సైనికుడి తరపున వారి అమరత్వానికి శిరసు వంచి వినమ్రంగా నివాళు లర్పిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. సాయుధ పోరాటం నుంచి మొదలుపెడితే తొలి దశ తెలంగాణ ఉద్యమమైనా, ఆ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన మలిదశ పోరాటమైనా, ఇవాళ్టికి కూడా ఈ నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమైనా.. వీటన్నింటికి బీజం పడ్డది తెలంగాణ సాయుధ పోరాటంతోనే. ఒక షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, ఆరుట్ల కమలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, రావి నారాయణరెడ్డి లాంటి ఎంతో మంది పెద్దలు ఆనాడు పోరాట స్ఫూర్తితో బండెనక బండికట్టి అని అద్భుతమైన కవితలు రాశారు. ఆ పెద్దల స్ఫూర్తితో, మరి భవిష్యత్‌లో కూడా ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్మిస్తూ తెలంగాణలో తిరిగి సంక్షేమ రాజ్యం రావాలని, రైతు రాజ్యం రావాలని, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామ్య వాతావరణం రావాలని ఆశయంతో కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా మా విద్యార్థి తమ్ముళ్లు, చెల్లెళ్లు పోరాడుతున్నారు.

## ఇవిఎంలపై ఇక అభ్యర్థుల ఫోటోలు

-మొదటి పేజీ **తరువాయి:** ఈవీఎం మిషిన్ పై గుర్తులే కాకుండా అభ్యరథుల ఫోటోలు కూడా ఉండేలా చర్యలు చేపడతామని ఇసి తెలిపింది. ఓటర్లు కన్ఫ్యూజ్ అవుతూ కొన్ని సార్లు ఒకరికి వేయాల్సిన ఓటు- మరొక అభ్యర్థికి వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇకనుంచి ఆ కన్ఫ్యూజన్ కు తావు లేకుండా మరింత క్లారిటీగా ఈవీఎం మిషన్లను తయారు చేస్తున్నట్లు- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఓటర్ ఫ్రెండ్లీగా ఉండేలా ఈవీఎంలను తయారు చేస్తున్నట్లు- ఈసీ బుధవారం ప్రకటించింది. బ్యాలెట్ పేపర్ మరింత పెద్దదిగా ప్రింట్ చేయడంతో పాటు- అభ్యర్థుల కలర్ ఫోటోను కూడా ముద్రించనున్నట్లు- పేర్కొంది. ఈ మార్పులను బీహార్ ఎన్నికల నుంచి ప్రారంభిస్తున్నట్లు- చెప్పింది. ఎన్నికల నియమావళి, 1961 లోని రూల్ 49ఇ నింబంధనలను మారుస్తూ.. అభ్యర్థుల ఫోటోలను పెద్దసైజులో.. కలర్ లో ప్రింట్ చేయనున్నట్లు- ప్రకటించింది. ఈ సదుపాయం కల్పిస్తున్నట్లు- పేర్కొంది. అదే విధంగా సీరియల్ నెంబర్ కూడా చాలా స్పష్టంగా ఇవ్వనున్నట్లు- పేర్కొంది. గతంలో ఉన్న నిబంధనల ప్రకారం.. ఈవీఎం బ్యాలెట్ పేపర్లపై కేవలం క్యాండిడేట్స్ డీటైల్స్ ఉంటే సరిపోయేవి. అంటే అభ్యర్థి పేరు, పార్టీ గుర్తు , సీరియల్ నెంబర్, చిన్న ఫోటో (బ్లాక్ అండ్ వైట్ లో) ఉండేది. మార్చిన నిబంధనల ప్రకారం.. బ్యాలెట్ కు సంబంధించి డిజైన్, లేఔట్ పూర్తిగా ఓటర్ ఫ్రెండ్లీగా తయారు చేస్తున్నట్లు- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. పోలింగ్ బూత్ లలో ఎలాంటి కన్ఫ్యూజన్ లేకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. ఇప్పటికే గత ఆరు నెలల్లో ఎన్నికలకు సంబంధించి 28 మార్పులు తీసుకొచ్చినట్లు- చెప్పిన ఈసీ.. ఎన్నికల సరళిని సులభతరం చేసేందుకు నిబంధనలు మార్చుతున్నట్లు- పేర్కొంది. అభ్యర్థుల పేర్లతో పాటు- నోటా కూడా ఒకే ఫాంట్ లో.. లార్జ్ సైజ్ లో ప్రింట్ అవుతుందని తెలిపింది.

## పంట వ్యర్థాలను తగులబెడుతూ పర్యావరణ విధ్వంసమా

-మొదటి పేజీ **తరువాయి:** పంట వ్యర్థాల దహనంపై దాఖలైన పిటిషన్లపై తాజాగా విచారణ జరిపిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇందుకు పాల్పడుతున్న కొంతమందినైనా జైలుకు పంపితేనే మిగితా వారికి గట్టి సందేశం ఇచ్చినట్టవుతుందని వ్యాఖ్యానించింది. రైతులు మనకు అన్నం పెడుతున్నారని, అయితే దాని అర్థం పర్యావరణాన్ని పాడు చేస్తుంటే సైలెంట్‌గా చూస్తూ ఉండమని కాదని సీజేఐ బీఆర్ గవాయ్ అన్నారు. పంట వ్యర్థాలను తగులబెట్టకుండా రైతులకు సబ్సిడీలు, వివిధ పరికరాలు అందిస్తున్నట్టు కోర్టుకు అమికస్ క్యూరీ అపరాజిత సింగ్ తెలిపారు. అయితే ఉపగ్రహాలు ఆయా ప్రాంతాల్లో వెళ్తున్నప్పుడు కాకుండా మిగిలిన సమయాల్లో పంట వ్యర్థాలను కాల్చుకోవచ్చని అధికారులు తమకు చెప్పినట్టు- రైతులు పదేపదే చెబుతున్నారని, దీనిపై ఎన్నిసార్లు ఉత్తర్వులు ఇచ్చినా ప్రయోజనం ఉండటం లేదని విన్నవించారు. దీంతో ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. కొందరినైనా జైలుకు పంపితేనే తక్కినవారికి సరైన సందేశం వెళ్తుందన్నారు. రైతులపై జరిమానా విధించే ఆలోచన ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. పర్యావరణాన్ని పరరిక్షించాలనే నిజమైన ఉద్దేశమే ఉంటే మీరెందుకు ఇలాంటి చర్యలకు దూరంగా ఉండాలని నిలదీశారు. వ్యర్థ పదార్థాలను తగులబెట్టేందుకు బయోఫ్యూయెల్స్ వాడుతున్నట్టు- కూడా వార్తలు వస్తున్నాయని సీజేఐ అన్నారు. రైతులు ప్రత్యేకమైన వారే, వాళ్ల వల్లే మనకు అన్నం దొరుకుతుంది. అలాగని పర్యావరణాన్ని పాడుచేస్తుంటే చూస్తూ ఊరుకోలేం కదా? అని ప్రశ్నించారు. కొన్ని రాష్ట్రాల్లోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుల్లో ఖాళీలు ఉండటంపైనా సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. మూడు నెలల్లోగా అన్ని ఖాళీలను భర్తీ చేయాలని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ- మేనేజిమెంట్‌కు అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ప్రతి ఏడాది శీతాకాలంలో ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో వాతావరణ కాలుష్యం తీవ్రస్థాయికి చేరుకుంటోంది.

## 140 కోట్ల మందికి ప్రయోజనం కలిగేలా జిఎస్టీ

-మొదటి పేజీ **తరువాయి:** దేశంలోని 140 కోట్ల మందికి వర్తించే విధంగా జీఎస్టీపై పెద్ద నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈనెల 22 నుంచి అమల్లోకి వస్తాయని చెప్పారు. విశాఖపట్నంలోని మధురవాడలో జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. ప్రధానంగా వ్యవసాయరంగానికి ఎంతో మేలు చేకూర నుందని అన్నారు. రైతులకు మేలు చేసే విషయంలో నష్టమైనా ఫర్వాలేదని ప్రధాని మోడీ పట్టుబట్టారని అన్నారు. ఇప్పటికే అనేక రంగాల్లో జీఎస్టీ ప్రయోజనాలు చేకూరాయి. నాలుగు శ్లాబ్‌ల నుంచి రెండు శ్లాబ్‌లకు తగ్గించాం. 12 శాతంలో ఉండే వస్తువులు దాదాపు 99 శాతం 5 శాతం శ్లాబ్ పరిధిలోకి తీసుకొచ్చాం. 28 శాతం శ్లాబ్‌లో ఉండే సిమెంట్ సహా 90 శాతం వస్తువులు 18 శాతం శ్లాబ్ పరిధిలోకి తెచ్చాం. 2017కు ముందు 17 రకాల పన్నులు ఉండేవి.. వాటిపై 8 సెస్సులు కూడా ఉండేవి. ఉదాహరణకు 2017కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేది. అన్నింటినీ కలిపి దేశవ్యాప్తంగా ఒకే పన్ను.. నాలుగు శ్లాబ్‌ల రూపంలో తీసుకొచ్చిందే జీఎస్టీ అని అన్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ద్వారా రూ.7.19లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం లభించింది. ప్రజలపై భారం తగ్గించేందుకే జీఎస్టీ తీసుకొచ్చాం. పాలు, పెరుగు సహా పలు నిత్యావసరాలను 5 శాతం శ్లాబ్ నుంచి సున్నా శాతానికి తీసుకొచ్చాం. మధ్యతరగతికి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నాం. కారు, ఫ్రిజ్, ఏసీని 28 శాతం నుంచి 18 శాతానికి తీసుకొచ్చాం. ఆత్మనిర్భర్ భారత్‌కు జీఎస్టీ నూతన సంస్కరణలు పెద్ద ఊతం. మహిళల ఆరోగ్యం కోసం శానిటరీ న్యాప్‌కిన్స్‌పై పన్నును సున్నా చేశాం. యూపీఏ ప్రభుత్వంలో 30 శాతం ఉన్న వస్తువులను ఇప్పుడు 5 శాతానికి తెచ్చాం.

# పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజాపాలన





**-అర్హులందరికీ అభయహస్తం గ్యారెంటీ పథకాల అమలు**
**-పెద్దపల్లి జిల్లాలో నూతనంగా 12 వేల 168 కుటుంబాలకు రేషన్ కార్డ్ జారి**
**-ఎస్సారెస్పీ ఆయకట్టు స్థిరీకరణ కోసం పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి డిపిఆర్ తయారీకి కృషి**
**-ఎస్సీ వర్గీకరణ, బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి**
**-పట్టణ ప్రాంతాల్లో 173 కోట్లతో పలు అభివృద్ధి పనులు**
**-తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో పాల్గోన్న**
**-రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్**

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 17 ( తెలంగాణ పత్రిక )

పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ ముఖ్య అతిథిగా పాల్గోన్నారు. బుధవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి ,జాతీయ పతాకావిష్కరణ చేసారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అభయహస్తం గ్యారెంటీ పథకాలను ఒక్కోకటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. పేదల ఆత్మగౌరవానికి మరో ప్రతీక రేషన్ కార్డు లను అర్హులైన పేద కుటుంబాల అందరికీ పంపిణీ చేస్తున్నామని, మన జిల్లాలో నూతనంగా 12 వేల 168 కుటుంబాలకు రేషన్ కార్డ్ జారి చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందనికాకతీయ కాలువ క్రింద ఉన్న 2 లక్షల 30 వేల ఆయకట్టు స్థిరీకరణ,10 వేల ఎకరాల కొత్త ఆయకట్టు సాగు నీరు అందించేందుకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్ ను 3 నుంచి 5 టిఎంసీల సామర్థ్యంతో నిర్మాణానికి డిపిఆర్ తయారు కోసం కోటి 10 లక్షల రూపాయల మంజూరు చేసామని అన్నారు. 13 వేల 396 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసే రామగుండం ఎత్తిపోతల పథకం పెండింగ్ పండ్లు యుద్ధ ప్రాతిపదికను పూర్తిచేసే నీటి పారుదల శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించామని తెలిపారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి 160 కోట్లతో నిర్మాణం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో 173 కోట్లు ఖర్చు చేస్తూ సిసి రోడ్లు, సిసి డ్రైయిన్లు, బీ.టి రోడ్లు, స్మశాన వాటికలు ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పురపాలక భవనం, డంప్ యార్డ్ వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టామ న్నారు. రాజీవ్ ఆరొగ్య శ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని , 23 కోట్ల 75 లక్షలతో గోదావరిఖని జనరల్ ఆసుపత్రి నందు 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్, 26 కోట్లతో, 51 కోట్లతో పెద్దపల్లిలో 100 పడకల ఆసుపత్రి, 22 కోట్లతో మంథని లో 50 పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏ. అన్నయ్య గౌడ్, అదనపు కలెక్టర్లు జె .అరుణశ్రీ, డి.వేణు, డి.సి.పి. కరుణాకర్, ఆర్.డి.ఓ. బి.గంగయ్య, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక భావంతో అట్టహాసంగా యజ్ఞ మహెూత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవం నిర్వహణ

**-యజ్ఞ మహెూత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవంలో జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్గొన్న రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్**

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 17 ( తెలంగాణ పత్రిక)




బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన యజ్ఞ మహెూత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవ వేడుకలో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కొత్వాల్ సాహెబ్ , జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ లు డి.వేణు, జె.అరుణశ్రీ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ , జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ యజ్ఞ మహెూత్సవ్ విరాట్ విశ్వకర్మ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో అధికారికంగా విశ్వకర్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, విరాట్ విశ్వకర్మ దైవ రూపంగా, ఆధ్యాత్మికతో, భక్తిశ్రద్ధలతో, అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశంలో పూర్వకాలంలో అద్భుతమైన నైపుణ్యంతో విరాట్ విశ్వకర్మ వంటి మహనీయులు దైవసమానులు ఉన్నారని మన భవిష్యత్తు తరాలు తెలుసుకోవాలని, అందుకు ఇలాంటి ఉత్సవాలు దోహద పడతాయని అన్నారు.

**విశ్వకర్మ సంఘ నేతలు మాట్లాడుతూ,**

అధికారికంగా విశ్వకర్మ ఉత్సవాలను నిర్వహిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా అధికారిక సెలవు ప్రకటించాలని సంఘ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విశ్వకర్మ కుల సంఘ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో

## జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్

**-జిల్లా పోలీస్ కార్యాలయంద- మెదక్ జిల్లా**

నర్సాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 17తెలంగాణ దినపత్రిక



ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ – సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి కృషి, పట్టుదలతో 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ సువిశాల భారతదేశంలో విలీనం అయ్యి ప్రజాస్వామ్య దశలోకి ప్రవేశించిందని వివరించారు. రాచరిక పరిపాలన నుండి ప్రజల పాలన వైపు వచ్చిన ఈ పరివర్తన ప్రజాస్వామ్య శక్తికి ప్రతీక అని పేర్కొన్నారు. అదేవిధంగా, ఎస్పీ పోలీసు సిబ్బందిని ఉద్దేశించి – ప్రజల రక్షణే తమ ధ్యేయమని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. అధికారులు, సిబ్బంది మరింత సమన్వయంతో, నిజాయితీతో విధులు నిర్వహించి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ మెదక్ డీఎస్పీ శ్రీ ప్రసన్న కుమార్ సైబర్ క్రైమ్ డీఎస్పీ శ్రీ సుభాష్ చంద్రబోస్ గారు, ఏఆర్ డీఎస్పీ శ్రీ రంగా నాయక్ , డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీ మధుసూదన్ గౌడ్ , మెదక్ రూరల్ సీఐ శ్రీ రాజశేఖర్ రెడ్డి , ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీ సందీప్ రెడ్డి సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీ కృష్ణమూర్తి ఆర్ఐలు శ్రీ రామకృష్ణ గారు, శ్రీ శైలేందర్ గారు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధాని జన్మదినం సందర్భంగా పళ్ళ పంపిణీ కార్యక్రమం

భిక్నూర్, సెప్టెంబర్ 17 ( తెలంగాణ పత్రిక )



భారత ప్రధాని నరేంద్ర మోదీ గారి 75వ జన్మదిన సందర్భంగా భిక్కనూర్ మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సూపర్ రమేష్ మరియు హాస్పిటల్ సిబ్బందితోపాటు బిజెపి నాయకులు కార్యకర్తలు కలిసి ఆసుపత్రిలోని పేషెంట్లకు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేసి అనంతరం గత 11 సంవత్సరాలుగా దేశానికి ప్రధానిగా పనిచేస్తున్న అలాగే అంతకు ముందు గుజరాత్ రాష్ట్రనికి ముఖ్య మంత్రిగా ఎనలేని సేవలు చేస్తూ భారత దేశాన్ని విశ్వగురువుగా నిలపడమే లక్ష్యంగా అహర్నిశలు కష్టపడుతున్న మోదీ గారు ఆయురాగ్యాలతో నిండు నూరేళ్లు ఈ దేశానికి సేవ చేయాలని ఆయనతో పాటు ప్రతి బీజేపీ కార్యకర్త దేశ సేవలో పునరంకితం కావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అతేల్లి తిరుమలేష్ పొన్నాల రంజిత్ ఉపాధ్యక్షులు నాగర్తి నరేందర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి గారి రమేష్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి పిట్ల రాజయ్య శ్రీనివాస్ రెడ్డి రవీందర్ రెడ్డి మండల కోశాధికారి మహేందర్ రెడ్డి ఏక్ నాథ్ బల్ల బాల్ లింగం గ్రామాల అధ్యక్షులు నర్సారెడ్డి విలాస్ రెడ్డి కుమ్మరి నరేందర్ బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్కారం వ్యవసాయ సహకార సంఘం నూతన అధ్యక్షకుడుగా మేకల ప్రభు సాగర్

**-ప్రభు సాగర్ కు శుభాకాంక్షలు తెలిపిన మల్చలం లింగమయ్య.**

రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 17 తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా మల్కారం పి ఎ సి ఎస్ చైర్మన్ గా మేకల ప్రభు సాగర్ బాధ్యతలను స్వీకరించారు. సందర్భంగా నూతన పిఎసిఎస్ మల్కారం చైర్మన్ ప్రభు సాగర్ కు చౌదరిగుడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్చడం లింగమయ్య శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభు సాగర్ మాట్లాడుతూ రైతు సోదరులు సహకార సంఘం అభివృద్ధికి పాటు పడాలని సూచించారు. సంఘంలో సభ్యులకు నూతనంగా రుణ సదుపాయం కొరకు దరఖాస్తులు పెట్టుకోవాల్సిందిగా సూచించారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి రుణ అర్హత కలిగి ఉండాలని సూచించారు. రైతు సహకార సంఘ అభివృద్ధికి అందరు సహకరించాలని తెలిపారు.

## భారీగా పడిపోయిన బంతిపూల ధరలు

తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 17



రాష్ట్రంలో బంతిపూల ధరలు భారీగా పడిపోయాయి గిట్టుబాట్లు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు వినాయక చవితి సమయంలో కిలో రూ, 50-60 పలకగా ఆ తర్వాత క్రమంగా తగ్గిపోయింది ప్రస్తుతం కేజీకి రూ, 10 కూడా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పలుచోట్ల రోడ్ల పక్కన పడేస్తున్నారు కనీసం కిలో కు రూ 35-40 వరకు వస్తే పెట్టుబడులైనా దక్కేవ0 టున్నారు దసరా,సీజన్ పై ఆశలు పెట్టుకున్నారు.

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణ రావు



పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 17 ( తెలంగాణ పత్రిక )

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ స్థానిక ఎమ్మెల్యేచింతకుంట విజయరమణ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప మాజీ కౌన్సిలర్లు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షులుగా గోవింద్



గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి:( యాదాద్రి)



గోపాలమిత్రల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా గుండాల మండలం తుర్కలశాపురం గ్రామానికి చెందిన గోపాలమిత్ర వంగూరి గోవింద్ ను మంగళవారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ గోపాల మిత్రుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా తన సహకారం ఉంటుందని తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులకు,సహచర గోపాల మిత్రలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గోవిందుకు పలువురు అభినందనలు తెలిపారు.

## గ్రంథాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు హనుమకొండ జిల్లా



తెలంగాణ పత్రిక స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 17

హనుమకొండలో కేంద్రంలోని గ్రంథాలయంలో నేడు ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కే శశిజాదేవి గ్రంథాలయ సిబ్బంది పాఠకులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 17



తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు వెంకటరమణ, రఘు చందర్, రాములు, ఇన్స్పెక్టర్ లు ఆరిఫ్ అలీ ఖాన్, అనిల్ కుమార్, రామ్ నరసింహారెడ్డి, సుధాకర్, కరుణాకర్ ఆర్.ఐ లు కిరణ్ కుమార్, సైదులు, వేణు, ఎస్.ఐ లు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే



కామారెడ్డి, సెప్టెంబర్ 17 ( తెలంగాణ దినపత్రిక జిల్లా ప్రతినిధి )

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బీజేపీ కామారెడ్డి పట్టణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జండా నో ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ



కామారెడ్డి, సెప్టెంబర్ 17 ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి )

కామారెడ్డి పట్టణ కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆదేశానుసారం కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ బి ఆర్ ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ముజీబోద్దీన్ ఆదేశానుసారం ఈరోజు ఉదయం 10 గంటలకు కామారెడ్డి నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఇట్టి జాతీయ జెండా ఆవిష్కరణ ను బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని జాతీయ జెండా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బిజెపి బిక్కనూర్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

భిక్నూర్, సెప్టెంబర్ 17 ( తెలంగాణ దినపత్రిక )

భారతీయ జనతా పార్టీ బిక్కనూర్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా వద్ద తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్ గారు మాట్లాడుతూ1947 ఆగస్టు 15న బ్రిటిష్ వారి పాలన అంతమై భారతదేశమంతటా స్వాతంత్ర్య సంబరాలు జరుపుకున్నారు. కానీ దేశం నడి బొడ్డున ఉన్న హైదరాబాద్ సంస్థాన ప్రజలకు ఆ అదృష్టం లేకుండా పోయింది. అప్పటి వరకూ బ్రిటిష్ వారికి సామంతుడిగా ఉన్న హైదరాబాద్ నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ తాను కూడా స్వతంత్రుడిని అయ్యానని ప్రకటించుకున్నాడు. హైదరాబాద్ అటు ఇండియాలో ఇటు పాకిస్తాన్లో కలవదని స్వతంత్రంగా ఉంటుందని ప్రకటించాడు. కానీ



సంస్థానంలోని ప్రజలు తాము భారతదేశంలో కలవాలని కోరుకున్నారు. నిజాం అండతో రజాకార్లు చెలరేగిపోయారు.. ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. గ్రామాలపై పడి ప్రజలను దోచుకొని, హత్యాకాండను కొనసాగించారు. ఉస్మాన్ అలీఖాన్. భారత దేశ నడిబొడ్డున క్యాన్సర్ కణితిలా మారిన హైదరాబాద్ సంస్థానంపై చర్య తీసుకోక తప్పదని నాటి హోం మంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ నిర్ణయించుకున్నారు.. ఈ పరిణామాల నేపథ్యంలో 1948 సెప్టెంబరు 13న భారత సైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించింది. దీనికి పోలీస్ యాక్షన్ అనే పేరు పెట్టారు. ఆ తర్వాత సెప్టెంబరు 17న తెలంగాణ సంస్థానం భారతదేశంలో విలీనం అయిందన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అతేల్లి తిరుమలేష్ పొన్నాల రంజిత్ ఉపాధ్యక్షులు నాగర్తి నరేందర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి గారి రమేష్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి పిట్ల రాజయ్య శ్రీనివాస్ రెడ్డి రవీందర్ రెడ్డి మండల కోశాధికారి మహేందర్ రెడ్డి ఏక్ నాథ్ బల్ల బాల్ లింగం గ్రామాల అధ్యక్షులు నర్సారెడ్డి విలాస్ రెడ్డి కుమ్మరి నరేందర్ బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

-పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్,జీవన్ రెడ్డి,జిల్లా కలెక్టర్, ఎస్పీ.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 17

కలెక్టరేట్ లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ ముఖ్యతిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అధికార అనధికారులకు ప్రజా పాలనా దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.అంతకు ముందు జిల్లా



కలెక్టర్ బి. సత్య ప్రసాద్,ఎస్పీ అశోక్ కుమార్,అదనపు కలెక్టర్ బి. ఎస్. లత లు కలిసి రాష్ట్ర బీ. సీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ కి పూల మొక్క అందించి స్వాగతం పలికారు.వేడుకల్లో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్



బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత,రాజా గౌడ్,స్థానిక ప్రజాప్రతినిధులు,అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

## పేదోడి ఆరోగ్య, ఆర్థిక సమస్యలకు భరోసా

-సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ - నీలం మధు ముదిరాజ్

పటాన్‌చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 17 తెలంగాణ పత్రిక

పేదవాడి అనారోగ్య సమయంలో సీఎం సహాయనిధి (CMRF) ఆరోగ్య, ఆర్థిక భరోసా కల్పిస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు.బుధవారం చిట్కుల్‌లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు మొత్తం 3.25 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఇస్నాపూర్ మున్సిపాలిటీకి చెందిన తిప్పగుడిసె సుజాత (60,000), కరణం మంజుల (60,000),



తిప్పగుడిసే నవీన్ (30,000), చిట్కుల్ పరిధిలోని మన్నే వెంకటేష్ (60,000), బొల్లారం మున్సిపాలిటీకి చెందిన రెడ్డి లక్ష్మణ్ రావు (60,000), గుమ్మడిదల మున్సిపాలిటీకి చెందిన తుడుం రాజమ్మ (55,000)కు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ,“అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందే పేదవారికి సీఎం సహాయనిధి కీలక మద్దతు ఇస్తుంది. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పేదల ఆరోగ్యం కోసం వేల కోట్లు ఖర్చు చేస్తూ వారి జీవన భద్రతను కాపాడుతోంది” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, ఇస్నాపూర్ మాజీ సర్పంచ్ - ఎంపీటీసీ గడ్డం శ్రీశైలం, బొల్లారం మాజీ కౌన్సిలర్ సుజాత మహేందర్ రెడ్డి, దానయ్య, ముత్తంగి అశోక్, తుడుం శ్రీనివాస్, గారెల మల్లేష్, మన్నె రఘు, భిక్షపతి రెడ్డి, గోపాల్, గారెల శ్రీనివాస్, దశరథ్, అనిల్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

తెలంగాణ పత్రిక /సెప్టెంబర్ 17/ అడవిదేవులపల్లి

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సెప్టెంబర్ 17 న తెలంగాణ ప్రజలపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలు నాయక్ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నదని మహిళకు ఉచిత బస్సు,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డు,సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 2 లక్షల రుణమాపి,భూ భారతీ, 500 వందలకే గ్యాస్,రైతు భరోసా,మహిళ సంఘాలకు స్వయం ఉపాధి




తదితర పథకాలతో రాష్ట్రం సుభిక్షంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బండి నాగేశ్వరరావు , గురవయ్య , నక్క వెంకటేశ్వర్లు ,మోతీలాల్ , హనుమంతు ,కొర్ర అశోక్ నాయక్ , లష్కర్ , కూరకుల వెంకటేశ్వర్లు ,




హనుమ , చంప్ల ,రవీందర్, లచ్చు, రామ్మూర్తి , గడ్డం సైదయ్య, బాంబు , బుజ్జి, వెంకయ ,హనమయ్య ,హరీష్ ,మాలు, సోమా, వినోద్, జనార్దన్, నారాయణ , నాగు , జగదీష్ , బిక్షం , తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ప్రజాపాలన కాదు రాచరిక పాలన నడుస్తుంది

-జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 17

జాతీయ సమైక్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆదేశానుసారం ఈరోజు జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాచరిక పోకడల నుండి ప్రజాస్వామ్య పాలన వైపు కదిలి సువిశాలమైన భారతదేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు అని,ఆపరేషన్ పోలో పేరిట పోలీస్ యాక్షన్ చేపట్టి సర్దార్ వల్లభాయ్ పటేల్ ధైర్యసహసాలతో భారత సైన్యం సైన్యం చేతిలో




నిజాం నవాబ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ 1948 సెప్టెంబర్ 17న లొంగిపోవడంతో తెలంగాణకు స్వతంత్రం వచ్చిందని అన్నారు. రాచరికపు నీడను అడ్డుపెట్టుకొని భూస్వాములు, పెత్తందారులు చేసిన అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలంతా పోరాటం చేశారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా 1942 లో సాయుధ రైతాంగ పోరాటం మొదలైంది.తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తికి రైతాంగ సాయుధ పోరాటం ఒక ఉదాహరణ.కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అద్ద ఉద్యమాల గడ్డగా నిలిచింది కెసిఆర్ పాలనలో ప్రజలకు సుపరిపాలన అందిస్తే ఇప్పుడున్న రేవంత్ రెడ్డి పాలన ప్రజా వ్యతిరేకత పాలను అందిస్తున్నారు. త్వరలోనే కాంగ్రెస్ పాలనకు ప్రజలు చరమగీతం పాడుతారు అని అన్నారు.తెలంగాణ లో ప్రజా పాలన కాదు రాజరిక పాలన నడుస్తుంది అని అన్నారు.నిజాం నిరంకుశత్వానికి చరమగీతం పాడి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ స్వతంత్రాలను సాధించిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విమోచన దినోత్సవ వేడుకలు

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 17 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు వడ్డే కృష్ణ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కలాలి రాజు గౌడ్ తదితరులు హాజరయ్యారు. నాయకులు



మాట్లాడుతూ, "తెలంగాణ బానిస సంకెళ్లు తెంచిన చారిత్రాత్మక ఘట్టం 1948 సెప్టెంబర్ 17న ఆవిష్కృతమైంది. రాచరిక పాలనకు ముగింపు పలికిన ఈ దినం, ప్రజాస్వామ్య ప్రస్థానానికి నాంది పలికింది" అని పేర్కొన్నారు. జిన్నారం మండల ప్రజలందరికీ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో అందుర్ సత్యనారాయణ, పూజారి కృష్ణ, బత్తుల మహేష్, పుట్టి భాస్కర్, జానకంపేట సురేష్, నరేందర్, వీర్నాల సత్యనారాయణ, శ్రీను, దిలీప్, గణేష్, పట్నం శీను, సీతారాం, అభిలాష్ గౌడ్, మన్నె రఘు, గంగురాజు, కలీం, జక్కి భాస్కర్, శంకరయ్య, విష్ణుమూర్తి, మహేష్ గౌడ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరిలో తెలంగాణ విలీన దినోత్సవం

-సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17.

కోటగిరి మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా సిపిఐ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ దుబాస్ రాములు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం సిపిఐ పార్టీ జెండాను ఏఐటియుసి మండల కార్యదర్శి నల్ల గంగాధర్ ఎగురవేశారు. ఈ సందర్భంగా దుబాస్ రాములు మాట్లాడుతూ..... సిపిఐ పార్టీ ఆనాడు హైదరాబాద్ సంస్థానాన్ని పరిపాలిస్తున్న నిజాం నవాబుకు వ్యతిరేకంగా, రజాకార్లను ఎదిరించి దొరల గడీలను బద్దలు కొట్టిన చరిత్ర సిపిఐ పార్టీకి ఉందని



ఆయన తెలిపారు. భారతదేశానికి స్వాతంత్రం 1947 ఆగస్టు 15వ తేదీన స్వాతంత్రం వస్తే తెలంగాణకు మాత్రం 1948 సెప్టెంబర్ 17న, స్వాతంత్రం సిద్ధించిందని ఆయన తెలిపారు. కమ్యూనిస్టులు జరిపిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వలన తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేశారని ఆయన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకలలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజు, కొట్టె ప్రసాద్, శివరాజు, వీరేశం, హనుమాన్లు, నాగేష్, రాములు, శరత్, భీమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

-మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్..

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 17 ( తెలంగాణ పత్రిక).

భారతీయ జనతా పార్టీ వీణవంక మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆనాటి కాలంలో నిజాం నిరంకుశ విశృంఖలత్వానికి విమోచనంరజాకార్ రౌడీల దాష్టీకానికి విమోచనంభూస్వాముల దోపిడీకి విమోచనంబానిస బ్రతుకుల కన్నీళ్లకి విమోచనంపెత్తందార్ల తెలంగాణ... ప్రజల తెలంగాణగా పురుడు పోసుకున్న దినంఎన్నో ఉద్యమాల ఊపిరిలకు ఘన నివాళి సమర్పించిన స్వాతంత్ర్య దినం అని అన్నారు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే



స్వతంత్ర దినోత్సవం గా జరుపుకుంటామని అన్నారు వీణవంక మండలంలో అన్ని గ్రామాలలో జాతీయ జెండా ఎగరవేసిన నాయకులు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ పుప్పాల రఘు,మాజీ మండలం అధ్యక్షులు ఆదిరెడ్డి, గొట్టుముక్కుల సంపత్ రావు మాజీ జడ్పీటీసీ ప్రభాకర్, ఉడుత కుమార్,కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, ముత్యాలరవీందర్, ఎనగంటి శ్రీనివాస్, లింగారెడ్డి, అమృత ప్రభాకర్, ఎల్లా గౌడ్, మారుమూల కొమురయ్య,బొబ్బల శ్రీనివాస్,రెడ్డి,కొండల్ రెడ్డి,అనిల్ రెడ్డి,శ్రీనివాస్, పర్ల పెల్లి స్వామి, బూతు అధ్యక్షులు మోటం శ్రీనివాస్, దసారపు అశోక్, సంతోష్, నాగరాజు, శ్రీనివాస్ పోతరవేన శ్రీనివాస్,విజయ్,ఓదెలు, వెంకటేశ్వర్లు,వీరారెడ్డి హరీష్, కొలిపాక వెంకటేష్, బుర్ర సదానందం కూచినపల్లి రాకేష్, అరవింద్, సత్యనారాయణ, నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వస్థ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమ ప్రారంభం

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 17 తెలంగాణ పత్రిక

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన స్వస్థ నారీ %-% సశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న ఆరోగ్య మహిళ %-% శక్తివంతమైన కుటుంబం కార్యక్రమాన్ని పటాన్చెరు నియోజకవర్గంలో ఘనంగా ప్రారంభించారు. పటాన్చెరు డివిజన్ అంబేద్కర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్, డాక్టర్ కల్పన లాంఛనంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ మహిళలు, శిశువుల సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ



కార్యక్రమం ద్వారా ప్రత్యేక వైద్య పరీక్షలు, వైద్య సేవలు, మందుల పంపిణీతో పాటు ఆరోగ్య సూచనలు అందజేస్తామని తెలిపారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు మహిళలకు ఉచిత ఆరోగ్య సేవలు అందించడంతో పాటు గర్భిణీ స్త్రీలు, బాలింతలు, యువతులలో రోగనిర్ధారణ, పోషకాహార లోపం నివారణ, అనీమియా తగ్గింపు, మెన్స్ట్రుయల్



హైజీన్ పై అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశమని వివరించారు. మహిళల ఆరోగ్యమే కుటుంబ బలం, ఆరోగ్యవంతమైన తల్లి - ఆరోగ్యవంతమైన పిల్లలు సమాజాన్ని శక్తివంతం చేస్తారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నేత్రావతి, డాక్టర్ కల్పన, స్టాఫ్ నర్సులు యశోద, హంసరాని, కవిత, నుస్రత్, అపర్ణ, పుష్పలత, సునీత తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండా ఎగరవేసిన మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్

యాచారం సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక ):-

యాచారం మండల కేంద్రంలో బుధవారం బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల బిజెపి అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ జాతీయ జెండా ఎగురవేశారు.ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్బంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.అనంతరం ఆనాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానాని భారతదేశంలో విలీనం చేసి తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర్యం కలిపిస్తే నేడు ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశాన్ని ప్రపంచంలో ఉన్నతమైన స్థానంలో పెట్టి ప్రజలకు సుస్థిరమైన పాలన అందిస్తున్నారు అని గుర్తు చేసుకున్నారు.మోడీ పుట్టినరోజు



సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది.దాదాపు 25 మంది రక్తదానం చేసి మరొక ప్రాణానికి దాతలు కాగలిగారు.ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజి మండల అధ్యక్షులు మేకల యాదగిరి రెడ్డి,నాగిని యాదయ్య,ముదిరెడ్డి శ్రీధర్ రెడ్డి,తాంద్ర రవీందర్,కొండా మధుకర్ రెడ్డి,ఆంబోజి జగదీశ్ యాదవ్,గొల్లపల్లి జంగయ్య గౌడ్,కుమ్మరి గూడెం పురుషోత్తం,రాయకంటి విజయ్ కుమార్,పల్లపు



నరేష్,మాధం జంగయ్య,నాయిని పాండు రంగా రెడ్డి,ముదిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,దేవరకొండ ఈశ్వర్,బొక్క బాలవర్ధన్ రెడ్డి,గౌర లక్ష్మన్,నడుకుడి కృష్ణ,పత్తి రాజు,బొడ్డు బాష,సాటు మల్లేష్,కుంటి రాజు యాదవ్,నీలం రమేష్,కొండాపురం నాగరాజు,సంగేమ్ శ్రీనాథ్,కుంచారం సందీప్ రెడ్డి,గంగల శ్రీశైలం,మారగోని శేఖర్,పుప్పాల శాంతి కుమార్,బూతరాజు నాగరాజు,యెడల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురం లో మోడీ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 17 తెలంగాణ పత్రిక

రామచంద్రపురం పట్టణంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి, అనంతరం ఆసుపత్రి చుట్టుపక్కల స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ "ప్రపంచం మెచ్చిన నాయకుడు, విజనరీ స్టేట్స్‌మన్ నరేంద్ర మోడీ గారు దేశాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తున్నారు. స్వచ్ఛ భారత్, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి పథకాల ద్వారా భారత్‌ను గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లారు. ఆయన జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం గర్వకారణం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సరస్వతి, బలరాం, వడ్ల పద్మావతి, శ్రీశైలం, రావి కుమార్ యాదవ్, లక్ష్మి, అఖిల్, శ్రీనివాస్, రాజు, మల్లేష్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# బండ్లగూడ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 17 తెలంగాణ పత్రిక

పటాన్చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడ కాలనీలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో పలు చోట్ల డ్రైనేజీ లైన్లు చెత్తతో నిండిపోయి ఉండటాన్ని గుర్తించి వెంటనే శుభ్రం చేయాలని జిహెచ్ఎంసి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. పారిశ్రామిక వాడలోని కొన్ని పరిశ్రమల నుండి వ్యర్థాలతో కూడిన కలుషిత నీరు కాలనీలోకి చేరి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోందని, దీనివల్ల రోగాల వ్యాప్తి ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలోనే పరిశ్రమలను స్వయంగా సందర్శించి, కలుషిత నీరు వదులుతున్న ఫ్యాక్టరీలపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ కాలనీ బిఆర్ఎస్ అధ్యక్షులు భరత్ కుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా దేశ ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

-వీణవంక శిశు మందిర్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పండ్ల పంపిణీ..



వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 17 ( తెలంగాణ పత్రిక).

భారతదేశ ప్రధాని నరేంద్రమోదీ 75వ జన్మదినోత్సవాన్ని" పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ వీణవంక మండలం అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "సేవా పక్షోత్సవాలు" కార్యక్రమంలో భాగంగా, జిల్లా బిజెపి శాఖ పిలుపు మేరకుమోదీ పుట్టినరోజు సందర్భంగా మండలం బి.జె.పి. పార్టీ కుటుంబ సభ్యులతో కలసి కేక్ కట్ చేసి, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పండ్లు సరస్వతీ శిశు మందిర్ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహరాజు, పుప్పాలరామిడి,ఆదిరెడ్డి,దసారపు ప్రభాకర్, సంపత్ రావు,దాట్ల వీరస్వామి, ఉడుత కుమార్,కొమురయ్య, స్వామి, రవీందర్, కొమ్మిడి శ్రీనివాస్, కొండల్ రెడ్డి, మోటం శ్రీనివాస్, అమృత ప్రభాకర్, దసారపు అశోక్, బొబ్బల శ్రీనివాస్ రెడ్డి, హరీష్ వెంకటేష్ ఎనగంటి శ్రీనివాసు, విజేందర్ రెడ్డి, కొలిపాక వెంకటేష్, అనిల్ రెడ్డి, వీరారెడ్డి,జాన్ అరవింద ఓదెలు వెంకటేశ్వర్లు, రాకేష్, దామోదర్,సత్యనారాయణ,కార్యకర్తలు,విద్యార్థిని విద్యార్థులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## వేలూరు మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ కమ్మరిపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ లక్ష్మీపతి మృతి



తెలంగాణ పత్రిక స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 17

సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ లక్ష్మీపతి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం కుటుంబం సభ్యులను పరామర్శి0చి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జరుపుల రమేష్ మాజీ సర్పంచ్ రాజ మల్లయ్య మాజీ ఎంపీపీ ద0డ బుచ్చిరెడ్డి వేలూరి మండల NSUI అధ్యక్షులు బెట్టి అరవింద్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ అక్కుల ప్రశాంత్ యువజన నాయకుడు కూరపాటి శ్రీకాంత్ సలీం మాలిక్ పాల్గొన్నారు.

## పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్17(తెలంగాణ పత్రిక)



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో బుధవారంనాడు ప్రజపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కమీషనరేట్ కేంద్రంలో గల క్వార్టర్స్ గార్డ్ వద్ద పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపిఎస్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కమీషనరేట్ పోలీస్ కార్యాలయం (సిపిఓ) లో జరిగిన కార్యక్రమంలో అడిషనల్ డిసిపి వెంకటరమణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి భీం రావు , ఎసిపి శ్రీనివాస్ రావు , శ్రీనివాస్ జి , వెంకటస్వామి , విజయ కుమార్ , వేణుగోపాల్ , యాదగిరిస్వామి , కమీషనరేట్ ఇన్స్పెక్టర్లు, ఆర్ఐ లతో పాటుగా వివిధ విభాగాలకు చెందిన సూపరిండెంట్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను అధికారికంగా నిర్వహించాలి : డాక్టర్ ఎన్.వంశీరెడ్డి




కూకట్‌పల్లి సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ వివేకానందనగర్ 122 డివిజన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్.వంశీరెడ్డి అన్నారు. 75వ విమోచన దినోత్సవం సందర్భంగా పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన వేడుకలకు డాక్టర్ ఎన్.వంశీరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో కార్యక్రమానికి వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు డాక్టర్ వంశీరెడ్డి మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్రం వచ్చిన తెలంగాణకు మాత్రం నిజాం రాచరికం నుండి విముక్తి కలగలేదన్నారు. రజాకార్ల దాష్టికానికి తెలంగాణ ప్రజలు అష్టకష్టాలు పడ్డారని, ఆ సమయంలో అప్పటి కేంద్ర హెూం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో ప్రారంభించి నిజాం సైన్యానికి బుద్ధిచెప్పి తెలంగాణ ప్రజలకు నియంత పాలన నుంచి విముక్తి కలిగించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో గత బిఆర్ఎస్ సర్కార్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకపోవడం సిగ్గుచేటన్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పాల్గొన్న ఈ కార్యక్రమానికి డివిజన్ నుండి భారీ స్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## గ్రామపంచాయతీలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

పాలకీడు సెప్టెంబర్ (17) తెలంగాణ పత్రిక



గుండెబోయినగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం లోగల బుధవారం నాడు ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి గీత జాతీయ పతకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ గోపి. సుధాకర్. అంగన్వాడి టీచర్ స్వాతి. గ్రామ పెద్దలు మరియు పిల్లలు పాల్గొనడం జరిగింది.

## భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

నేరేడుచర్ల: సెప్టెంబర్ 17 తెలంగాణ పత్రిక



భారతీయ జనతా పార్టీ నేరేడుచర్ల కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా పట్టణ మండల అధ్యక్షులు కొనతం నాగిరెడ్డి, చింతకుంట రాజేష్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేయడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్రం వచ్చిన సంవత్సరం తర్వాత సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో ఆర్మీ ని పంపి అప్పటి నవాబు జిన్న సైన్యాన్ని ఓడించి తెలంగాణ ను సెప్టెంబర్ 17 న భారతదేశంలో విలీనం చేయడం జరిగినది. రజాకారుల పాలనలో తెలంగాణకు స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది వీరులు పోరాడి అమరులైనారు వారందరికి నివాళు లు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాల వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ మెంబర్లు సంకల మద్ది సత్యనారాయణ రెడ్డి, పార్తనబోయిన విజయ్ కుమార్ యాదవ్, ఆకుల జగతయ్య, కొప్పుల రాంరెడ్డి, పల్లెపంగ వీరబాబు, పుల్లెంల సతీష్, ఉరిమిళ్ళ రామ్మూర్తి, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాలం నాగయ్య, ఉప్పెల్లి ప్రవీణ్, బైరెడ్డి బక్కి రెడ్డి, శంకర్ రెడ్డి, చెంచల కిరణ్, కరుణాకర్, నందిపాటి హిందూజా, బుస్స విమల, గూడూరు చంద్రయ్య, గంధం శావయ్య, చెరుకు రాము, ఎడ్ల నాగమణి, ఏచూరి కృష్ణవేణి, ఆఫీస్ ఇంచార్జ్ దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

నార్సింగి సెప్టెంబర్ 17 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా నార్సింగి మండల వ్యాప్తంగా బుధవారం తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవన్ని ఘనంగా నిర్వహించారు.అనంతరం ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు.స్థానిక ఎంపిడిఓ కార్యాలయంతో పాటు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీఓ ఆనంద్,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ సృజన,రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి విజృంభణ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రవికుమార్, ఐకేపీ భవనంలో మండల సమైఖ్య అధ్యక్షురాలు అనిత,మండల పరిధి గ్రామాలలోని పంచాయితీ కార్యాలయాలలో కార్యదర్శులు జాతీయ జెండాను ఎగుర వేశారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ ఆనంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విభిన్న మతాలు కులాలు కలిసి ఉంటాయన్నారు.రాష్ట్ర అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.పట్టణ కేంద్రంలో 90 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందని,నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని,విజయదశమి పండుగ వరకు గృహ ప్రవేశాలు చేసుకోవాలని కోరారు.ఇళ్లు మంజూరు అయిన కొందరు ఇంకా నిర్మాణం మొదలు పెట్టలేదని వారు ఇంటి నిర్మాణాలు త్వరగా మొదలు పెట్టాలని అన్నారు. ఎందరో అమరుల త్యాగ ఫలితం వల్ల రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన మహిళా సాధికారత కుటుంబ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే,కలెక్టర్

-మాతా శిశు ఆసుపత్రిలో మహిళల కోసం ప్రత్యేకంగా చేపట్టిన కార్యక్రమం

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 17



జగిత్యాల పట్టణంలో మాతా శిశు ఆసుపత్రిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం ప్రత్యేకంగా చేపట్టిన స్వస్థ నారి ససక్త పరివార్ అభియాన్ (హెల్తీ ఉమెన్ ఎంపవర్ ఫ్యామిలీ క్యాంపెయిన్) కార్యక్రమంలో పాల్గొని,పోషణ మాసం పోస్టర్ ఆవిష్కరణ చేసి, ప్రతి ఒక్కరు రక్త దానం చేయాలని ప్రతిజ్ఞ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, జిల్లా వైద్యాధికారి డా ప్రమోద్, మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి డా నరేష్,డిప్యూటీ వైద్యాధికారి డా శ్రీనివాస్, డా.ఆకుల శ్రీనివాస్,సూపరింటెండెంట్ కృష్ణ మూర్తి,అర్ఎంఓ సుమన్,గీతిక, ఏఓ శ్రీనివాస్,టీఎంసి రజిత, వైద్యులు, వైద్య సిబ్బంది,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని వాంకిడి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో

-డి.కవిత తహశీల్దార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం గాంధీజీ,అంబేద్కర్, తెలంగాణ తల్లి చిత్ర పటాలకు పుష్పాలను అర్పించారు.

వాంకిడి ,సెప్టెంబర్ 17(తెలంగాణ పత్రిక):-





ఈ సందర్భంగా మాట్లాడుతూ తహశీల్దార్ మాట్లాడుతూ.. సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి,ఆపరేషన్ పోలో సైనిక చర్య తో 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ సువిశాల భారతదేశంలో విలీనం అయ్యి ప్రజాస్వామ్య దశలోకి ప్రవేశించిందని వివరించారు. రాచరిక పరిపాలన నుండి ప్రజల పాలన వైపు వచ్చిన ఈ పరివర్తన ప్రజాస్వామ్య శక్తికి ప్రతీక అని పేర్కొన్నారు. అదే విధంగా తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది సమయానికి కార్యాలయానికి వచ్చి ఎల్లప్పుడూ మండల ప్రజలకు అందుబాటులో ఉండి మరింత సమన్వయంతో, నిజాయితీతో విధులు నిర్వహించాలని మండల రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల అధికారులు తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జమల్ పూరి సుధాకర్,మండల ప్రభుత్వ అధికారులు, గ్రామ పెద్దలు , కార్యాలయ సిబ్బంది మండల పాత్రికేయులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హి భారీ ర్యాలీ ప్రజలు,యువకులు భాగస్వామ్యులు కావాలి

-మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్..

హుజురాబాద్ సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక)





జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్వచ్ఛత హీ సేవ మెగా ర్యాలీని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ఈ నెల 17 నేటి నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను, ప్రజా సంఘాలను, భాగస్వామ్యం చేస్తూ పురాతన ఇనోవేటివ్ దేవాలయాలను, స్థలాలను క్లీన్ చేస్తామని ఇందుకు అందరూ భాగస్వాములు కావాలని, స్వచ్ఛత హీ సేవ కార్యక్రమానికి ప్రజలు, యువకులు ప్రతి ఒక్కరు భాగస్వాములు అయి జమ్మికుంట మున్సిపాలిటీని క్లీన్ సిటీగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సతీష్, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, శానిటరీ ఇన్ స్పెక్టర్ సదానందం, ఈఈ శ్రీకాంత్ లతో పాటు మెప్మా అర్పిలు, పారిశుధ్య కార్మికులు, సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# విశ్వకర్మ జయంతి మహెూత్సవాలు బీహెచ్‌ఈఎల్‌లో ఘనంగా

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 17 తెలంగాణ పత్రిక



రామచంద్రాపురం బీహెచ్ఈఎల్ విశ్వకర్మ దేవాలయంలో విశ్వకర్మ జయంతి మహెూత్సవాలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు కృష్ణమూర్తి సునంద చారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ – “సమాజ నిర్మాణంలో శ్రామికుల పాత్ర అపూర్వం. శ్రమజీవుల దేవుడైన విశ్వకర్మ మహర్షి ఆరాధనతో సమాజం సృష్టిశక్తిని పొందుతుంది. వారి శ్రమతోనే దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది. ఈ విశ్వకర్మ జయంతి సందర్భంగా శ్రామిక కుటుంబాలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు” అని తెలిపారు. అలాగే దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహ చారి, పండురంగ చారి, సాయి వెంకట హర్ష, మాయ బ్రాహ్మణ, దేవేందర్ చారి, రాజు కుమార్ చారి, రాములు చారి, జగన్ మోహన్ చారి, చంచయ్య, రామ్మూర్తి, విష్ణుమూర్తి, నాగభూషణం, బ్రహ్మం, పాండు, శ్రీనివాస్ చారి, రాజేందర్ చారి, విశ్వకర్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు







కథలాపూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17

కథలాపూర్ మండల కేంద్రం లోని బీజేపీ కార్యాలయంలో మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉక్కు మనిషి, మాజీ ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిజాం మెడలు వంచి తెలంగాణ విమోచన గావించిన ఆయన ధైర్యసాహసాలను కొనియాడారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. భారత్ మతాకీ జై,వందేమాతరం అంటూ ఉత్సాహంగా నినాదాలు చేశారు. ఇది ముమ్మాటికీ తెలంగాణ విమోచన దినోత్సవమే అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం జరపడాన్ని స్వాగతించారు. అనంతరం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా కథలాపూర్ మండల బీజేపీ నాయకులు 20 మంది వేములవాడ లో శ్రీ చెన్నమనేని వికాస్ గారు ఏర్పాటు చేసిన బీజేపీ సేవాపక్షం రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. నరేంద్రమోదీ ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు మల్యాల మారుతి,జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు,కంటే సత్యనారాయణ, గాంధారి శ్రీనివాస్,బండ అంజయ్య, బద్రి సత్యం, కథలాపూర్ మహేష్,యాటకర్ల అశోక్,ధర్మపురి జెలందర్,ఆరే శివ,జిల్లా సత్యం, కాసోజి ప్రతాప్, మల్యాల శ్రీకర్,జలందర్, శ్రీకాంత్, రాంసింగ్, తిరుపతి ,ప్రసాద్, భూమయ్య మహేష్, మల్లేష్ , బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# దేశానికి దిశా నిర్దేశం చేసి, అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతున్న మహానాయకుడు నరేంద్ర మోదీ

**– నర్సంపేట నియోజకవర్గంలో ఘనంగా నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకలు.**

**– బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం కంటి పరీక్ష శిబిరలు ఏర్పాటు.**





నర్సంపేట సెప్టెంబర్ 17 తెలంగాణ పత్రిక

భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకలు నర్సంపేట పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు ,వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల్లో పాల్గొని రక్తదాన మరియు కంటి పరీక్ష శిబిరలను ప్రారంభించారు ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..దేశానికి దిశా నిర్దేశం చేసి, అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతున్న మహానాయకుడు నరేంద్ర మోదీ అన్నారు. దేశ అభ్యున్నతికి,వికసిత్ భారత్ లక్ష్య సాధనకు నరేంద్ర మోదీ నాయకత్వం విశేషమైనది. “సబ్కా సాథ్ సబ్కా వికాస్” అనే స్ఫూర్తితో ప్రతి వర్గానికీ మోదీ పాలన చేరువైంది. నియోజకవర్గ యువత భారీగా రక్తదానం చెయ్యడానికి ముందుకు వచ్చారు యువత వికసిత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహా రాములు,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రాంచందర్,గంగిడి మహేందర్ రెడ్డి,దుంకదువ్వ రంజిత్,నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్,పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,దుగ్గొండి మండల అధ్యక్షులు నెదురు రాజేందర్,నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్,ఖానాపురం మండల అధ్యక్షులు రాధారపు అశోక్,చెన్నారావుపేట మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్,సీనియర్ నాయకులు కునమల్లా పృథ్వీ,వనపర్తి మల్లయ్య, బీజేవైఎం జిల్లా నాయకులు ఎర్రగొల్ల భరత్ వీర్,అచ్చ దయాకర్,జూలూరి మనీష్,కొంకిస

# ఘనంగా ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17.





కోటగిరి మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలను మండల అధ్యక్షుడు వేముల నవీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా కోటగిరి మండల కేంద్రంలో బిజెపి నాయకులు శ్రమదానం నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు ఎత్తోండ వెళ్లే దారిలో రోడ్డు గుంతల మయం అవ్వడంతో రోడ్లకు బాన్సువాడ నియోజకవర్గ బిజెపి నాయకులు ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ తన సొంత ఖర్చులతో మరమ్మత్తులు చేశారు. స్థానిక బిజెపి నాయకులతో కలిసి శ్రమదానం నిర్వహించి రోడ్ల గుంతలను పూడ్చారు. మోడీ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలో స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కోనేరు శశాంక్ మాట్లాడుతూ.... మోడీ లాంటి గొప్ప నాయకుడు భారతదేశ ప్రధానిగా పనిచేయడం భారతీయులందరికీ గర్వకారణం అన్నారు. మోడీ తన గొప్ప పరిపాలనతో ప్రపంచ నాయకుడిగా ఎదిగాడని చెప్పారు. నరేంద్ర మోడీ మార్క్ పాలన తో యూనివర్సల్ బాస్ గా ఎదిగారని గుర్తు చేశారు. గతంలో భారతదేశం ఇతర దేశాల ముందు చేతులు చాచేదని గుర్తు చేస్తూ మోడీ హయాంలో ప్రపంచానికి మార్గనిర్దేశం చేసే స్థాయికి భారతదేశం ఎదిగిందని చెప్పారు. మోడీ పుట్టినరోజు సందర్భంగా కోటగిరిలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఏముల నవీన్, బిజెపి సీనియర్ నాయకులు పుల్లెల మోహన్రావు నాగెల్లి శ్రీనివాస్, బిజెపి మహిళా మోర్చా నాయకులు, శ్యామల కురకర్ణి, బిజెపి నాయకులు మామిడి శ్రీనివాస్, మామిడి సాయిలు, బీజేవైఎం మండల అధ్యక్షులు జగదీష్, బిజెపి నాయకులు శ్యామ్, నాగేల్లి శ్రీనివాస్, డాన్ రాజు, నల్లుల సాయిలు రమేష్, శివశంకర్, పెంటరాజు వడ్ల విట్టల్ కుమ్మరి నాని, దుబాస్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సాయుధ వీరులకు విప్లవ జోహార్లు

**-ఘనంగా తెలంగాణ విలీన దినోత్సవం.**

**-విమోచన కాదు- విలీనమే.**

**-ఎం సి పి ఐ(యు) డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్.**

నర్సంపేట సెప్టెంబర్ 17 తెలంగాణ పత్రిక



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 17ను విలీన దినోత్సవం గా కమ్యూనిస్టు శ్రేణులు జరుపుకొని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరులకు ఘనమైన నివాళిని అందించడం జరుగుతుందని ఎం సి పి ఐ (యు) పార్టీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్ అన్నారు. దుగ్గొండి మండలం రేబల్లె గ్రామంలో కుసుంబ బాబురావు అధ్యక్షతన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు దివంగత మద్ది కాయల ఓంకార్, భీమిరెడ్డి నరసింహారెడ్డి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 1946 నుండి 1951 వరకు జరిగిందని, ఈ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన ప్రాధాన్యతను సంతరించుకున్నదని, ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు దేశాలకు గొప్ప ఆదర్శవంతమైన పోరాట ప్రేరణను అందించిందని అన్నారు. రైతాంగ సాయుధ పోరాటం భూమి,భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన ఈ పోరాటాన్ని కొంతమంది మతోన్మాదులు హిందూ ముస్లింలకు జరిగిన పోరాటంగా చిత్రీకరించడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. సాయుధ పోరాట ఫలితంగా పేద ప్రజలకు 10 లక్షల ఎకరాల భూమి పంచబడిందని, 4500 మంది అమరులయ్యారని, మూడువేల గ్రామాలు కమ్యూనిస్టుల ఆధీనంలోకి వచ్చాయని, ఇక తెలంగాణ కమ్యూనిస్టు రాజ్యాంగ ఏర్పడుతుందని భావించిన నెహ్రూ ప్రభుత్వం, కమ్యూనిస్టుల చేతిలో పరాభవం తప్పదని గమనించిన నిజాం ప్రభువు, కుట్రపూరితంగా రాజకీయ ఒడంబడిక చేసుకుని 1948 సెప్టెంబర్ 17న భారతదేశంలో విలీనం చేసి, కమ్యూనిస్టులపై తీవ్రమైన నిర్బంధాన్ని విధించారని, ఆ క్రమంలోనే రైతాంగ సాయుధ పోరాట వీరులు, ఓంకార్, బి ఎన్ రెడ్డి లాంటి అనేకమంది అజ్ఞాతంలోకి వెళ్లారని అన్నారు. ఈ సాయుధ పోరాటంలో దేవులపల్లి వెంకటేశ్వర్లు, రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, సోయబుల్లాఖాన్, షేక్ బందగి, చిట్యాల ఐలమ్మ, తదితరుల పోరాట చరిత్ర భావితరాలకు ఆదర్శమని అట్టి చరిత్రను కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు పాఠ్యాంశాల్లో చేర్చి భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబ బాబురావు, మాజీ సర్పంచ్ గీసపాక కొమురయ్య, సీనియర్ నాయకులు లాల్ మహమ్మద్, రజ్జబెల్లి, పకిడె చందర్ రావు, పేరబోయిన చేరాలు, ఐలోని, మేరుగు సుధాకర్ లాసాని బాపురావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామ గ్రామాన ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 17 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల పరిధిలోని గ్రామ గ్రామాన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు జాతీయ జెండాను ఎగరేస్తూ మండలం లో ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా జరుపుకున్నారు. వీణవంక తహసీల్దార్ కార్యాలయంలో అనుపమ రావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీధర్, ఎంఈఓ కార్యాలయంలో మండల విద్యాధికారిణి శోభారాణి, జడ్.పి.హెచ్.ఎస్ వీణవంకలో హెచ్ఎం పులి అశోక్ రెడ్డి, చల్లూరు హైస్కూల్లో సంపత్ కుమార్ చారి,పోలీస్ స్టేషన్లో ఎస్సై ఆవులతిరుపతి,ప్రభుత్వ ఆఫీస్ లలో ప్రభుత్వ పాఠశాలలలో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డీటీ నిజామోద్దీన్, సూపరింటెండెంట్ శ్రీధర్,ఆర్ ఐ రవి, నాగిరెడ్డి, కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిజాం నిరంకుశత్వానికి చరమగీతం పాడి తెలంగాణ ప్రజలకు సెప్టెంబర్ 17న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను సాధించిపెట్టిన అమరవీరులను స్మరిస్తూ..



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా ఖమ్మం బిజెపి టూ టౌన్ అధ్యక్షుడు వెంకటనారాయణ అధ్యక్షతన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఖమ్మం 53వ డివిజన్లో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా బిజెపి సీనియర్ నేత శ్రీ గెంటేల విద్యాసాగర్ పాల్గొని నిజాం నిరంకుశ పాలన గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ఖమ్మం టూ నేతలు ఈశ్వర రామారావు, రాజునూతభద్రం, పాశం శ్రీనివాస్ రెడ్డి, దాసరి మధు, జిల్లెల్ల నాగరాజు, దాసరి వీరభద్రం,శ్రీజర్ల వెంకట్, బుల్లి గౌరీ శంకర్, మేఘన,నీలిమ, ఉమా, గౌరీ శంకర్, వీరయ్య చౌదరి,నరసయ్య తదితరులు పాల్గొన్నారు,

## బోధన్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



తెలంగాణ దినపత్రిక సెప్టెంబర్ 17.

బోధన్ పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని సందర్భంగా ఘనంగా స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది,ఈ సందర్భంగా బోధన్ నియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకులు టి.నరసింహా రెడ్డి గారు మాట్లాడుతూ భారత దేశానికి 1947 ఆగస్టు 15 న స్వాతంత్ర్యం వస్తే నాటి హోం మంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ నిర్ణయం వలన తెలంగాణలో జరిగే పరిణామాలను దృష్టి వహించి సర్దార్ నేపథ్యంలో 1948 సెప్టెంబరు 13న భారత సైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించింది. దీనికి పోలీస్ యాక్షన్ అనే పేరు పెట్టారు. ఆ తర్వాత సెప్టెంబరు 17న తెలంగాణ సంస్థానం భారతదేశంలో విలీనం అయిందన్నారు తెలంగాణ ప్రాంతానికి నిజమైన స్వాతంత్రం 1948 సెప్టెంబర్ 17 న నాటి ఉక్కు మనిషి సర్ధార్ వల్లభాయ్ పటేల్ గారి పోలీసు చర్య వల్ల హైదరాబాద్ సంస్థానానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి బోధన్ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపి కిషన్, మాజీ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్ (చిన్న), పట్టణ ప్రధాన కార్యదర్శులు అరవింద్, పవన్ కుమార్,సీనియర్ నాయకులు వేణు హన్మాండ్లు చారి, పట్టణ ఉపాధ్యక్షులు సందీప్ కార్యదర్శులు స్వప్నిల్,గంగుల శ్రీకాంత్ %దీజేవీ% పట్టణ అధ్యక్షులు గౌతం, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏశాల సూరి, దళిత మోర్చా అధ్యక్షులు కృష్ణ ,కమల సాయిలు, బిల్ల విజయ్, అనిల్, కుమార్ ఈశ్వర్ లింగం, విజయ్,పడాల శ్రీను, కిరణ్ శ్రీకాంత్, ఉప్పలం సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

నిర్మల్ జిల్లా లోకేశ్వరం సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక):



ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో భోజన్న మహానీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, కొబ్బరికాయ కొట్టి నివాళులర్పించారు. పోలీసుల చేత గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలపన చేశారు. ఉద్యోగులు కార్యాలయ సిబ్బంది చేత స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సోలేమన్ రాజ్ మరియు పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ అశోక్, ప్రాథమిక సహకార సంఘం నందు పిఏసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలపన చేసి ఉద్యోగులకు ప్రజాపాలన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రవీంద్ర నాయక్, ఎంపీఓ సురేష్ గౌడ్, రెవెన్యూ, పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి కోరుకంటి చందర్

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 17 ( తెలంగాణ పత్రిక )



సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రాఘవపూర్ బి ఆర్ ఎస్ పార్టీ ఆఫీస్ భవన్ లో జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ జాతీయ జెండా ను ఎగురావేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే లు దాసరి మనోహర్ రెడ్డి కోరుకంటి చందర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 అంటే తెలంగాణ ప్రజలకు విముక్తి పొందిన రోజు. ఈ పరిణామాల నేపథ్యంలో 1948 సెప్టెంబరు 13న భారత సైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించింది. దీనికి పోలీస్ యాక్షన్ అనే పేరు పెట్టారు. ఆ తర్వాత సెప్టెంబరు 17న నిజాం నవాబు లొంగుబాటు ప్రకటన చేశారు. ఈ విధంగా హైదరాబాద్ వాసులకు స్వాతంత్ర్యం వచ్చింది. హైదరాబాదు రాష్ట్రం ఏర్పడింది. అందుకే సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా పాటిస్తారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ మోబిన్, మాజీ కౌన్సిలర్ పూదర్ చంద్రశేఖర్, పెంచాల శ్రీధర్ రమాదేవి, బి ఆర్ ఎస్ కార్యకర్తలు జావేద్, వెన్నం రవీందర్, మధు,నాయకులు పాల్గొన్నారు.

## ఏన్కూరు మండల పరిధిలో భారీ వర్షం



ఏన్కూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17:

మండల పరిధిలో బుధవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. వర్షాల వలన పొలాలలో పత్తి పూత మరియు పిందెలు దశలోకి వచ్చినవి అకాల వర్షం వల్ల రాలిపోయే అవకాశం ఉందని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. పోయిన నెల ఆగస్టు లోనూ అధిక వర్షం వచ్చి పంటలు నీటమునిగాయి.ఈ విధముగా భారీ వర్షాలు సంభవిస్తే పంటలకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని రైతులు తమ ఆవేదన ను వ్యక్తం చేస్తున్నారు.

## ఆయుధ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా దంపతులు

సత్తుపల్లి, సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక)



ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణం జరుగుతున్న నూతన ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ లో బుధవారం నిర్వహించిన ఆయుధ పూజా కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత,డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఉచిత వైద్య ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్ డెంట్ అండ్ ఆసుపత్రి డాక్టర్స్, సిబ్బంది, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజలా రాణి, మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా, కొత్తపల్లి శివ, ఎస్సీసీ అధ్యక్షులు అలవాలా కరుణాకర్, ఎన్టీఆర్ కాలనీ కాంగ్రెస్ నాయకులు, సత్తుపల్లి పట్టణ,మండల, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# మానవ మనుగడకు భూమి కీలకం

-చరిత్రకు వక్ర భాష్యం చెప్పడం బిజెపి దిగజారుడుతనం
-ప్రజా పోరాటాలతోనే చారిత్రాత్మక మార్పులు
-ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి
-ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో నగరంలో భారీ ప్రదర్శన-సభ

వరంగల్ జిల్లా సెప్టెంబర్ 17 తెలంగాణ పత్రిక

సమాజంలో మానవ అభివృద్ధికి భూమి కీలకమని అట్టి భూమిని ప్రజలందరికీ చెందకుండా కొద్ది మందే అనుభవిస్తూ మెజారిటీ ప్రజలను అణచివేస్తున్నారని ప్రజా పోరాటాలతోనే భూమి అందరికీ దక్కుతుందని చరిత్ర నిరూపించిన సత్యమని ఆ స్ఫూర్తితోనే ప్రజల్లో పోరాట చైతన్యాన్ని కల్పించి మౌలిక సదుపాయాల కల్పన కోసం ఉద్యమాలను నిర్మించాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని రైల్వే స్టేషన్ నుంచి చౌరస్తా మీదుగా చార్ బౌలీలోని నోబుల్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించి అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన బహిరంగసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ ఆనాటి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమి బుక్తి విముక్తి కల్పించిందని ఎర్రజెండా నాయకత్వాన అనేకమంది




త్యాగధనులు ముందు పీఠాలు అనేసి ప్రజలకు ధైర్యాన్ని నింపి గెరిల్లా దళాలు ఏర్పాటు చేసి దోపిడి దారులైన నైజాం రజాకార్లు, వారికి అండగా నిలిచిన ధరలు భూస్వాములు ధరలు భూస్వాములు జాగీర్దార్లు జమీందారులను ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తరిమి కొట్టిన చరిత్ర తెలంగాణ గడ్డ కు ఉందన్నారు. అలాంటి మహత్తర పోరాటాన్ని మతం రంగు పులిమి బిజెపి చరిత్రకు వక్ర భాష్యం చెపుతున్నదని ఇది వారి దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. నేటికీ ప్రజలకు భూమి దక్కని స్థితి నెలకొన్నదని అనేక పోరాటాలతో స్వరాష్ట్రం సాధించుకున్న ఫలితం శూన్యమన్నారు. మానవ మనుగడకు భూమి కీలకమని అందుకోసం శ్రమజీవులు భూమి కావాలని ఎంతకైనా తెగించి ఎర్ర జెండా పట్టుకొని పోరాడేందుకు వస్తున్నారని అలాంటి వారికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకామని ఆ దిశలో కమ్యూనిస్టు వామపక్ష సామాజిక శక్తులు ఐక్యమై బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ మతోన్మాద పాలకులకు వ్యతిరేకంగా నికరంగా నిలబడి ప్రజలకు అండగా భరోసా కల్పించే ఉద్యమాలను చేపట్టాలని




అందుకు ఎం సి పి ఐ (యు) కృషి చేస్తున్నదని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి భారాలు మోపుతూ గత పాలకుల వలె పనిచేస్తున్నాయని ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకపోతే గత పాలకులకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లపు ఉపేందర్ రెడ్డి, వనం సుధాకర్ గోనె కుమారస్వామి ఎన్ రెడ్డి హంసారెడ్డి తుకారాం నాయక్ మంద రవి మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి వంగల రాగసుధ యు పి ఎన్ ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు కర్ర రాజిరెడ్డి కనకం సంధ్య మాస్ సావిత్రి నగర కార్యదర్శి మాలోత్ సాగర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి యూపీఎన్ఎమ్ ఉమ్మడి అధ్యక్ష కార్యదర్శులు కొత్తకొండ రాజమౌళి చిర్రా రాజేష్ ఖన్నా జిల్లా నాయకులు కేశెట్టి సదానందం గణిపాక ఓదేలు తాటికాయల రత్నం మహబూబ్ పాషా పరిమళ గోవర్ధన్ రాజు ఐతమ్ నాగేష్ ఎగ్గని మల్లికార్జున్ నరసయ్య ప్రభాకర్ రవి సురేందర్ రమేష్ తదితరులతో పాటు వందలాదిమంది ప్రజలు పాల్గొన్నారు.

# గుమ్మ ఆధ్వర్యంలో మోదీ జన్మదిన వేడుకలు

కల్లూరు, సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక)

దేశ ప్రధాని నరేంద్ర మోదీ 75 వ జన్మదిన వేడుకలను బిజెపి మండల అధ్యక్షులు గుమ్మ రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ రాజకీయాలలో మోడీ నాయకత్వం కీలకమైనదని అత్యధిక కాలం ప్రధానిగా ప్రజలకు సేవలు అందించిన ఘనత మోదీ కే దక్కుతుందని అన్నారు. దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా పనిచేయడం ఆయన పరిపాలన దక్షతతో ప్రజలు మెచ్చి ఇచ్చిన అవకాశం అని అన్నారు. ప్రధానిగా దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆయన తీసుకున్న నిర్ణయాలు అద్భుతం అని అన్నారు. ఇంతటి అత్యంత ప్రతిభ కలిగిన ప్రధాని దేశానికి ఎంతో అవసరం అని అటువంటి మహానాయుడు ఇటువంటి జన్మదిన వేడుకలు



మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుతున్నట్లు అన్నారు. అదేవిధంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఎగరవేసి జాతీయగీతం ఆలపించారు. దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత కూడా తెలంగాణ ప్రాంతం రజాకారుల పరిపాలనలో కొనసాగిందని అప్పటి కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ పోలో సైనిక్ చర్యలతో తెలంగాణకి స్వతంత్రం ఇచ్చారని అన్నారు. తెలంగాణకి విమోచన కలిగిన సందర్భంగా బిజెపి పార్టీ మాత్రమే తెలంగాణ



విమోచన దినోత్సవంగా గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పానుగంటి కృష్ణయ్య, మండవ వెంకటరామిరెడ్డి, జ్వాలా అప్పారావు, తుమ్మలపూడి పుల్లారావు, గుండపనేని అనిల్, కల్లేపల్లి భీమరాజు, బోలుసు పాటి పాపారావు, రెడ్డి వినయ్, పసుపులేటి సుబ్బారావు, ఆనంగి నరసింహారావు, దొడ్డపునేని వెంకటేశ్వరరావు, సేలం వెంకటమ్మ, గద్దల కమలమ్మ, జర్పుల నాగులు, రంగు రవి, చెన్ను వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కరాటే వేణు

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ప్రపంచ రాజకీయ రంగంలో తనదైన ముద్ర వేశిన అద్భుత నాయకుడు, ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తిత్వం, కష్టాలను అవకాశాలుగా మార్చగల దూరదృష్టి కలిగిన భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఈరోజు తన జన్మదినాన్ని జరుపుకుంటున్నారు. ఆయన జన్మదినం కేవలం ఒక వ్యక్తిగత వేడుక మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు ఆశతో, గౌరవంతో గుర్తుచేసుకునే ఒక ప్రత్యేక రోజు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఖమ్మం జిల్లాకు చెందిన ఆర్బిజీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎల్ఐసి ఎండి ఆర్టి ఏజెంట్ సామాజిక సేవకుడు, ఇన్సూరెన్స్ రంగంలో విశేష సేవలందిస్తూ, ప్రజా సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కరాటే వేణు ప్రధాని మోడీ కి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ – "మోడీ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదు, దేశానికి మార్గదర్శి. ఆయన దూరదృష్టి, అచంచలమైన ఆత్మవిశ్వాసం వల్ల భారత్ ఒక కొత్త దిశగా పయనిస్తోంది. సాధారణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఆయన చేపట్టిన పథకాలు చరిత్రలో చిరస్మరణీయంగా నిలుస్తాయి" అని అభినందించారు. మోడీ నేతృత్వంలో ప్రధాన మార్పులు స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా దేశంలో శు భ్రత, ఆరోగ్యంపై విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. జనధన్ ఖాతాలు తెరిపించి, కోట్లాది పేదలకు బ్యాంకింగ్ సదుపాయం అందించారు.



ఆయుష్మాన్ భారత్ ద్వారా ఆరోగ్య సేవలను అందరికీ చేరువ చేశారు. మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా వంటి కార్యక్రమాలతో యువతకు కొత్త అవకాశాలు కల్పించారు. ఆత్మనిర్భర్ భారత్ పథకం ద్వారా దేశాన్ని స్వయం సమృద్ధి దిశగా నడిపించారు. మోడీ గారి దృఢసంకల్పం వల్ల భారత్ ప్రపంచ వేదికపై ఒక శక్తివంతమైన దేశంగా ఎదిగింది. ఆయన నాయకత్వం వల్ల యావత్ ప్రపంచం భారతదేశాన్ని గౌరవంతో చూడడం ప్రారంభించింది. "మోడీ ఉన్నాడంటే దేశం ముందుకు వెళ్తుంది" అనే నమ్మకం కోట్లాది భారతీయుల హృదయాలలో మరింత బలపడింది. నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కరాటే వేణు గారు



మాట్లాడుతూ –"నరేంద్ర మోడీ గారి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. ఒక సాధారణ టీ అమ్మకందారుని నుండి దేశ ప్రధాని స్థాయికి ఎదిగిన ఆయన ప్రయాణం అద్భుతం. కృషి, క్రమశిక్షణ, నిబద్ధతతో ఎవరైనా శిఖరాలు అధిరోహించవచ్చని ఆయన నిరూపించారు. ఇలాంటి నేతృత్వం దొరకడం భారతదేశానికి గొప్ప అదృష్టం" అని పేర్కొన్నారు. చివరగా ఆయన, "మోడీ ఆరోగ్యంగా, దీర్ఘాయుష్షుతో ఉండి ఇంకా ఎన్నో సంవత్సరాలు దేశానికి మార్గదర్శకత్వం వహించాలని, ఆయన ఆశయాల ద్వారా భారత్ విశ్వగురువుగా ఎదగాలని కోరుకుంటున్నాను" అంటూ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.

# సర్వీస్ ఛార్జీలు కోసం వాజ్ పేయి విగ్రహానికి వినతి పత్రం నివేదించిన: జక్కుల మహేశ్వర్ రెడ్డి



-కంటోన్మెంట్ సీఈవో,అధికారులను నిలదీసిన జేఎమ్ఆర్ బృందం..



సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్17 తెలంగాణ పత్రిక :
కంటోన్మెంట్ లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వరరెడ్డి ఆరోపించారు. జేబీఎస్ పికెట్ పార్క్ లో అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహాన్ని నివాళులర్పించిన బిఆర్ఎస్ బోర్డు మాజీ సభ్యులు..కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కలిసేందుకు బిఆర్ఎస్ బోర్డు మాజీ సభ్యులు ప్రయత్నించక వారిని పోలీసులు అడ్డుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ సుమారు నాలుగు లక్షల మందికి ప్రాతినిధ్యం వహించిన తమలాంటి నాయకులకు సైతం ఒక్క వినతి పత్రం అందిస్తామని చెప్పిన తమను కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కలవనివ్వకపోవడం అవమానకరమన్నారు.కంటోన్మెంట్ బోర్డు కు గత పది సంవత్సరాలుగా ఎన్నికలు నిర్వహించకుండా కేంద్రం నియంతల వ్యవహరిస్తుందని,ఇది మంచి పద్ధతి కాదన్నారు.గతంలో కంటోన్మెంట్ లో ఇలాంటి కార్యక్రమాలు జరిగిన సందర్భంలో బోర్డు మాజీ సభ్యులకు ఆహ్వానం అందించేవారని, ఈసారి తమను ఆహ్వానించకుండా అవమాన పరిచారని అన్నారు.కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు నిర్వహించాలని,అలాగే కేంద్రం నుంచి రావాల్సిన 1000 కోట్ల సర్వీస్ ఛార్జీలు వచ్చేలా చూడాలని వాజ్ పేయి విగ్రహానికి వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమానికి తమను ఎందుకు ఆహ్వానించక పోవడం పై బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ తో పాటు ఇంజనీరింగ్ అధికారుల ను నిలదీశారు. కార్యక్రమంలో బోర్డ్ మాజీ సభ్యులు పాండు యాదవ్,నళిని కిరణ్,అనితా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు..

# మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించేందుకు స్వస్త్ నారీ , సాశక్త్ పరివార్ అభియాన్ అమలు







-సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు మహిళల
-ఆరోగ్యం పై ప్రత్యేక క్యాంపుల నిర్వహణ
-స్వస్త్ నారీ , సాశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి ఎంపీగడ్డం వంశీ కృష్ణ

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 17 ( తెలంగాణ పత్రిక )
మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించేందుకు. స్వస్త్ నారీ , సాశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం అమలు చేస్తున్నామని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు.పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం స్వస్త్ నారీ , సాశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ,ఇల్లు బాగుండాలంటే మన ఇంటిలోనే మహిళలు వారి ఆరోగ్యం బాగుండాలన్నారు. మహిళల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా కేంద్ర ప్రభుత్వ పథకాన్ని వినియోగించుకుంటూ వైద్య పరీక్షలు చేసుకోవాలని.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య క్యాంపులో హెల్త్ చెక్ అప్ చేసుకొవాలని అన్నారు. వ్యాధి నిర్ధారణ జరిగిన మహిళలకు సంబంధిత చికిత్సను కూడా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ప్రతినెల దాదాపు 200 పైగా ప్రసవాలు విజయవంతంగా జరుగుతున్నాయని, ఈ సేవలో కూడా వినియోగించుకోవాలని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధి, అంబులెన్స్ సేవలు అందించేందుకు అవసరమైన సోమ్ము ఎంపీ నిధుల నుంచి అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,**

స్వస్త్ నారీ, సాశక్త్ పరివార్ అభియాన్ అనే కార్యక్రమాన్ని నేడు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారని అన్నారు. మన కుటుంబంలో ఉన్న మహిళ ఆరోగ్యంగా ఉంటే, కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుంది అనే ఉద్దేశంతో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు 15 రోజులు మహిళల ఆరోగ్యానికి సంబంధించిన అంశాల పట్ల ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులు, పి.హెచ్.సి లలో స్పెషాలిటీ డాక్టర్లను ఏర్పాటు చేసి మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించడం జరుగుతుందని అన్నారు. హైపర్ టెన్షన్,డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, అనేమియా, టీబీ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని అన్నారు. గైనకాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్ ,ఇయర్స్ స్పెషలిస్ట్, టెర్మటాలజిస్ట్, డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవలను వినియోగించుకొంటున్నామని అన్నారు. మహిళలు తమకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్న కూడా సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేతల ప్రవర్తన సిగ్గుచేటు,దమ్ముంటే రాజీనామా చేసి గెలిచి చూపండి

-బీజేపీతో లోపాయికారి ఒప్పందాలు చేసుకున్న బీఆర్ఎస్
-రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే బిఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్తారు




ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ తెలంగాణ పత్రిక
హనుమకొండ లోని డిసిసి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....అధికారం కోల్పోయిన తరువాత బి ఆర్ ఎస్ నేతలు సత్య హరిచంద్రుల్లా మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు.ప్రజా క్షేత్రంలో ప్రతిపక్షం కూడా ఉండాలని ప్రజలు ఎన్నుకుంటే నాటి కేసీఆర్ కనీసం ప్రతిపక్ష హోదా లేకుండా చేసిన ఘనత మీది కాదా అని ప్రశ్నించారు.దళిత నాయకుడు ప్రతిపక్ష నేతగా ఉంటే ఓర్వలేని కుసంస్కారి కేసీఆర్ అని, రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని అన్నారు.ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై విశ్వాసం లేదు అంటున్న మీరు దమ్ముంటే కెసిఆర్,కేటీఆర్,హరీష్ రావు రాజీనామా చేసి ఎన్నికల్లో గెలవండి అని సవాల్ విసిరారు. మా ప్రభుత్వం పై ప్రత్యక్ష పోరాడటం చేత గాక బీజేపీ పార్టీతో లోపాయికారి ఒప్పందం చేసుకున్న మీరు విమర్శించి దిగజారకండి అని అన్నారు. గడిచిన పార్లమెంట్ ఎన్నికల తెలంగాణ ప్రజలు ఒక్క సీటు రాకుండా టిఆర్ఎస్ ను బొంద పెట్టిన బుద్ధి మారలేదని, వీరి వ్యవహార శైలి చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్క సీటు కూడా బిఆర్ఎస్ గెలవదు అన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం - ముష్టికుంట్ల జడ్పీ హై స్కూల్లో జ్ఞాపకాల పండుగ

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)
ముష్టికుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంతో అద్భుతంగా, హృదయాన్ని తాకేలా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఎన్నో దశాబ్దాల క్రితం ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు, ఈ సమ్మేళనం సందర్భంగా మళ్లీ ఒక్కచోట చేరి పాత జ్ఞాపకాలను మధురంగా గుర్తుచేసుకున్నారు. బాల్య స్నేహాలు, క్లాస్ రూమ్‌లలో చేసిన?? ముచ్చట్లు, ఆడిన ఆటలు, గురువుల సలహాలు%ఖ్రీశ్రీ% కలిపి వేదికలో ఓ ఆత్మీయ వాతావరణం నెలకొంది. జ్ఞాపకాల పునరావృతం ఎన్నేళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు చూసి ఆనందభాష్పాలు పెట్టుకున్నారు. కొందరు తమ పాఠశాల రోజుల్లోని సరదా సంఘటనలను వివరించగా, మరికొందరు గురువుల పాఠాలు, మార్గదర్శకత గురించి చెప్పుకొచ్చారు. “ముష్టికుంట్ల జడ్పీ హై స్కూల్ వల్లే ఈ స్థాయికి వచ్చాం” అని అందరూ గర్వంగా చెప్పుకోవడం విశేషం. పాల్గొన్న పూర్వ విద్యార్థులు ఈ



ఆత్మీయ కార్యక్రమంలో పాల్గొన్నవారు: ఆరికోట్ల రామారావు షేక్ మస్తాన్ బంధం శ్రీనివాసరావు బంధం లక్ష్మయ్య బంధం నాగేశ్వరరావు బంధం అచ్చాలు బంధం శ్రీనివాసరావు సురభి నరసింహారావు షేక్ మహబూబ్ ధరగాని శ్రీనివాసరావు బోయిన శ్రీనివాసరావు కొమ్ము సుధాకర్ కుంచ పర్తి రామారావు షేక్ నజీర్ షేక్ సైదులు వి. వెంకటలక్ష్మి కె. కృష్ణకుమారి వి. విజయలక్ష్మి కె. పద్మ జే. అరుణ షేక్ షాహినా పి. రాజ్యం బి. నాగమణి మరియు మరికొందరు పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధిపై చర్చ కేవలం జ్ఞాపకాలకే కాకుండా, పాఠశాల భవిష్యత్తు అభివృద్ధి గురించి కూడా విద్యార్థులు చర్చించారు. భవిష్యత్తులో పాఠశాలకు అవసరమైన సౌకర్యాలను కల్పించడంలో అందరూ తాము చేయగల సహాయం చేయాలని నిర్ణయించారు. పాఠశాలలో చదువుతున్న ప్రస్తుత విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, అవసరమైన పుస్తకాలు, కంప్యూటర్లు అందించే దిశగా పూర్వ విద్యార్థులు ఏకాభిప్రాయానికి వచ్చారు.
స్ఫూర్తిదాయక వేదిక ఈ సమ్మేళనం కేవలం కలయిక మాత్రమే కాకుండా, ప్రస్తుత తరానికి ఒక స్ఫూర్తి. పూర్వ విద్యార్థులు తమ కష్టపడి సాధించిన విజయాల గురించి చెప్పి, విద్యపై అంకితభావం ఉండాలని యువతకు సూచించారు. ముగింపు మొత్తం వేదిక ఆనందంతో, నవ్వులతో, స్నేహబంధంతో, పాత జ్ఞాపకాలతో నిండిపోయింది. పాఠశాల ఆవరణ మరోసారి బాల్య జ్ఞాపకాలతో మురిసిపోయింది. ఈ సమ్మేళనం ప్రతి ఒక్కరి హృదయంలో చిరస్మరణీయంగా నిలిచిపోయింది.

# 8వ జాతీయ పోషణ మాసం కార్యక్రమం ప్రారంభం



సత్తుపల్లి, సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక)
ప్రభుత్వ ఆసుపత్రి లో 8వ జాతీయ పోషణ మాసం, ప్రధాన మంత్రి మాతృ వందన పథకం పంపిణి కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత,డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఉచిత వైద్య ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్ డెంట్ అండ్ ఆసుపత్రి డాక్టర్స్, సిబ్బంది,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజలా రాణి, మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా కొత్తపల్లి శివ,ఎన్సీసీ అధ్యక్షులు, అలవాల కరుణాకర్, ఎన్టీఆర్ కాలనీ కాంగ్రెస్ నాయకులు, సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జీవన్ రెడ్డిని కల్సిన నూతన గ్రామ సేవ సమితి అధ్యక్ష కార్యవర్గ సభ్యులు



రాయికల్ సెప్టెంబర్ 17(తెలంగాణ ప్రతిక):
జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో నూతనంగా ఏర్పాటైన గ్రామ సేవ సమితి కమిటీ సభ్యులు మాజీ మంత్రి జీవన్ రెడ్డిని ఇందిరాభవన్‌లో బుధవారం రోజున కలిశారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రి గౌడ్, ఉపాధ్యక్షులు ఒరగంటి శేఖర్, క్యాషియర్ కొక్కు శ్రీను మరియు ఇతర కమిటీ సభ్యులు జీవన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేశారు.. అనంతరం, మాజీ మంత్రి జీవన్ రెడ్డి కమిటీ సభ్యులను అభినందిస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ సమస్యలు ఏవైనా సరే, వాటిని నా దృష్టికి తీసుకురావాలని మీ గ్రామ సమస్యల పరిష్కారానికి సహకరిస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



గొల్లపల్లి సెప్టెంబర్ 17 తెలంగాణ పత్రిక
రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం గొల్లపల్లి మండలం లోని బుధవారం శ్రీరాములపల్లి, రాపల్లె దమ్మన్నపేట, గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, డైరెక్టర్ కొక్కుల జలంధర్, బుర్ర భూమయ్య గౌడ్,నక్క గంగారాజాం, గంద్ర రామారావు, మారంపల్లి అర్జున్, శనివారపు మల్లేశం, రమేష్ రెడ్డి, కటకం రమేష్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో 1,743 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్




తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 17
తెలంగాణలోని నిరుద్యోగులకు శుభవార్త, TSRTCలో 1,743 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. 1,000 డ్రైవర్ 743 శ్రామిక్ పోస్టులు భర్తీకి అక్టోబర్ 8 నుంచి 28 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు సంస్థ ప్రకటించింది.

# మృతుని కుటుంబానికి చేయూత

**-పార్థివదేహానికి నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల పరిధిలోని, దామరవంచ గ్రామానికి చెందిన, పగిడిపాల లక్ష్మీ నారాయణ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన తక్షణమే ఉటాఉటీన వారి స్వహాగ్రహానికి వేంచేసి, వారి పార్థివదేహాన్ని పూలమాలవేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి. తదానంతరం దహన సంస్కారాల నిమిత్తం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి అన్నివేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడిల రమేష్, మండల యూత్ ఉపాధ్యక్షుడు సన్న సుదర్శన్, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ యాకుబ్ పాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రవీందర్ రెడ్డి, జక్క స్వామి, దారం జానీ, బంగారు సుధాకర్, అల్లం మల్లయ్య, రాంజీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 21 లోపు ప్రీ - ప్రైమరీ ఇన్ స్ట్రక్టర్, ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**-జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి**

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 17 ( తెలంగాణ పత్రిక )



సెప్టెంబర్ 21 లోపు ప్రీ - ప్రైమరీ ఇన్ స్ట్రక్టర్, ఆయా పోస్టులకు తాత్కాలిక ప్రాతిపదికన పని చేయుటకు ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పెద్దపల్లి జిల్లాలో 2025-26 విద్యా సంవత్సరానికి అదనంగా మరో 12 ప్రీ ప్రైమరీ పాఠశాలలు ప్రారంభించడానికి చర్యలు చేపట్టామన్నారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలో తాత్కాలికంగా 10 నెలల గౌరవ వేతనానికి పని చేయుటకు ప్రీ - ప్రైమరీ ఇన్ స్ట్రక్టర్, ఆయా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని డీ.ఈ.ఓ తెలిపారు. ప్రీ - ప్రైమరీ ఇన్ స్ట్రక్టర్ పోస్టుకు అభ్యర్థి ఇంటర్మీడియట్ , ఆయా కు 7వ తరగతి ఉత్తీర్ణత సాధించాలని, అభ్యర్థులకు 18 నుంచి 44 సంవత్సరాల వయసు కలిగి ఉండాలని, ఎస్సీ, ఎస్టీ బీసీ, ఈ.డబ్ల్యూ.ఎస్ కు 5 సంవత్సరాల, దివ్యాంగులకు 10 సంవత్సరాల , మాజీ సైనికులకు 3 సంవత్సరాల వయసు సడలింపు ఉంటుందన్నారు. అభ్యర్థుల ఒకే నివాసం, హేబిటేషన్ మండలం పెద్దపెల్లి జిల్లా ప్రాధాన్యత క్రమంలో ఎంపిక ఉంటుందని అన్నారు. విద్యార్హతలు గల అభ్యర్థులు తమ యొక్క దరఖాస్తుతో పాటు సంబంధిత సర్టిఫికెట్లను సంబంధిత స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లకు సెప్టెంబర్ 21 లోపు సమర్పించాలని విద్యాశాఖ అధికారిఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మండల స్థాయి టిఎల్ఎం మేళా

నిర్మల్ జిల్లా లోకేశ్వరం సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక):



లోకేశ్వరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి (టిఎల్ఎం)టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళా ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించినట్లుగా మండల విద్యాధికారి చంద్రకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల నుండి 50 మంది టీచర్లు 200 భోధన అభ్యసన సామాగ్రి కృత్యాలు ప్రదర్శించడం జరిగిందన్నారు. మినిమం రెండు,మ్యాగ్జిమ0 10 వరకు టిఎల్ఎం బెస్ట్ ప్రాక్టీసెస్ ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఈటిఎల్ఎం నుండి దాబెస్ట్ బాగా తయారు చేసిన టాప్ 10 టిఎల్ఎంలను సెలెక్ట్ చేసి జిల్లా స్థాయి టీఎల్ఎం మేళాకు పంపించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, డిఆర్పి మురళీధర్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పాల్వంచ సోసైటీ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ చేసిన

**-సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు**

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా,పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయం ఎదుట,సొసైటీ అధ్యక్షులు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జాతీయపతాక ఆవిష్కరణలి చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు బుడగం రామ్మోహనరావు, కనగాల నారాయణరావు,చౌగాని పాపారావు,మైనేని వెంకటేశ్వరరావు,భూక్య కిషన్ సొసైటీ సీఈఓ జీ లక్ష్మీనారాయణ, లక్ష్మీ,శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# నిజాం పాలనకు వ్యతిరేకంగా మట్టి మనుషుల తిరుగుబాటు

**-నిజాం రాచరిక పాలన రద్దుకై జరిగిన ప్రజా పోరాటానికి మతరంగు పుయ్యవద్దు**

**-సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చాతాళ్ల జంగయ్య**

ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక):-






తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాలల్లో భాగంలో ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్నికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చాతాళ్ల జంగయ్య హాజరై మాట్లాడుతూ నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఫ్యూడల్ ప్రభువు లాంటి దోపిడీ దారులకు కు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. మాతృభాష కోసం,భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం,మట్టి మనుషులు చేసిన తిరుగుబాటు దిక్కర స్వరం బాంచన్ దొర కాల్మొక్త అన్న వ్యక్తి మనిషి దొర ఏందీ రో నీ దొరతనం ఏందిరో అంటూ బంధువులు పట్టిన కమ్యూనిస్టు పోరాటమిది. హైదరాబాద్ సంస్థానం రాజు ముస్లిం అయినప్పటికీ జమీందారులు జాగీర్ దారులు,భూస్వాములు దాదాపు 90 శాతం హిందువులే నిజాం నవాబుకు గులాములుగా వ్యవహరించడమే గాక నిజాముకు మించిన దౌర్జన్యాలతో అనేక మందిని ఊచకోత కోయడం మహిళలను వస్త్రాలుగా లేకుండా ఊరేగింపులుగా చేయడం,బతుకమ్మలు ఆడించడం,మానభంగాలు చేయడం వంటి క్రూరమైన నేరాలను చేసిన జమీందారులు జాగీర్దారులు,దేశముకులలో హిందువులు ఉన్నారు. ముస్లింలు ఉన్నారు. ఇదే విధంగా నిజాం రాజు ముస్లిం అయినప్పటికీ పేద ముస్లింల జీవితాలలో ఎటువంటి మార్పు లేదు తెలంగాణ భూస్వామ్యం ముస్లింలు కేవలం 2000 కుటుంబాలే కాగా పేద ముస్లింలు లక్షలాదిమంది ఉన్నారు. ఇందులో 20 లక్షల మంది హైదరాబాద్ నగరంలో కడుపేదరికంలో ఉండేవారు. ఈరోజు ఈ పోరాటం తోటి ఎలాంటి సంబంధం లేని బిజెపి ఆర్ఎస్ఎస్ ఈ పోరాటాన్ని మత ఉన్మాదంగా మతోన్మాదంగా హిందూ ముస్లిం చరిత్రగా చరిత్రను వక్రీకరిస్తున్నారు. ఇదే బిజెపి ఆర్ఎస్ఎస్ ఈనాడు స్వతంత్ర ఉద్యమంలో కూడా పాల్గొనలేదు,తెలంగాణ సాయుధ పోరాటం లో ఆర్ఎస్ఎస్ ఊసే లేదు దీన్ని బట్టి మనం అర్థం చేసుకోవాలని ప్రజలు నిరంతరం చైతన్యవంతంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి జంగిలి ప్రభుదాసు,శాఖ కార్యదర్శులు పల్లపు విఘ్నేశ్,జంగిలి రాజశేఖర్,సిపిఎం నాయకులు దాసు,సురేష్,జె.రవి,బిక్షపతి,మహాకాళీ,దేశపాక జంగయ్య,శ్రీను,వినయ్ కుమార్,నర్సింహా,యాదయ్య,శివ,స్వామి,బిక్షపతి,భానుప్రకాష్,పల్లపు హన్మంత్,పల్లపు బీరప్ప,పల్లపు మనోజ్,సుధాకర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరకాల గడ్డ చారిత్రక ప్రాధాన్యత గల ప్రాంతం,అమరుల త్యాగం మరువలేనిది

**పరకాల అమరుల చరిత్ర ద్వారా భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది**

**-పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, అమరధామం, అమరవీరుల స్మారక భవనం నందు నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**

పరకాల నియోజకవర్గం సెప్టెంబర్ 17 తెలంగాణ పత్రిక





పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు సెప్టెంబర్ 17వ తేదీ తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, అమరధామం, అమరవీరుల స్మారక భవనం యందు నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఎందరో మహనీయుల త్యాగఫలం.. రాచరికపు పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైనతెలంగాణ.. సెప్టెంబర్ 17 శుభదినం రోజున జరుపుకుంటున్న "ప్రజా పాలన దినోత్సవం" శుభాకాంక్షలు తెలియజేశారు. అప్పటి ప్రధానమంత్రి . జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలో అప్పటి హోంమంత్రి శ్రీ. సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి అధ్యక్షతన నిజాం పాలనపై, రజాకర్ల దురాగతాలపై సైనిక చర్యగా జరిపి, యుద్ధంలో నిజాం ను ఓడించి తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ స్వేచ్ఛ స్వాతంత్రాలు కల్పించారని అన్నారు. పరకాల గడ్డ చారిత్రక ప్రాధాన్యత గల ప్రాంతం,అమరుల త్యాగం మరువలేనిది అని,పరకాల అమరుల చరిత్ర ద్వారా భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది అన్నారు. అదేవిధంగా పోరాడి తెచ్చుకున్న తెలంగాణ లో తెలంగాణ ప్రజలు నయా నిజాం (కేసీఆర్) నిరంకుశ పాలనను అంతమొందించి, ప్రజా పాలన తీసుకువచ్చిన సందర్భంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. రైతులు,మహిళలు,యువకుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో పేదలకు సన్నబియ్యం, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు పెట్రోల్ బంకులు, క్యాంటీన్లు, బస్సులు, సోలార్ పవర్ ప్లాంట్ లు, వడ్డీ లేని రుణాలు, అర్హులైన అందరికీ రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

# బడికెళ్లాలంటే నాలుగుమైళ్ళు నడవాల్సిందే

ఏటూరునాగారం(ములుగు)సెప్టెంబర్17తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:





ఆ ఊరి విద్యార్థులు బడికెళ్లాలంటే బాట పట్టాల్సిందే నాలుగు మైళ్ల దూరం నడవాల్సిందే. వివరాల్లోకి వెళ్తే ఏటూరునాగారం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలోని రాంనగర్, లంబాడితండా ,పప్కాపురం గ్రామాల నుండి సుమారు 40 మంది విద్యార్థులు 6 నుండి 10 వరకు చదివే వాళ్ళు ఉన్నారు. అయితే వీరికి వచ్చిన ప్రధాన సమస్య రోజుకు 4 కిలోమీటర్లు నడిచి బడికి రావాలి . ఒక్కో విద్యార్థికి సుమారు 10 నుండి 15 కేజీల . బరువున్న బ్యాగులను అంతదూరం నడుచుకుంటూ రావాలంటే కష్టంగా ఉందని , దాని వల్ల గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందని సర్కార్లు మారిన మా బాధలుతిరట్లేవని ,ఇప్పటికైనా అధికారులు. స్పందించి తక్షణమే మాకు బస్ సౌకర్యం ఉదయం,సాయంత్రం సమయాల్లో కల్పించాలని విద్యార్థులు కోరుతున్నారు.

# పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఎమ్మెల్యే జిఎంఆర్

**-వేడుకలు నిర్వహించ వద్దని కార్యకర్తలకు, అభిమానులకు విజ్ఞప్తి..**

**-నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షిస్తూ భగవంతుడిని ప్రార్థించండి..**

**-పుట్టిన రోజున సన్నిహితులతో కలిసి తిరుమల పర్యటన..**

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 17 తెలంగాణ పత్రిక



ఈ ఏడాది తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవడంలేదని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారు ప్రకటనలో తెలిపారు. తన పెద్ద కుమారుడు దివంగత గూడెం విష్ణువర్ధన్ రెడ్డి మరణం అనంతరం పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవద్దని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 19న ఎమ్మెల్యే జిఎంఆర్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, కార్యకర్తలు నియోజకవర్గం ఘనంగా నిర్వహిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గం వ్యాప్తంగా ఎటువంటి వేడుకలు నిర్వహించవద్దని.. ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని కోరారు. కుల మతాలకు అతీతంగా.. నియోజకవర్గ అభివృద్ధి కోసం భగవంతుని ప్రార్థించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తన పుట్టినరోజున సన్నిహితులతో కలిసి తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకోనున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గ ప్రజల అభిమానం, ఆప్యాయత, ఆశీర్వాదాలు ఎల్లప్పుడు తనపై ఇలాగే ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# 19న చలో హైదరాబాద్ గిరిజన సంక్షేమ కమిషనరేట్

ఏన్కూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17:

గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతి షెడ్యూల్ విడుదల చేయడంలో ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుల మరియు సిఆర్టి ల సమస్యల పరిష్కారంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా ఈ నెల 19న మాసబ్ ట్యాంక్ చలో హైదరాబాద్ గిరిజన సంక్షేమ కమిషనరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శులు డిఎస్. నాగేశ్వరరావు,బి.రాందాస్ లు పిలుపునిచ్చారు.గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు షెడ్యూలు కోసం, పండిట్స్ పిఈటీ పోస్టులు అప్గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలని కోరుతూ, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలో పోస్టుల మంజూరీ కొరకు, సిఆర్టిలకు టైం స్కేల్ మంజూరు చేయాలని,వారికి నెల నెలా జీతాలు ఇవ్వాలని కోరుతూ,ఇతర సమస్యలపై అధికారులకు ఎన్నిసార్లు ప్రాతినిధ్యాలు చేసినా నిమ్మకు నీరెత్తిన విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని మూడు నెలలుగా పదోన్నతుల కౌన్సిలింగ్ నిర్వహించాలని గత ఏడాది నుంచి అనేక సమస్యలను



పరిష్కారం చేయాలంటూ కమిషనర్ కార్యదర్శి, మంత్రులకు ప్రాతినిధ్యం చేసినప్పటికీ స్పందన లేదని తెలిపారు. అనివార్యంగా పోరాటం చేయవలసి వస్తుందని పేర్కొన్నారు.ఇందుకు గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయమే కారణమని ఆరోపించారు. అప్పటికి అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి ముందుకు రాకుంటే ఆందోళనను మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు.అందుకు అధికారులే బాధ్యత వహించాలని వారు తెలిపారు.19 జరుగు గిరిజన సంక్షేమ కమిషనరేట్ ముట్టడి కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.రాంచంద్, మూడ్ పుల్లయ్య, శంకర్రావు, ఎం. నాగేశ్వరరావు,శ్యాం కుమార్, ఆసిబ్ మియా, శ్రీనివాస్, శివ నాయక్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మోడీ జన్మదినం సందర్భంగా రక్తదానం

**-బిజెపి పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ సెప్టెంబర్ 17( తెలంగాణ పత్రిక)

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అమరుల త్యాగాలను స్మరించుకున్నారు తదనంతరం భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు జీవీకే మనోహర్ ఆధ్వర్యంలో మేఘ రక్తదాన శిబిరాన్ని కొత్తగూడెం ప్రభుత్వ హాస్పటల్ నందు నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాని 140 కోట్ల భారతీయులకు రక్షణ కవచం ఎల్లవేళలా ఈ దేశ బావి భవిష్యత్తు గల యువకుల గురించి,మహిళల గురించి, ఈ దేశ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న



ప్రజలందరి గురించి ప్రపంచం మెచ్చిన నాయకుడు శ్రీ నరేంద్ర మోడీ అని వారు ఇంకా అనేక సంవత్సరాలు ఆరోగ్యంగా ఉంటూ ఈ దేశానికి సేవలందించాలని అన్నారు. మాజీ జిల్లా అధ్యక్షుడు జీవీకే మనోహర్ రావు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తున్నది అంటే అది కేవలం నరేంద్ర మోడీ పరిపాలన దక్షతను చూసే ఈ ప్రజలకు నమ్మకాన్ని కలిగిస్తూ ప్రపంచంలోనే అగ్ర నాయకుడిగా ఉంటూ ఈ దేశాన్ని సురక్షితంగా కాపాడే సైనికుడు ప్రధాని నరేంద్ర మోడీ అంటూ కొనియాడారు ఒక వ్యక్తి శక్తిగా ఎదగడం ఎలా ఉంటుంది అన్నది నరేంద్ర మోడీ జీవితం ఆదర్శమని ఈ విధంగా భారత దేశ యువత అకుంఠిత దీక్షతో వారు అనుకున్నా లక్ష్యాలను నెరవేర్చాలంటే శ్రీ నరేంద్ర మోడీ 75 సంవత్సరాల జీవిత కాలం ఒక ఉదాహరణ అని యువకులను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్,చుంచుపల్లి మండల అధ్యక్షుడు బలగం శ్రీధర్, నియోజకవర్గ కన్వీనర్ నరేంద్రబాబు,జిల్లా నాయకులు యమునూరి శివ క్రిష్ణ,జల్లారపు శ్రీనివాస్,మహిళా నాయకురాలు భూక్యా పూర్ణ, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎండి సలీం, కొత్తగూడెం పట్టణ కన్వీనర్ ద్వారా రమేష్, కో కన్వీనర్ కనకం నవీన్, బానోత్ రాంబాబు నాయక్, యువ మోర్చా సిహెచ్ నరేష్,, మహిళా మోర్చా మాదాసు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరిలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17.

కోటగిరి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాహిద్ హుస్సేన్ జాతీయ జెండాను ఎగరవేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కోటగిరి మండల కేంద్రంలో ఉమ్మడి మండలాల కార్యాలయాలలో గ్రామాలలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు కోటగిరిలో డిప్యూటీ తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేశారు. పోతంగల్ తహసిల్దార్ కార్యాలయంలో గంగాధర్ ఎమ్మార్వో గంగాధర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు జాతీయ జెండాను ఎగరవేశారు. ప్రభుత్వ పశువైద్య కార్యాలయంలో డాక్టర్ సురేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కోటగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేసి



జాతీయ గీతాన్ని గీతాలపన చేశారు. పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై సునీల్ జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం వారి సిబ్బందితో స్వీకరించారు. ప్రభుత్వ పాఠశాలలో మైనార్టీ కళాశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ప్రభుత్వ ఉద్యోగులకు మాజీ ప్రజా ప్రతినిధులు ప్రజాపాలన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి మాజీ ఎంపీటీసీ డిసీసి డెలిగేట్ కొట్టం మనోహర్ కేశ వీరేశం మాజీ ఎంపీపీలు గంగాధర్ దేశాయ్ గంధపు పవన్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షాహిద్ హుస్సేన్ ఉపాధ్యక్షులు అఫ్జల్ ఖాన్ ఏఎంసీ డైరెక్టర్లు గంగారం సాయిలు యశ్వంత్ బర్ల మధు మైనార్టీ యువ నాయకుడు మన్సూర్ అధికారులు... ఏఎంసి కార్యదర్శి శ్రీనివాస్ గ్రామపంచాయతీ ఈఓ ముజాఫర్ బేగ్ వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

**-కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగరవేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..**

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17:

భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని అన్ని పోలింగ్ బూత్ కేంద్రాలలో బిజెపి శ్రేణులు జాతీయ జెండాను ఎగరవేశారు. జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 17 చరిత్రలో మర్చిపోలేనిదన్నారు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వస్తే , తెలంగాణకు మాత్రం సెప్టెంబర్ 17న వచ్చిందన్నారు. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతం నాడు నిజాం పాలనలో నిజాం, రజాకర్ల దురాక్రమణలో కొనసాగిందని తెలిపారు. నిజాం నిరంకుశత్వ, రజాకర్ల ఆకృత్యాలు ,అఘాయిత్యాలు, రాచరిక పాలనతో తెలంగాణ సమాజం స్వేచ్ఛలేని జీవితాన్ని అనుభవించిందన్నారు. దేశ ప్రజలంతా స్వేచ్ఛ వాయువులు పిలుస్తుంటే, తెలంగాణ



సమాజం మాత్రం స్వేచ్ఛ కోసం ఎదురు చూసిందని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ తీసుకున్న సైనిక చర్య ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టమని , ఆయన సమర్థత వల్ల హైదరాబాద్ రాజ్యం భారత్లో కలిసిందని చెప్పారు. పటేల్ ముందు నిజాం రాజు ఓటమిని ఒప్పుకొని తలొగ్గిన రోజు, చరిత్రలో నిలిచిపోయే రోజు1948 సెప్టెంబరు 17న అని తెలిపారు. తెలంగాణ సమాజానికి నిజమైన స్వాతంత్రం వచ్చింది సెప్టెంబర్ 17న అని, అందుకే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రతి ఏటా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. పటేల్ కలలను ప్రధాని మోడీ నెరవేరుస్తున్నారని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బుడిగె శోభ, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, మాజీ మేయర్ సునీల్ రావు, డి శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్, మేకల ప్రభాకర్ యాదవ్ , ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కుమారుడు ...యశ్వంత్ రావు అంబేద్కర్ 48వ వర్ధంతి



వాంకిడి ,సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక):-

అంబేద్కర్ కుమారుడు యశ్వంత్ రావు అంబేద్కర్ 48వ వర్ధంతిని వాంకిడి మండలంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో బుధవారం రోజున నిర్వహించారు. భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, బౌద్ద గురు బంతే భరద్వాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ అంబేద్కర్ వారసత్వాన్ని కాపాడేందుకు యశ్వంత్ రావు అంబేద్కర్ అనేక పాఠశాలలు స్థాపించారని తెలిపారు. భారతదేశంలో బౌద్ధ మత విస్తరణకు ఆయన చేసిన కృషిని వారు కొనియాడారు. దేశంలో జరుగుతున్న సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుల సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో బుద్ధ వందన, త్రిసరణ్, పంచశీల ఆలాపన చేశారు.అనంతరం యశ్వంత్ రావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్ మండల అంబేద్కర్ సంఘం, బౌద్ధ మహాసభ అధ్యక్షులు దుర్గం దుర్గాజి, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, బౌద్ధ సమాజం అధ్యక్షులు శ్యామ్ రావు లహుజి దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, ఉపాసకులు విఠల్ చునార్కర్, బలవంత్ ఉప్రే, నాగసేన్ ఉప్రే, క శ ఖమాన గ్రామానికి చెందిన బౌద్ధ పాసకులు కిషన్ కోబ్రాగడే, డోంగ్రి రమేష్, శ్రీధర్, చమల్ ఉప్రే, ప్రేమ్ సాగర్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్లు.. ప్రయాణపు పాట్లు

**-ప్రమాదలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు.**



కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17.

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రం నుండి కొత్తపల్లి వెళ్లే రోడ్లలో మోకాలి లోతు గుంతలు పడ్డాయి. ఈ రోడ్ల పై ప్రయాణమంటేనే వాహనదారులకు జంకుతున్నారు.చినుకు పడితే చిత్తడిగా మారి వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వర్షాలకు ఉన్న రోడ్లు దెబ్బతింటే.. అప్పటికే ధ్వంసమైన రోడ్లు మరింత అధ్వానంగా మారాయి. ప్రతిరోజూ ఈ రోడ్లపై వందలాదిమంది వాహనదారులు ప్రయాణం సాగిస్తుంటారు. రోడ్డుపై గుంతలు తప్పించబోయి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇటీవల కొత్తపల్లి గ్రామానికి చెందిన రేణి సంజీవ్ కుమార్ అనే యువకుడు రాత్రి సమయంలో తన ద్విచక్ర వాహనం పై వెళుతుండగా గుంతను తప్పించాపోయి ప్రమాదానికి గురయ్యాడు. ప్రస్తుతం ఓ ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. రాత్రి వేళ గుంతలు పడిన మార్గాల్లో ప్రయాణించాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్ల తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ అధికారుల్లో ఎలాంటి చలనం లేదనీ ప్రజల మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

# అంగన్వాడీ టీచర్లకు పోషణ ట్రైనింగ్ ప్రోగ్రాం




హుజురాబాద్ సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక)

పోషణ్ బి పది బీ కార్యక్రమము మూడు రోజులుగా ట్రైనింగ్ ప్రోగ్రామ్ కెవికె జమ్మికుంటలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ ప్రోగ్రాం లో పోషణ మరియు విద్య గురించి ఐదు మండలాల అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించడం జరిగినది. అదేవిధంగా పర్యవేక్షణ గురించి కూడా అంగన్వాడీ టీచర్లకు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ సిడిపిఓ సుగుణ, కేవికే ప్రశాంతి సూపర్వైజర్లు రమాదేవి, శిరీష, స్వరూప, జ్యోతి, రాజశ్రీ, పద్మ ,డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ నాగరాజు, ప్రాజెక్టు బీసీ నాగరాజు పాల్గొన్నారు. అదేవిధంగా సెప్టెంబర్ 17 వ తారీకు నుండి అక్టోబర్ 16 వ తారీకు వరకు పోషణ మాసం ప్రారంభమైనది తెలపడం జరిగింది.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## అంగన్వాడీ టీచర్లకు పోషణ ట్రైనింగ్ ప్రోగ్రాం




హుజురాబాద్ సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక)

పోషణ్ బి పది బీ కార్యక్రమము మూడు రోజులుగా ట్రైనింగ్ ప్రోగ్రామ్ కెవికె జమ్మికుంటలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ ప్రోగ్రాం లో పోషణ మరియు విద్య గురించి ఐదు మండలాల అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించడం జరిగినది. అదేవిధంగా పర్యవేక్షణ గురించి కూడా అంగన్వాడీ టీచర్లకు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ సిడిపిఓ సుగుణ, కేవికే ప్రశాంతి సూపర్వైజర్లు రమాదేవి, శిరీష, స్వరూప, జ్యోతి, రాజశ్రీ, పద్మ ,డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ నాగరాజు, ప్రాజెక్టు బీసీ నాగరాజు పాల్గొన్నారు. అదేవిధంగా సెప్టెంబర్ 17 వ తారీకు నుండి అక్టోబర్ 16 వ తారీకు వరకు పోషణ మాసం ప్రారంభమైనది తెలపడం జరిగింది.

## "ప్రజా పాలన - ప్రజల కోసమే"

**-ఎస్.పి.ఆర్ గ్లోబల్ స్కూల్లో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు**




తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఏడాది సెప్టెంబర్ 17ను ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకుంటుందని స్కూల్ చైర్మన్, మాజీ టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు, శ్రీ ఎస్.పి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు - చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. అనంతరం శ్రీ ఎస్.పి.ఆర్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1948లో ఇదే రోజున హైదరాబాద్ రజాకారుల పాలనకు తెరపడుతూ, హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనం అయిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ, రాష్ట్ర ప్రభుత్వం "ప్రజా పాలన - ప్రజల కోసమే" అనే నినాదంతో సంక్షేమ పథకాల సేవలను ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తోందని తెలిపారు. ప్రజలకు దగ్గరగా ప్రభుత్వ సేవలు అందించడం, గ్రామ - వార్డు స్థాయిల్లో సమస్యలు విని పరిష్కరించడం, సంక్షేమ పథకాలను అర్హులందరికీ చేరేలా చూడడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని అన్నారు. ప్రజల పాలనలో ప్రజల భాగస్వామ్యం మరింత పెంపొందాలని పిలుపునిచ్చారు.

## ఎందరో మహనీయుల త్యాగఫలం:జంపన ప్రతాప్..

**-తెలంగాణ లో 78 వ విమోచన దినోత్సవం....**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్17 తెలంగాణ పత్రిక :



హైదరాబాదు సంస్థానం నిజాం రాచరికపు పరిపాలన నుండి విముక్తి పొంది హైదరాబాదు రాష్ట్రంగా ఏర్పడిందని జంపన ప్రతాప్ అన్నారు. న్యూ బోయిన్ పల్లి కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఈ రోజు బోయినపల్లి ప్లే గ్రౌండ్ లోతెలంగాణ లో 78 వ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ చేసి,తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ కార్యక్రమానికి బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.కేంద్రంలో అప్పటి కాంగ్రెస్ పాలనలో హోమ్ మినిస్టర్ గా ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం పాలనా పై ఆపరేషన్ పోలో పేరుతో సైనిక చర్య చేపట్టడం తో నిజాం నవాబు భారత దేశంలో విలీనం చేస్తున్నట్లు ప్రకటించాడాని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో ప్రభుకుమార్ గౌడ్,సాయిబాబా యాదవ్,బండి శ్రీనివాస్, యాదగిరి,కరణ్ సింగ్,రాజు, సత్యనారాయణ, సురేష్,వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

## ఉత్తరాఖండ్ వర్షాలకు 15మంది మృత్యువాత

-మొదటిపేజీ తరువాయి: ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు కొండచరియలు విరిగిపడ్డాయి. వరదల వల్ల రోడ్లు, ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఈ వరదల్లో 16 మంది గల్లంతయ్యారని అధికారులు వెల్లడించారు. రెస్క్యూ ఆపరేషన్స్‌లో 900 మందిని కాపాడారు. ముగ్గురికి తీవ్ర గాయాలైతే వారిని చికిత్స కోసం ఆసుపపత్రికి తరలించారు. నదులు ప్రవాహంతో డెహ్రాడూన్‌లో ఇళ్లకి నీరు చేరి నివాసితులు ఎన్నో ఇబ్బందులుపడ్డారు. కాగా, మంగళవాం ప్రేమ్‌నగర్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో కార్మికులను తీసుకెళుతున్న ట్రాక్టర్ ట్రాలీ టన్స్ నది మధ్యలో చిక్కుకుంది. నీటి ప్రవాహంతో కొందరు కార్మికులు గల్లంతయ్యారు. ఎనిమిది మంది మృతి చెందారు. వారిలో నలుగురు మహిళలున్నారు. ఆ ఎనిమిది మంది మృతదేహాలను పోలీసులు వెలికితీశారు.

## హయత్ నగర్ లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**

హయత్ నగర్ సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక ):-

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి వార్డ్ కార్యాలయం వద్ద జాతీయ పథకాన్ని ఏగురవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం పాలనలో రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా ప్రాణాలు పణంగా పెట్టి పోరాడిన అమర వీరులను స్మరించుకుంటూ..స్వేచ్ఛా గగనాన్ని తెలంగాణ ప్రజలకు అందించిన వీరయోధులకు వందనాలు సమర్పిస్తూ,భారతదేశన్ని ఏకం



చేయడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషికి ఉదాహరణ సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం అని,1948లో ఇదే రోజు హైదరాబాద్ భారతదేశంలో అంతర్భాగమైందని,దేశ ప్రగతి ప్రయాణంలో ఈ ప్రాంతం బలమైన భాగస్వామగా అవతరించిందని వారు తెలియజేశారు.అనంతరం హయత్ నగర్ డివిజన్ భాజపా నాయకులతో కలిసి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలో పాల్గొనడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్,జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప,డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్,నాయకులు సంఘీ సశోక్,ప్రధాన కార్యదర్శులు గోవింద చారి,ఎర్రవెలి సత్యనారాయణ, డివిజన్ కార్యవర్గ సభ్యులు వస్పరి వెంకటేష్, లక్ష్మి దాస్ ,సైదమ్మా, సురేష్ రెడ్డి,ఎర్ర శ్రీకాంత్, ఉగాది బాలు, ఎర్ర శ్రీనివాస్,అరుణ్, బీజేవైఎం నాయకులు ఎర్ర ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## గూగుల్ ఏఐ లో భయంకరమైన పరిణామం!

**-బనానా ఏఐ శారీ ట్రెండ్ నుండి బయటపడ్డ రహస్య సమాచారం.**

తెలంగాణ పత్రిక బ్యూరో,(తెలంగాణ పత్రిక)

గూగుల్ జెమినీ యొక్క బనానా ఏఐ శారీ ట్రెండ్ ప్రస్తుతం ఇంటర్నెట్‌లో హాట్ టాపిక్‌గా మారింది.వినియోగదారులు తమ ఫోటోలను ఏఐకి ఇచ్చి,చీర కట్టుకున్న ఫోటోలుగా మార్చుకుంటున్నారు.అయితే,ఈ ట్రెండ్ మధ్యలో ఒక మహిళకు ఎదురైన భయంకరమైన అనుభవం ఇప్పుడు ఇంటర్నెట్‌లో చర్చనీయాంశంగా మారింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియో షేర్ చేస్తూ ఆ మహిళ,తాను కూడా ఈ వైరల్ ట్రెండ్‌లో పాల్గొన్నానని చెప్పింది.తన ఒక సాధారణ ఫోటోను ఇచ్చి చీర కట్టుకున్న ఫోటోను తయారు చేయమని జెమినీకి సూచించింది.గూగుల్ జెమినీ నానో బనానా మోడల్ ఆ మహిళ ఫోటోను పాతకాలం వాతావరణంలో అందమైన చీర కట్టుకున్న ఫోటోగా మార్చేసింది. అయితే,ఆ ఫోటో చూసి ఆ మహిళ ఒక్కసారిగా షాక్ కు గురి అయింది. ఆ వీడియోలో ఆమె మాట్లాడుతూ,ఫోటోలో నాకు భయం




కలిగించే ఒక విషయం కనిపించింది.నా శరీరంలో ఈ భాగంలో పుట్టుమచ్చ ఉందని జెమినీకి ఎలా తెలిసింది? ఇది చాలా భయంకరమైనది అని చెప్పింది.ఇంకా ఆమె,ఇది ఎలా జరిగిందో నాకు తెలియదు. అందుకే అందరినీ హెచ్చరించడానికి ఈ వీడియోను షేర్ చేశాను.సోషల్ మీడియా,ఏఐ ప్లాట్‌ఫామ్‌లలో ఫోటోలను అప్‌లోడ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండండి అని ఈ సందర్భంగా హెచ్చరించింది.ఆ మహిళ వీడియో వేగంగా వైరల్ అయింది.దాదాపు 70 లక్షల మంది దానిని చూశారు. చాలామంది ఈ విషయంపై తమ అనుభవాలను పంచుకున్నారు. ఒక వినియోగదారుడు తన శరీరంపై ఉన్న టాటూ కూడా ఫోటోలో కనిపించిందని చెప్పాడు. అది అసలు ఫోటోలో కనిపించలేదని తెలిపాడు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఏఐ తన వినియోగదారుల డిజిటల్ ఫుట్‌ప్రింట్ (డిజిటల్ అడుగుజాడలు) నుండి సమాచారాన్ని సేకరిస్తుంది.అంటే, వినియోగదారు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన అన్ని ఫోటోలను ఏఐ విశ్లేషిస్తుంది.ఒక వినియోగదారుడు ఏదైనా ఫోటోను రూపొందించమని అడిగినప్పుడు, ఏఐ వాస్తవిక ఫలితాలను ఇవ్వడానికి గతంలో అప్‌లోడ్ చేసిన ఫోటోలను కూడా ఉపయోగిస్తుంది. ఇక గమనించదగిన విషయం ఏమిటంటే,నానో బనానా అనేది గూగుల్ జెమినీ యాప్‌లో ఉన్న ఒక ఇమేజ్ ఎడిటింగ్ ఏఐ.ఇది మొదట 3డీ మోడల్స్ తయారు చేయడానికి ప్రాచుర్యం పొందింది,కానీ ప్రస్తుతం చీరకు సంబంధించిన ఫోటోలు తయారు చేయడానికే ఎక్కువగా ఉపయోగించబడుతోంది.

## 6జి వైపు కీలక ముందడుగు..!

**-ట్రిబుల్ ఐటీ హైదరాబాద్ ఘనత..!**

**-6జి రంగంలో భారతదేశానికి పెద్ద పురోగతి.**

తెలంగాణ పత్రిక బ్యూరో, (తెలంగాణ పత్రిక)

ప్రస్తుతం అనేక దేశాలు 5జి టెక్నాలజీని స్వీకరించే ప్రక్రియలో ఉండగా,భారతదేశం 6జి వైపు కీలక ముందడుగు వేసింది. ట్రిబుల్ ఐటీ హైదరాబాద్ 6జి టెక్నాలజీ నమూనాను అభివృద్ధి చేసింది. దీనిని 7జి హెచ్ జెడ్ వద్ద పరీక్షించారు.ఈ విజయవంతమైన పరీక్ష 6జి రంగంలో భారతదేశానికి ఒక పెద్ద పురోగతిని సూచిస్తుంది. ట్రిబుల్ ఐటీ హైదరాబాద్ భారతదేశ 6జి టెక్నాలజీ ప్రయాణానికి నాయకత్వం వహిస్తోంది.వివిధ ప్రభుత్వ సంస్థలు,విభాగాల సహకారంతో, ట్రిబుల్ ఐటీ హైదరాబాద్ 7జి హెచ్ జెడ్ బ్యాండ్ లో 6జి మోడల్‌ను సక్సెస్ చేసింది.ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) హైదరాబాద్ భారతదేశం కేవలం భాగస్వామిగా మాత్రమే కాకుండా 6జి టెక్నాలజీని రూపొందించడంలో కీలక పాత్ర పోషించాలని




లక్ష్యంగా పెట్టుకుందని ఐఐటీ హైదరాబాద్‌లోని ప్రముఖ టెలికమ్యూనికేషన్ పరిశోధకుడు ప్రొఫెసర్ కిరణ్ కుచి అన్నారు. 2030 నాటికి 6జి టెక్నాలజీ అందుబాటులోకి వస్తుందని కిరణ్ కుచి అన్నారు.6జి టెక్నాలజీ ప్రస్తుత 5జి కంటే వేగంగా ఉండటమే కాకుండా,ఈ కొత్త టెక్నాలజీ ఆకాశం,గ్రామాలు, నగరాలు,సముద్రాలు,భూమిపై ఉన్న ప్రతిచోటా ప్రజలకు హై-స్పీడ్ కనెక్టివిటీతో ప్రయోజనం చేకూరుస్తుందని ప్రొఫెసర్ కుచి తెలిపారు.ప్రతి దశాబ్దంలో, కొత్తతరం మొబైల్ టెక్నాలజీని ప్రపంచానికి పరిచయం చేస్తారని ట్రిబుల్ ఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ కిరణ్ కుచి చెప్పారు.5జి టెక్నాలజీని 2010-2020 మధ్య అభివృద్ధి చేశారు.దాని దేశవ్యాప్తంగా విస్తరణ 2022లో ప్రారంభమైంది.6జి ప్రోటోటైప్‌ల అభివృద్ధి 2021లో ప్రారంభమైంది. దాని అమలు 2030 నాటికి అంచనా వేస్తున్నట్లు ప్రొఫెసర్ కుచి వెల్లడించారు.ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ 6జి టెక్నాలజీ కోసం తక్కువ-శక్తి వ్యవస్థ చిప్‌ను రూపొందించింది.ప్రస్తుతం, ట్రిబుల్ ఐటీ హైదరాబాద్ 6జి ఏ ఐ అధిక-పనితీరు గల చిప్‌ను అభివృద్ధి చేయడంపై పని చేస్తోంది. 2030 లో ప్రపంచం 6జి ని స్వీకరించడం ప్రారంభించినప్పుడు, భారతదేశం కూడా దాని స్వంత సాంకేతికతలు,ఉత్పత్తులు, పర్యావరణ వ్యవస్థ ద్వారా వికసిత్ భారత్-2047 దార్శనికతకు దగ్గరగా వెళ్లడానికి ప్రయత్నిస్తుంది.

## తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన

**-భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అమరుల త్యాగాలను స్మరించుకున్నారు తదనంతరం భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు జీవీకే మనోహర్ ఆధ్వర్యంలో మేఘ రక్తదాన శిబిరాన్ని కొత్తగూడెం ప్రభుత్వ హాస్పటల్ నందు నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, భారత ప్రధాని 140 కోట్ల భారతీయులకు రక్షణ కవచం ఎల్లవేళలా ఈ దేశ బావి భవిష్యత్తు గల యువకుల గురించి,మహిళల గురించి, ఈ దేశ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న ప్రజలందరి గురించి ప్రపంచం మెచ్చిన నాయకుడు శ్రీ నరేంద్ర మోడీ గారు అని వారు ఇంకా అనేక సంవత్సరాలు ఆరోగ్యంగా ఉంటూ ఈ దేశానికి సేవలందించాలని అన్నారు మాజీ జిల్లా



అధ్యక్షుడు జీవీకే మనోహర్ రావు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తున్నది అంటే అది కేవలం నరేంద్ర మోడీ పరిపాలన దక్షతను చూసే ఈ ప్రజలకు నమ్మకాన్ని కలిగిస్తూ ప్రపంచంలోనే అగ్ర నాయకుడిగా ఉంటూ ఈ దేశాన్ని సురక్షితంగా కాపాడే సైనికుడు ప్రధాని నరేంద్ర మోడీ అంటూ కొనియాడారు ఒక వ్యక్తి శక్తిగా ఎదగడం ఎలా ఉంటుంది అన్నది నరేంద్ర మోడీ జీవితం ఆదర్శమని ఈ విధంగా భారత దేశ యువత అకుంఠిత దీక్షతో వారు అనుకున్నా లక్ష్యాలను



నెరవేర్చాలంటే శ్రీ నరేంద్ర మోడీ 75 సంవత్సరాల జీవిత కాలం ఒక ఉదాహరణ అని యువకులను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్,చుంచుపల్లి మండల అధ్యక్షుడు బలగం శ్రీధర్, నియోజకవర్గ కన్వీనర్ నరేంద్రబాబు,జిల్లా నాయకులు యమునూరి శివ క్రిష్ణ,జల్లారపు శ్రీనివాస్,మహిళా నాయకురాలు భూక్యా పూర్ణ, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎండి సలీం, కొత్తగూడెం పట్టణ కన్వీనర్ ద్వారా రమేష్, కో కన్వీనర్ కనకం నవీన్, బానోత్ రాంబాబు నాయక్, యువ మోర్చా సిహెచ్ నరేష్,మహిళా మోర్చా మాదాసు పద్మ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# సహకార సంఘం కార్యాలయంలో జెండా వందన కార్యక్రమం

వాంకిడి, సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక):-

ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో బుధవారం సింగల్ విండో చైర్మన్ పెంటయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ... 1947 ఆగస్టు 15న బ్రిటిష్ వారి పాలన అంతమై భారతదేశమంతటా స్వాతంత్ర్య సంబరాలు జరుపుకున్నారు. కానీ దేశం నడి బొడ్డున ఉన్న హైదరాబాద్ సంస్థాన ప్రజలకు ఆ అదృష్టం లేకుండా పోయింది. అప్పటి వరకూ బ్రిటిష్ వారికి సామంతుడిగా ఉన్న హైదరాబాద్ నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ తాను కూడా స్వతంత్రుడిని అయ్యానని ప్రకటించాడు. ఆనాటి హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ, మరాఠ్వాడా, కర్ణాటక ప్రాంతాల్లో ఇంకా ఫ్యూడల్ పాలన కొనసాగుతోంది. ఒకవైపు దేశ్ముఖ్, జాగీర్దార్, దొరల వెట్టి చాకిరిలో



గ్రామీణ ప్రజానీకం మగ్గిపోతుండగా మరోవైపు నిజాం అండతో రజాకార్లు చెలరేగిపోయారు. సెప్టెంబరు 13న భారత సైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించింది. దీనికి "పోలీస్ యాక్షన్" అనే పేరు పెట్టారు. ఆ తర్వాత సెప్టెంబర్ 17న నిజాం నవాబు లొంగుబాటు ప్రకటన చేశారు. ఈ విధంగా హైదరాబాద్ వాసులకు స్వాతంత్ర్యం వచ్చింది. అందుకే సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటించారు. అనంతరం ఎంపీడీవో ఖాజా అజీజుద్దీన్ ను సింగల్ విండో చైర్మన్ కార్యాలయంలో



వాంకిడి ఎంపిడిఓ గా బాధ్యతలు స్వీకరించిన నూతన ఎంపీడీవో ఖాజ అజీజుద్దీన్ ను శాలువాతో సన్మానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణ మాజీ సింగల్ విండో చైర్మన్ దాదాజీ పట్టణ, యూత్ అధ్యక్షులు మండోకర్ అనిల్ దుర్గం ప్రశాంత్ ఓ బి సి సెల్ అధ్యక్షులు జాబోరే గణేష్ ,పెంటు ఖోబ్రగడే విలాస్ రమేష్ పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించేందుకు స్వస్తినారి స్వసక్తి పరివార్ అభియాన్ అమలు







-మంత్రి సీతక్క.

ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక క్యాంపుల నిర్వహణ. స్వస్తినారి స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క. మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించేందుకు స్వస్తినారి స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం అమలు చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుదవారం ప్రధాన ఆసుపత్రి ఆవరణంలో స్వస్తినారి స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి ల తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబము, గ్రామము రాష్ట్రము, దేశం సౌభాగ్యంగా ఉంటుందని, నిపుణుల వైద్య బృందాలతో గ్రామాలలోకి వస్తున్న ఉచిత వైద్య శిబిరాలలో మహిళలు వైద్య పరీక్షలు చేయించుకోవాలని , వైద్య పరీక్షలతో పాటు అవగాహన కార్యక్రమాలు కూడా చేపట్టాలని అధికారులను సూచించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్లోబలైజేషన్లో అలవాట్లలో మార్పుల వల్ల మనుషుల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుందని దీనిని నివారించడానికి పోషకాహార ప్రాముఖ్యతను ప్రజలలోకి తీసుకుపోవాలని వైద్య సిబ్బందిని కోరారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ నిపుణులైన డాక్టర్లతో ప్రతి మండలంలో ఐదు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని దానితోపాటు అన్ని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్లలో వైద్య శిబిరాలను ఈ నెల 17వ తారీఖు నుండి అక్టోబర్ రెండవ తారీకు వరకు జిల్లా మొత్తం 65 క్యాంపు లతో స్వస్తినారి స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ముందస్తుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులను సిబ్బందికి అవగాహన కల్పించామని తెలిపారు. ఈ వైద్య శిబిరాలలో గుండెపోటు, మధుమేహము, థైరాయిడ్, దీర్ఘకాలిక కిడ్నీ సంబంధిత వ్యాధులు కంటి చర్మ సమస్యలు, గర్భిణీ స్త్రీల సమస్యలు వ్యాధి నిరోధక టీకాలు, రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వస్తినారి స్వశక్తి పరివార అభియాన్ ఉచిత వైద్య శిబిరాలకు గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి నుండి నిపుణులైన గైనకాలజిస్ట్ సైక్రియాసిస్ట్ ఈ ఎన్ టి జనరల్ మెడిసిన్ డెర్మటాలజిస్ట్ డెంటల్ వైద్య నిపుణులను పంపిస్తున్నామని వైద్య ఆరోగ్య శిబిరాలలో వైద్య పరీక్షలతో పాటు ఎవరైతే మహిళలకు శస్త్ర చికిత్సలు పడతాయో, వారిని రెఫర్ చేసి ప్రధాని ఆసుపత్రి ములుగు లో శస్త్ర చికిత్సలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణ కుమారి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ జగదీశ్వర్, ప్రధాన ఆసుపత్రి వైద్య నిపుణులు, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రణధీర్ డెమో సంపత్, డాక్టర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయినిగూడెం వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ కాలేజ్ విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

# శేషగిరి నగర్ గ్రామపంచాయతీలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా, జాతీయ జెండా ఎగరవేసిన

-గ్రామ పంచాయతీ సెక్రెటరీ. సంజీవని మరియు. గ్రామ పెద్దలు. కొప్పుల రమేష్. కరిచే రత్నకుమారి

కొత్తగూడెం ఆర్సి సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని. శేషగిరి నగర్ గ్రామపంచాయతీలో. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా. జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ. భారత స్వాతంత్ర్య సమరంలో తెలంగాణ పోరాటం ఒక ప్రత్యేక చరిత్రను సొంతం చేసుకుంది. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల అణచివేతకు వ్యతిరేకంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సహా అనేక ప్రాంతాల్లో అమర వీరులు తమ ప్రాణాలను అర్పించారు. వారి త్యాగ ఫలితంగా తెలంగాణ ప్రజలు ప్రజాస్వామ్య ఫలాలను



అనుభవిస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకుంటోంది. ఈ యొక్క కార్యక్రమంలో. సిపిఐ మహిళా సమ్మెకు



అధ్యక్షురాలు. కరిసే రత్నకుమారి. కుంటి పుష్ప. మేడికొండ ప్రసాద్. మేడికొండ కమలాకుమారి. మల్టీ పర్పస్ వర్కర్స్. రామ్ కోటి. మల్లికార్జున్. రేణిగుంట్ల లక్ష్మి. చొప్పరి లచ్చమ్మ, కడియాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఐ డి ఓ సి నిర్మాణ పనులల్లో వేగం పెంచాలి







-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు)సెప్టెంబర్17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్::

ఐడిఓసి నిర్మాణ పనులల్లో వేగం పెంచి త్వరితగతిన పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. బుదవారం జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల ప్రక్కన నూతనంగా నిర్మిస్తున్న సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయం (కలెక్టరేట్ కాంప్లెక్స్) నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతన కలెక్టరేట్ భవనం ను కలియ తిరుగుతూ స్టేట్ బోర్డు ఛాంబర్, కలెక్టర్ ఛాంబర్, సమావేశ మందిరం, వీడియో కాన్ఫరెన్స్ హాలు, ఇతర శాఖల అధికారులకు కేటాయించే గదులను పరిశీలించారు. ఈ ఈ ఆర్ అండ్ బి కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యత లోపించకుండా గ్రానైట్, ఎలక్ట్రిషన్, ప్లంబింగ్ మ్యాన్ పవర్ ను పెంచి త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు. ఎంట్రన్స్ వద్ద రెడ్ సెల్ తో రోలింగ్ చేయించి సుందరీకరణ పనులు చేయాలని చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అఈ కార్యక్రమంలో ఈ ఈ ఆర్ అండ్ బి శ్యామ్ సింగ్ సంబంధిత శాఖ అధికారులు, గుత్తేదారులు, తదితరులు పాల్గొన్నారు.

## కంటి సంరక్షణ కోసం అవగాహన ఒప్పందం

పటాన్చెరు నియోజకవర్గంలో సెప్టెంబర్ 17 తెలంగాణ పత్రిక




గీతం కమ్యూనిటీకి నాణ్యమైన కంటి సంరక్షణను అందించేందుకు, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాదులోని విన్ విజన్ ఐ హాస్పిటల్తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందం ప్రకారం, గీతం మరియు హైదరాబాదు ఉద్యోగులకు ఉచిత కంటి పరీక్షలు, కంటి రోగాల పరీక్షలు, శస్త్రచికిత్సలు, కళ్లద్దాలు మరియు ఇతర చికిత్సలపై ప్రత్యేక తగ్గింపు ఇవ్వబడుతుంది. అంతేకాక, కంటి ఆరోగ్య అవగాహనపై వైద్యులు దృష్టి పెట్టి, గీతం ప్రాంగణంలో స్క్రీనింగ్ శిబిరాలు, కంటి ఒత్తిడి, కంటి సంరక్షణ మరియు మెరుగైన దృష్టి గురించి చర్చాగోష్ఠులు, కార్యశాలలు నిర్వహిస్తారు. ఒప్పందాన్ని గీతం ఆతిథ్య విభాగం, క్యాంపస్ జీవన విభాగం డైరెక్టర్ అంబికా ఫిలిప్, మానవ వనరుల విభాగం ప్రతినిధులు, ఆకడెమిక్స్ విభాగం అధికారులు అందుకున్నారు. వైద్యుల తరపున డాక్టర్ కిన్నెర నిమ్మగడ్డ ప్రాతినిధ్యం వహించారు.

## రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పాల్వంచ సోసైటీ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ చేసిన

-సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు



కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా,పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలి ఎదుట,సొసైటీ అధ్యక్షులు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జాతీయపతాక ఆవిష్కరణలి చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు బుడగం రామ్మోహనరావు, కనగాల నారాయణరావు,చౌగాని పాపారావు,మైనేని వెంకటేశ్వరరావు,భూక్య కిషన్ సొసైటీ సీఈఓ జీ లక్ష్మీనారాయణ, లక్ష్మి,శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని నరేంద్రమోడీ 75వ జన్మదినోత్సవ వేడుకలు

-కొత్తగూడ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు యాదగిరి మురళి ఆధ్వర్యంలో



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 17. (తెలంగాణ పత్రికా ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75వ, జన్మదిన వేడుకలను, కొత్తగూడెం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు యాదగిరి మురళి, బిజెపి పార్టీ కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలందరు కలిసి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు. తధానంతరం మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు యాదగిరి మురళి మాట్లాడుతూ..నరేంద్ర మోడీ దేశం కోసం చేసే సేవలు, అభివృద్ధి కోసం తీసుకునే నిర్ణయాలు మన అందరికీ స్ఫూర్తి కలిగిస్తాయని, ఆయన నాయకత్వం వలన భారత్ ప్రపంచంలో గౌరవనీయ స్థానం సంపాదించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు బోనాల ప్రవీణ్ చారి, వజ్జా రవి, జిల్లా కౌన్సిల్ మెంబర్ వాసం సారయ్య, గుగులోతు స్వామి నాయక్, గంగాపురం భిక్షపతి, కొట్టే శ్రీనివాస్, ఇద్దం నర్సయ్య, రప్లా నాయక్, పీన్నింటి రవీందర్, అనిల్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట సెప్టెంబర్ 17 తెలంగాణ పత్రిక



నర్సంపేట నియోజకవర్గంలోని దుగ్గొండి,చెన్నారావుపేటపేట మండలాల్లోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. దుగ్గొండి మండలంలోని తొగ్గరాయి,మందపల్లి,మధిర, అడవిరంగాపురం గ్రామాల్లో దళిత వాడల్లో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం చెన్నారావుపేట మండలం లింగాపురం,ఉప్పరపల్లి, కోనాపురం,అక్కలచేడ, బోజేరువు,లింగగిరి, అమీనాబాద్ గ్రామాల్లోని దళిత వాడల్లో సీసీ రోడ్డు,డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళిత వాడల్లో సీసీ రోడ్లు,డ్రైనేజీల నిర్మాణం కొరకు 14 కోట్ల 50 లక్షలు నర్సంపేట నియోజకవర్గానికి మంజూరు చేయించడం జరిగిందని,ఈ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని మిగతా మండలాల్లో కూడా త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

## విధి ఆడిన వింత నాటకం లో భర్త కు పక్షవాతం,బిడ్డ వికలాంగురాలు,



మందమర్రి టౌన్ సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక)

మందమర్రి పట్టణం శ్రీపతి నగర్ ప్రాంతం లో ఒక అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న వడ్లూరి శంకర్ గత కొంత కాలంగా పక్షవాతం తో మంచానికే పరిమితం కాగా,వారి కుమార్తె వికలాంగురాలు మరియు ఒక చిన్న బాబు ఉన్న కుటుంబాన్ని కూలి పని చేసుకుంటా కుటుంబాన్ని సాకుతున్నది. వారి దయనీయ పరిస్థితి చూసి చలించి అమ్మ ఆదర్శం యూత్ సంస్థ వ్యవస్థాపకులు బండారి రవికుమార్ వారి ఇంటికి వెళ్లి వారికీ 50కిలోల బియ్యం, 3నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు మరియు నోట్ బుక్స్, పెన్నులు,పెన్సిల్లు విద్యాసామాగ్రి అందించడం జరిగింది, ఈ కార్యక్రమం లో మంటిసోరి స్కూల్ హెచ్ఎం, పోలు శ్రీనివాస్, అమ్మ ఆదర్శం యూత్ జిల్లా ఉపాధ్యక్షులు మంతెన సుమన్,సెక్రటరీ సాతిని సంజీవ్, లింగంపల్లి శ్రీధర్,మోరే సదానందం,బోర్లకుంట వేణు,బాలాజీ, ప్రశాంత్, ధనుంజయ,టీంకు,భువన్ లు పాలుగోన్నారు ఈ గొప్ప కార్యక్రమానికి సాయం అందించిన వసర్ల పూడి రమేష్ ఖమ్మం,కి మరియు రాపల్లి రాజన్న,కి ధన్యవాదములు తెలపడం జరిగింది.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



మందమర్రి టౌన్ సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు మందమర్రి పట్టణంలోని సంజయ్ గాంధీ,విగ్రహం వద్ద జాతీయ జెండా ఎగురవేసి, తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు నివాళులు అర్పించిన మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు

## యూరియా కోసం భారీగా తరలివస్తున్న రైతులు



జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్17(తెలంగాణ పత్రిక)

జన్నారం మండలంలోని వివిధ గ్రామాల రైతులు యూరియా బస్తాల కోసం భారీగా తరలివస్తున్నారు.మండలంలోని రైతుల కోసం ప్రభుత్వం 36 టన్నుల యూరియా బస్తాలను పంపించింది. వాటిని రైతులకు అందజేస్తున్నారు. బుధవారం జన్నారంలోని తిమ్మాపూర్, కలమడుగు రైతు వేదికల వద్దకు రైతులు భారీగా తరలివచ్చారు. రైతు వేదికల వద్దకు వచ్చే రైతుల సంఖ్య ఎక్కువగా ఉండటం, వచ్చిన యూరియా బస్తాలు తక్కువగా ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా యూరియా బస్తాలను అందించాలని మండల రైతులు కోరారు.

## అక్రమ ఇసుక వ్యవహారంలో తహసిల్దార్ ఎదుట పలువురు వ్యక్తుల బైండోవర్

కథలాపూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17



అక్రమ ఇసుక విషయంలో ఇరువురు నాయకుల మధ్య దాడులకు సంబంధించిన ఘటన తండ్రియాల గ్రామంలో చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం తండ్రియాల గ్రామంలో ని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో నిల్వ ఉంచిన ఇసుక డంపు విషయంలో గ్రామ మాజీ సర్పంచ్ గడిల గంగ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉరుమళ్ళ చారి అనే ఇద్దరు వ్యక్తుల మధ్య మంగళవారం రాత్రి నెలకొన్న ఘటన గ్రామంలో తీవ్ర దుమారం నెలకొంది కాగా బుధవారం ఆ ఇరు వర్గాల వ్యక్తులు స్థానిక కథలాపూర్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఒకరినొకరు మరోసారి దాడి చేసుకోగా ఆ ఇద్దరిని ఎస్సై నవీన్ కుమార్ తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు సమాచారం

# మహిళ ఆరోగ్యంతోనే దేశ అభివృద్ధి

-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17:



మహిళ ఆరోగ్యంగా ఉంటేనే తన కుటుంబం తద్వారా దేశం అభివృద్ధి చెందుతాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. "స్వస్త్ నారి- స్వశక్త్ పరివార్ అభియాన్", 8వ జాతీయ పోషణ మాసం కార్యక్రమాలను దేశంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోనూ ఈ వర్చువల్ ప్రారంభోత్సవం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ద్వారా బుధవారం నుండి వచ్చే నెల రెండు వరకు అన్ని జనరల్ ఆసుపత్రుల్లో క్యాంపులు నిర్వహించి మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు చేయనున్నారు. ప్రారంభ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మహిళ తన ఆరోగ్యం పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మహిళ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో జిల్లాలో " ఆరోగ్య మహిళ" కార్యక్రమాన్ని రెండేళ్ల క్రితమే ప్రారంభించి విజయవంతంగా నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా 13 సంవత్సరాలు దాటిన బాలికలు మొదలుకొని మహిళలందరికీ 50 రకాల 50వేల రూపాయలు ఖరీదు చేసే ఉచిత వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికీ జిల్లాలో 85 శాతం మందికి పరీక్షలు పూర్తయ్యాయని అన్నారు. ఈ పరీక్షల ద్వారా క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధులను ముందే గుర్తించి నయం చేసే అవకాశం ఉంటుందని అన్నారు. మహిళలను చైతన్యం చేసే శుక్రవారం సభ ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నామని తెలిపారు. గర్భిణీలకు ఏఎంసీ పరీక్షలు, టీఫా స్కానింగ్ వంటి విషయాల పట్ల అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. జిల్లాలో పోషణ మాసం కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. బరువు తక్కువగా ఉన్న చిన్నారులను ప్రభుత్వ ఆసుపత్రిలోని ఎన్ఆర్ సి సెంటర్ కు తీసుకొచ్చి ఒకసారి పరీక్ష చేయించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది రోగులకు ఎల్లవేళలా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. గర్భిణీలకు వైద్య పరీక్షల గురించి తెలిపే ఎన్సీపీ కార్డులను అందజేశారు. అనంతరం క్రిటికల్ కేర్ విభాగంలోని ఐసియు వార్డులను సందర్శించారు. ఇక్కడ రోగులకు అందుతున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని సదరం క్యాంప్ ను పరిశీలించారు. సదరం సర్టిఫికెట్ల జారీ పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో గోగుల అటెండర్ ల కోసం నిర్మిస్తున్న నూతన షెడ్ ను, క్యాంటీన్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జి జి హెచ్ సూపరింటెండెంట్ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాహన రూపకల్పన, తయారీపై మూడు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమం విజయవంతం

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 17 తెలంగాణ పత్రిక



గీతం సాంకేతిక విద్యా సంస్థ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 15 నుండి 17 వరకు వాహనాల రూపకల్పన మరియు తయారీపై ఆధునిక సాంకేతికతపై మూడు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. హైదరాబాదులోని రూపకల్పన పరిశోధన కేంద్రం నుండి శిక్షకుడు అజయ్ కుమార్ రెడ్డి ప్రధాన వక్తగా పాల్గొని, అధ్యాపకులకు అసెంబ్లీ పరిమితులు, సిమ్యులేషన్, రూపకల్పన ఆప్టిమైజేషన్, త్రిమితీయ ముద్రణ, కదిలే చిత్రాలు మరియు ప్రతిబింబన, పత్రాల నిర్వహణ, ఉపరితల నమూనా రూపకల్పన వంటి విస్తృతమైన సాంకేతిక అంశాలను అవగాహన కల్పించారు. ప్రతి సవిక్షణా సమావేశం ప్రశ్నోత్తరాల ద్వారా ఆకర్షణీయంగా ముగిసింది. అధ్యాపకులు వ్యక్తిగత సందేహాలను పరిష్కరించి, సాంకేతిక పనితీరు ఆచరణలో అనుసరించడం ద్వారా నైపుణ్యాలను మరింత పెంపొందించారు. గీతం సాంకేతిక విద్యా సంస్థ డైరెక్టర్, కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి పర్యవేక్షణలో సీనియర్ అధ్యాపకుడు ప్రొఫెసర్ పున్నా ఈశ్వరయ్య కార్యక్రమాన్ని సమన్వయించారు. ముగింపు సందర్భంగా, అధ్యాపకులకు ధన్యవాదాలు తెలియజేసి, విజయవంతంగా కార్యక్రమాన్ని పూర్తిచేసిన వారికి ధృవీకరణ పత్రాలు అందజేశారు.

## ప్రజా పరిపాలన దినోత్సవం ఈరోజు బోధన్ మండలంలోని. ఎమ్మార్వో కార్యాలయ ఆవరణలో తాసిల్దార్ విట్టల్ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు

తెలంగాణ పత్రిక బోధన్ సెప్టెంబర్ 17.





ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని బోధన్ తాసిల్దార్ విట్టల్ గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి జెండా పతాకావిష్కరణ ఎగరవేయడం జరిగింది కార్యాలయ సిబ్బందితో కలిసి ప్రజా పరిపాలన దినోత్సవం. జరుపుకున్నారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహా ఎమ్మార్వో విట్టల్ మాట్లాడుతూ అధికారులకు ప్రజాప్రతినిధులకు పౌరులకు విద్యార్థులకు ఈ ప్రజా పరిపాలన దినోత్సవం అనే కార్యక్రమం ప్రభుత్వం నిర్వహించింది కాబట్టి ఇట్టి కార్యక్రమంకు రెవెన్యూ శాఖ సిబ్బంది మరియు పోలీస్ శాఖ సిబ్బంది మీడియా మిత్రులు పాల్గొని ఈకార్యక్రమాన్ని చాలా ఘనంగా నిర్వహించారు.

## ఎగ్జిబిషన్ సంబంధించిన ఎమర్జెన్సీ ఎగ్జిట్( ఫైర్) ఏర్పాటు చేయాలి

-జాయింట్వీల్ మరియు కొలంబస్ ఎటువంటి ప్రమాదవశాత్తు గాయపడిన లేదా ప్రాణనష్టలాటివి సంభవిస్తే దానికి సంబంధించి ఇన్సూరెన్స్ క్లైమ్ ఏర్పాటు చేయాలి,

-బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని. శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాల నందు, ఎగ్జిబిషన్ సంబంధించిన ఎమర్జెన్సీ ఎగ్జిట్ ( ఫైర్) ఏర్పాటు చేయాలని, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,ప్రమాదవశక్తి యమున జరిగిన గాని,పూర్తి బాధ్యత యాజమాన్యం భరించాలని మరియు ఎంట్రీ టికెట్ 50/రూపాయలు మించరాదు, జూదముకు సంబంధించిన ఆటలను నిర్వహించకూడదు, కాలేజీ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, లక్ష్మీదేవిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది, ఈ ఒక్క కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్చులు కోరేం చంద్రశేఖర్, తాడూరి రజాక్, ఉబెర్,మైనార్టీ అధ్యక్షులు ఇగ్బాల్, మాజీ వార్డు సభ్యులు బానోత్ శ్రీకాంత్ నాయక్, పొదిలి వెంకటాచలం, ఎర్రబడి శ్రీను,మరియు సురేష్, శీను, నరేందర్, కోటా రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి లో ఘనంగా విశ్వకర్మ జయంతి

మందమర్రి టౌన్ సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక)



మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణం వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఘనంగా బుధవారం రోజున విశ్వకర్మ జయంతిని ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ. కులమత బేధాలు లేకుండా ప్రతి ఒక్కరూ జరుపుకునే పండగ విశ్వకర్మ జయంతి.పురాణాల ప్రకారం, విశ్వకర్మ పుట్టిన రోజునే 'విశ్వకర్మ జయంతి'గా జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీన దేవ శిల్పి విశ్వకర్మ జన్మించిన రోజు కాబట్టి ఈ పవిత్రమైన రోజున ప్రత్యేక పూజలు చేస్తారు. ఇదే రోజున కన్య సంక్రాంతి కూడా వస్తుంది. విశ్వకర్మ పూజతో పాటు సూర్య భగవానుడికి ప్రత్యేక పూజలు చేయడం వల్ల శుభ ఫలితాలు వస్తాయని చాలా మంది నమ్ముతారు. విశ్వ కర్మ సూర్యుని కిరణాల కు రూపం ఇచ్చాడని, అందుకే ఆయనను పౌరాణిక కాలపు ఇంజనీర్ అని కూడా అంటారు. ఈ సందర్భంగా విశ్వకర్మ ఎవరు, తన జయంతి రోజునే ఎందుకు ఆరాధించాలి.విశ్వకర్మ విశిష్టత, ప్రాముఖ్యత గురించి పూర్తి విశేషాలను ఇప్పుడు తెలుసుకుందాం.విశ్వకర్మ పుట్టుక గురించి అనేక గ్రంథాలలో భిన్నాభిప్రాయాలు చాలా ఉన్నాయి. ఒక గ్రంథం ప్రకారం, బ్రహ్మ కుమారుడు ధర్ముడు, ధర్మ కుమారుడు వాస్తు దేవుడు. విశ్వకర్మ వాస్తు దేవ కుమారుడు. స్కంద పురాణం ప్రకారం,మరోవైపు మహాభారతంలో కూడా విశ్వకర్మ ప్రస్తావన ఉంది. వరాహ పురాణం ప్రకారం, బ్రహ్మదేవుడు విశ్వకర్మను భూలోకానికి వెళ్ళమని ఆదేశించాడు అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆకునూరి లక్ష్మినారాయణ,రేవెల్లి రాజయ్య,పుసాల శ్రీనివాస్,ముత్తోజు రాజు,సిరికొండ డింగరాచారి,కటుకోజ్వల వేణు,గొల్లపెల్లి బ్రహ్మాచారి,వలబోజు రాజవీరు,వలబోజు బ్రహ్మాచారి,వలబోజు కిషోర్,మొగులోజు సాయి,పుసాల రాజేందర్, ఎర్రోజు శ్రీనివాస్,హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# విమోచన కాదు విలీనం కాదు ముమ్మాటికీ విద్రోహమే

-తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో పోరాడుదాం!

-సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కొమరం,సత్యనారాయణ

-జిల్లా సహాయ కార్యదర్శి క0దగట్ల సురేందర్

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బస్టాండ్ సెంటర్,సెప్టెంబర్ 17న విద్రోహ దినాన్ని పాటిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం బస్టాండ్ సెంటర్ లో ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు వీరమల్ల ఉమ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కొమరం సత్యనారాయణ,జిల్లా సహాయ కార్యదర్శి కందగట్ల సురేందర్ లు హాజరై మాట్లాడుతూ నైజాంకు వ్యతిరేక సాయుధ పోరాటం,బ్రిటిష్ పాలనలోనే భారత దేశంలో 500 పైగా ఫ్యూడల్ సంస్థానాలు కొనసాగుతున్నాయి. అందులో ఒకటి నిజాం పాలకుడుగా హైదరాబాద్ సంస్థానం ఉన్నది. నిజాం నిరంకుశత్వానికి ఫ్యూడల్ దోపిడీకి వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో 1946 నుండి 1951 వరకు తెలంగాణ సాయుధ పోరాటం కొనసాగింది.దోపిడికి అణచివేతకు వివక్షతకు గురి అవుతున్న శ్రామిక ప్రజలు దున్నేవానికి భూమి నినాదంగా భూమి భుక్తి విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో గొప్ప పోరాట ఐక్యత ప్రదర్శించినారు.తెలంగాణ నిరంకుశ ఫ్యూడల్ పాలకుడైన నైజాముకు వ్యతిరేకంగా , నిజాంకు దళారిలైన హిందూ అగ్ర కుల భూస్వాముల అధిపత్యాన్ని కూల్చివేస్తూ తెలంగాణ రైతాంగం 3000 గ్రామ రాజ్యాలు స్థాపించినారు.10 లక్షల ఎకరాల భూములను భూస్వాముల నుండి ప్రజలు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఉద్యమంలో 3 వేల మంది కమ్యునిస్ట్ యోధులు అమరులు అయినారు.తెలంగాణ సాయుధ పోరాటం ఒక కులానికో ఒక మతానికో వ్యతిరేకమైన పోరాటం కాదు. అన్ని కులాల్లోని అన్ని మతాల్లోని పీడిత ప్రజలు ఐక్యంగా భూస్వామ్య వర్గానికి వ్యతిరేకంగా భూస్వామ్య ప్రభువైన నైజాంకు వ్యతిరేకంగా ఒక్కటైన వర్గ పోరాట తిరుగుబాటు.విలీనం అంటే నైజాంతో రాజీ బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో భారత బూర్జువా వర్గం రాజీ ఒప్పందాలతో 1947 ఆగస్టు 15 స్వాతంత్రం ప్రకటించబడింది.నెహ్రూ పటేల్ నాయకత్వంలోని కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం ఇండియాలో విలీనం కాకుండా ప్రత్యేక రాజ్యంగానే కొనసాగుతామంటున్న నిజాం రాజ్యంపై సెప్టెంబర్ 13 నుండి 17 వరకు ఆపరేషన్ పోలో పేరుతో సైనిక దాడిని నిర్వహించింది. ఇదే కాలం నాటికి తెలంగాణ సాయుధ పోరాటం ఉవ్వెత్తున కొనసాగుతూ నైజామును చుట్టుముట్టి నిజాం సైనికులైన రజాకార్లను దెబ్బతీస్తూ పెద్ద ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్న పరిస్థితి కొనసాగుతున్నది. ప్రజా తెలంగాణ విముక్తి చేరువలో ఉన్నది. నిజాం కొనసాగిస్తున్న అణచివేత పై సుదీర్ఘకాలం మౌనంగా ఉన్న కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం అకస్మాత్తుగా నాటకీయంగా హైదరాబాద్ పై కొనసాగించిన మిలటరీ దాడి కుట్రపూరితమైంది. కేంద్ర ప్రభుత్వం నిజాం రాజుతో కుమ్మక్కుతో కూడిన నాటకీయమైన దాడి మాత్రమేనని నిజాముకు ఇచ్చిన బిరుదులు, భరణాలు,ఇతర మద్దతు తెలియజేస్తున్నవి. పటేల్ యూనియన్ సైన్యాలు భూస్వామ్య వర్గానికి వ్యతిరేకంగా పోరాడుతున్న కమ్యూనిస్టు ప్రజలను గెరిల్లాలను చంపడం, అణచివేయడం ద్వారా వీరి




కుమ్మక్కు బహిర్గతమైంది. దున్నేవానికి భూమి కోసం పోరాడుతున్న ఉద్యమాన్ని అణిచివేసి భూస్వాముల భూముల రక్షణ కొనసాగించిన పటేల్ ,నెహ్రూ నాయకత్వంలోని కాంగ్రెస్ విధానాలు దున్నేవానికి భూమి కోసం విముక్తి కోసం పోరాడిన ప్రజలకు వ్యతిరేకమైనవి. నైజాం రాజ్యంలోని కరుడు గట్టిన భూస్వామ్య అధికారం నుండి బూర్జువా నాయకత్వం లోని భూస్వామ్య పెట్టుబడి దారీ వర్గాలకే అధికారం చట్టబద్ధం చేయడమే తెలంగాణ విలీన ప్రక్రియ.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని రక్తపుటేరుల్లో ముంచి భారత పాలకవర్గాలు తెలంగాణను విలీనం చేసుకున్నారు.విలీనం అంటే భూస్వాములు పెట్టుబడిదారులు కుమ్మక్కుగా మారింది.తెలంగాణా లక్షలాది ప్రజల పై పటేల్ సైన్యం జరిపిన మారణకాండను కీర్తించే బూర్జువా భూస్వామ్య వర్గాల ద్రోహాన్ని విలీన దినము అని కీర్తించడంగా మారిపోయింది. ప్రజలపై ఊచకోతే విమోచన దినమా,భూస్వామ్య వర్గాలకు బ్రిటిష్ వలస వాదులందరికి ఆర్ఎస్ఎస్( బిజెపి) పూర్తిగా నమ్మకమైన బానిస గిరి చేసింది. వివిధ మతాలకు చెందినభూస్వాములకు సామ్రాజ్యవాదులకు తమ సేవలు అందించడంలో బిజెపికి మతం అడ్డు రాలేదు.కానీ విచిత్రంగా బిజెపి పటేల్ సైన్యాలు నిజాంతో జరిగిన కుమ్మక్కును ముస్లిం విమోచనగా పేర్కొంటారు. నిరంకుశ నైజాంకు బలమైన మద్దతుదారులు జమీందారులు జాగిర్దారులైన విసునూరు రామచంద్రారెడ్డి లాంటి హిందూ మతములోని అగ్రకుల భూస్వాములే . ముస్లిం హిందూ పాలకుల ఐక్య దోపిడీకి మత అడ్డంకులు ఏమీ లేవు. వారు దోపిడీ చేయడానికి హిందూ ముస్లిం వివక్షత ఏమి లేదు. ఈ ప్రజా ఉద్యమంలో కులమత విభేదాలు లేని ఐక్య పోరాటం కొనసాగి దొడ్డి కొమరయ్య, బందగి, షోయబుల్లఖాన్, ఐలమ్మఆరుట్ల రామచంద్రారెడ్డి భీమ్ రెడ్డి నరసింహారెడ్డి బందగి లాంటి వివిధ కులాల వివిధ మతాల ప్రజలు వీరులు అమరులైనారు. కులమత బేధాలు లేని గొప్ప వర్గ పోరాటంపై ముస్లిం విమోచన పోరాటం అని ప్రచారం చేయడం కుట్ర కాదా? ఆనాటి పాలకులు ముస్లిం హిందూ భూస్వాములుగా దానికి వ్యతిరేకంగా పోరాడిన ప్రజలు హిందూ ముస్లిం ప్రజలు అయితే బిజెపికి మత విమోచనము ఎలా అవుతుంది? చరిత్రను వక్రీకరించి కృత్రిమమైన కట్టు కథలు అల్లడం బిజెపి మత ఉన్మాదంతో కూడుకున్న సంకుచితమైన రాజకీయాలు కావా? సాయుధ పోరాట విరమణ అనంతర దేశ పరిస్థితి గడిచిన 78 యేండ్లలో ప్రపంచంలో దేశంలో, తెలంగాణలో అనేక ముఖ్యమైన మార్పులు జరిగినవి. 1947 ఆగస్టు స్వాతంత్ర అనంతరం భారత బూర్జువా రాజకీయ వ్యవస్థ పరిపాలన ప్రారంభమైంది. చట్టసభలు కోర్టులు జైలు పోలీసు మిలటరీ పరిపాలన విభాగాలు వగైరా రూపంలో భారత రాజ్యం బలోపేతం అయింది. బూర్జువా రాజ్యాధికారం ద్వారా 550 కి పైగా నిజాం లాంటి ఫ్యూడల్ సంస్థానాలను రద్దు చేయడం జరిగింది. అయినప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో భూస్వామ్య వ్యవస్థను రాడికల్ గా మార్చడానికి




బూర్జువా పాలకవర్గం మెతక వైఖరి రాజీలు సంస్కరణ వైఖరి కొనసాగించిన ఫలితంగా కొన్ని గ్రామీణ ప్రాంతాలలో భూస్వామ్య వ్యవస్థ కొనసాగుతున్న ఫలితంగా నక్సల్ బరి శ్రీకాకుళం తెలంగాణ లాంటి అనేక ప్రాంతాలలో భూస్వామ్య వ్యతిరేక ఉద్యమాలు తీవ్రమైనవి. ఈ పోరాటాల ఫలితమే పాలకవర్గాలు అనివార్యంగా కొన్ని సంస్కరణలు ప్రవేశపెట్టినారు. ప్రపంచవ్యాప్తంగా తీవ్రమవుతున్న పెట్టుబడిదారీ విధానం , భారతదేశంలో క్రమక్రమంగా అభివృద్ధి అవుతున్న పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం , భూస్వామ్య వ్యతిరేక సాయుధ పోరాట ఉద్యమాలు భూస్వామ్య వ్యవస్థను తీవ్రంగా నాశనం చేసింది. భూస్వాములు పెట్టుబడిదారీ వర్గాలుగా మారిపోయినారు .

భారత బూర్జువా వర్గాల రాజ్యాధికారంలో పెట్టుబడిదారీ విధానం 1947 నుండి క్రమక్రమంగా పెరుగుతూ అన్ని ప్రాంతాల్లో అన్ని రంగాల్లో సంఘటిత పడుతూ వస్తున్నది. ఈ పెట్టుబడిదారీ విధానం కారణంగానే 60 కోట్ల సంఘటిత అసంఘటిత కార్మిక వర్గాన్ని శ్రమ దోపిడీకి గురి అవుతూ అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. పేద మధ్యతరగతి రైతాంగం పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. చిన్న ఉత్పత్తిదారులు చిన్న వ్యాపారులు గుత్త పెట్టుబడిదారీ సంస్థల మూలంగా, ప్రభుత్వ విధానాల మూలంగా తీవ్రంగా నష్టపోతున్నారు. గుత్త పెట్టుబడి దారి (కార్పొరేట్) విధానాల ఫలితంగా దేశంలోని కార్మికులు రైతులు ఉద్యోగస్తులు చిన్న మధ్య వ్యాపారస్తులు ఆదివాసులు దళితులు మహిళలు విద్యార్థులు వగైరా అన్ని వర్గాల ప్రజలు దోపిడీకి అణిచివేతకు వివక్షతకు గురి అవుతున్నారు. ప్రజలను ఆర్థికంగా రాజకీయంగా సాంస్కృతికంగా పర్యావరణ పరంగా శారీరకంగా మానసికంగా కుటుంబ పరంగా దోపిడీ చేస్తున్నది అణచివేస్తున్నది ఒత్తిడికి గురి చేస్తున్నది. తీవ్రమైన నష్టాలకు గురిచేసే పాలకవర్గాల విధానమే దేశంలో అమలవుతున్నది. ప్రజల మౌలిక సమస్యల పరిష్కారం కోసం ఉమ్మడిగా ప్రజలు సంఘర్శిస్తూనే తమ తమ అస్తిత్వ సమస్యలపై విడిగా ప్రభుత్వం వ్యతిరేకంగా పోరాటం అవసరమైనది.చట్టబద్ధంగా తమ న్యాయమైన డిమాండ్లను సాధించుకోవడానికి సంఘటితంగా కృషి చేయాలి. నేడు వీర తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని ఎత్తిపట్టడం అంటే శ్రామిక వర్గానికి చెందిన అన్ని కులాల అన్ని మతాల పీడిత ప్రజలను ఐక్యము చేస్తూ పెట్టుబడి దారి దోపిడీకి అణిచివేతకు వివక్షతకు వ్యతిరేకంగా పోరాడవలసి ఉంటుంది. నేడు పోరాటం అంటే దేశంలోని అన్ని ప్రాంతాలలో అన్ని వర్గాలు,పాలకవర్గ విధానానికి వ్యతిరేకంగా సంఘటిత పడి,నూతన ప్రజాస్వామిక విప్లవ విజయవంతం నెలకొల్పే దిశగా కొనసాగడానికి నిర్ణయించుకోవడమే,నేటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తికీ పునరంకితం కావడం అని అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం(ఏ ఐ కె ఎమ్ ఎస్) జిల్లా అధ్యక్షులు ఉప్పరబోయిన రా0మ్మూర్తి, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మలుగూరి సుగుణ, జిల్లా నాయకురాలు నక్క లావణ్య,లక్ష్మి,వెంకటమ్మ,వాలి,కోటయ్య,మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్ లో ఘనంగా విమోచన దినోత్సవం

ముధోల్,17సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని గాంధీ చౌక్ లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బీజేపీ నాయకులు బుధవారం ఘనం గా జరుపుకున్నారు. ముందుగా తెలంగాణ తల్లి, సర్దార్ వల్లభాయ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జెండానుఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అమరుల త్యాగాలనుస్మరించుకునేందుకే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఎంతో మంది యోధుల పోరాటంతో నిజాం, రజాకారుల నిరంకుశ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కలిగిందని అన్నారు. నిజాం పాలనలో ప్రజలు పడిన ఇబ్బందులు, పోరాటాలు, మహిళల




మీద జరిగిన దాడులు, పరకాల, బైరాన్ పల్లి, నిర్మల్ ఘటనలను స్మరించుకుంటూ, ప్రొఫెసర్ జయశంకర్, చాకలి ఐలమ్మ, కొమరం భీం, రాంజీ గోండు,కొండా లక్ష్మణ్ బాపూజీ, ఎందరో ఉద్యమ కారులు నిజాంకు వ్యతిరేకంగా పోరాడారన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, మండల బిజెపి అధ్యక్షులు కోరి పోతన్న, మాజీ జెడ్పిటిసి లక్ష్మి నర్సా గౌడ్, నాయకులు మాజీ ఎంపీటీసీలు దేవోజీ భూమేష్, లక్ష్మి నారాయణ, ప్రముఖ న్యాయవాది రవి పాండే, నాయకులు తాటివార్ రమేష్,మోహన్ యాదవ్, ధర్మపురి శ్రీనివాస్,మైత్రి సాయినాథ్, సప్పటోళ్ల పోతన్న,బతినోళ్ల సాయి,గంగా ప్రసాద్,లవన్, శంకర్, బాలు, అనిల్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్రాక్ సూట్ మరియు షూ పంపిణీ

-ఎన్.శంకర్,మండల విద్యాధికారి




సదాశివపేట,సెప్టెంబర్ 17,(తెలంగాణ పత్రిక )

బుధవారం రోజున సదాశివపేట మండలంలోని ప్రాథమిక పాఠశాల మాలపహాడ్ లో విద్యార్థులకు ఎం.రవీందర్ రెడ్డి అండ్ ఫ్రెండ్స్ ట్రస్ట్ తరఫున ట్రాక్ సూట్ మరియు షూ పంపిణీ చేయడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోపరుచుకొని విద్యార్థులు కష్టపడి చదివి, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యురాలు సుమలత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిస్వార్థంగా తమ జీవితంలో ఇతరులకు సహాయం చేసే అవకాశం కలిగించాలని ఆ భగవంతుని ప్రార్థించాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండేందుకు తమ ట్రస్ట్ సహాయం చేస్తుందని తెలియజేశారు. మన సదాశిపేట మండలంలో ఎన్నో పాఠశాలకు డ్యూయల్ డెస్క్, సివిల్ వర్క్స్, వాటర్ ప్లాంట్స్ మొదలగు అవసరాలను తమ ట్రస్ట్ ద్వారా అందించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం మహేష్, ఉపాధ్యాయులువిజయరావుష్, అక్బర్, సిఆర్పిలు మల్లేశం, రాజేశ్వర్,విద్యార్థుల తల్లిదండ్రులు మరియు తదితరులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



తెలంగాణ పత్రిక /సెప్టెంబర్ 17/ అడవిదేవులపల్లి :

అడవిదేవులపల్లి మండల కేంద్రంలో ఈరోజు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి సందర్భంగా గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సుమారు వందమందికి పైగా పాల్గొనగా 16 మంది ఆపరేషన్ కి సెలెక్ట్ అయ్యారు వీరికి ఉచితంగా శంకర్ కంటివైద్యశాల నానక్ రామ్ గూడఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ హైదరాబాద్ వారిచే ఉచితంగా ఆపరేషన్ కంటి అద్దాలు డ్రాప్స్ మందులు పంపిణీ చేస్తారు ఈ కార్యక్రమంలో శంకర్ కంటి ఆసుపత్రి వైద్యం బృందం మరియు సత్యసాయిబాబా నల్గొండ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ జిల్లా సేవాదళ్ ఇంచార్జ్ డివి రెడ్డి శ్రీధర్ కూరాకుల రవీంద్రనాథ్ అల్లాని కోటయ్య నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన టిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జి బడే నాగజ్యోతి



ములుగు( తెలంగాణ పత్రిక)సెప్టెంబర్ 17

జిల్లా, ములుగు మండలంలోని పోట్లాపూర్ గ్రామానికి బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఎల్ల బోయిన నాగరాజు అక్క గాదం రాధిక అనారోగ్యంతో మృతి చెందినారు. ఈరోజు, స్వగృహానికి వెళ్లి దశదిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన టిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ బడే నాగజ్యోతి,ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సాని కొమ్ము రమేష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి భూక్య మురళి, జిల్లా యూత్ అధ్యక్షుడు కోగిల మహేష్, మాజీ ఎంపిటిసి నునావత్ మహేష్ నాయక్, గొర్రె సమ్మయ్య, బైకానీ సాగర్, సీనియర్ నాయకులు రాజా హుస్సేన్, మాదం సాగర్, వంగ కొమురయ్య, గ్రామ అధ్యక్షుడు కన్నబోయిన కోటి, అమరావతి ఉమారెడ్డి, పాలడుగుల మురళి, కన్నబోయిన సమ్మయ్య, లావుడియా మాన్ సింగ్, దండిగ రాజన్న, ఓదెల రాజేందర్, నాల మల్లయ్య, ఓదెల శ్రీకాంత్, నునావత్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక



## దేశ ప్రధానమంత్రి 75 వ జన్మదిన వేడుకలు



ముధోల్,17సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోది 75 వ జన్మదిన వేడుకలను బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన ముధోల్ లోని గాంధీ చౌక్ వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి నాయకులు పాలాభిషేకాన్ని చేశారు. దేశ ప్రధాని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ .. ప్రపంచంలోనే అత్యంత ఆదరణ పొందిన ప్రజానాయకుడు, నవభారత నిర్మాణ ప్రధాని మోదీ అని కొనియాడారు. సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ అనే నినాదంతో సమాజంలో అన్ని వర్గాల అభివృద్ధి, స్వాలంబనకు కృషి చేశారన్నారు. అనంతరం బిజెపి నాయకులు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, మాజీ జెడ్పిటిసి లక్ష్మీ నర్సాగౌడ్, మాజీ ఎంపీటీసీ లు దేవోజీ భూమేష్, లక్ష్మి నారాయణ, ప్రముఖ న్యాయవాది రవి పాండే, నాయకులు తాటివార్ రమేష్,మోహన్ యాదవ్, ధర్మపురి శ్రీనివాస్,మెత్రి సాయినాథ్, సప్పటోళ్ల పోతన్న,బతినోళ్ల సాయి,గంగా ప్రసాద్,లవన్, శంకర్, బాలు, అనిల్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ' ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



సదాశివనగర్, సెప్టెంబర్17 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని సదాశివనగర్ మండలంలోని ప్రభుత్వ,గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.తెలంగాణ కోసం పోరాడిన మహనీయుల త్యాగ ఫలితమే మనం స్వేచ్ఛా వాయువును పీలుస్తున్నమని అన్నారు.పోరాటం చేసిన వారిని స్మరిస్తూ యువత భావితరాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు.తహసీల్దార్ సత్యనారాయణ,ఎంపీడీఓ సంతోష్ కుమార్,సీఐ సంతోష్ కుమార్,ఎస్సై పుష్పరాజ్,పీఏసీఎస్ చైర్మన్లు కమలాకర్ రావు,గంగాధర్,ప్రభాకర్ రావు,సదాశివరెడ్డి,ఈఓ ప్రజాపతి,ఏపీఎం ప్రసాద్,గృహ నిర్మాణ శాఖ డిఈ రాజలింగం,ఏఈ సురేష్,మండల విద్యాధికారి యసేఫ్,మెడికల్ ఆఫీసర్ ఆస్మా, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి,సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

సదాశివనగర్, సెప్టెంబర్17 (తెలంగాణ పత్రిక):



విశ్వకర్మలు అద్భుత మైన నైపుణ్యం కలవారని,తమలోని అద్భుతమైన కలను ఎన్నో శతాబ్దాల కిందటే ప్రపంచానికి చాటి చెప్పారని విశ్వబ్రాహ్మణ మండల సంఘం అధ్యక్షుడు వడ్ల మురళి అన్నారు.బుధవారం మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కళా నైపుణ్యం విశ్వకర్మల సొంతం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వడ్ల లింగం,కోశాధికారి రవి,సంఘం ప్రతినిధులు వడ్ల నర్సింలు,వడ్ల బాల్ చంద్రం,వడ్ల బాల్ రాజు,వెంకటేశం,శ్రీనివాస్,భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

శివ్వంపేట/తెలంగాణ పత్రిక17



మండల వ్యాప్తంగా తెలంగాణ విమోచన దినోత్సవం (ప్రజాపాలన దినోత్సవం ) వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగినది. ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన దినోత్సవ వేడుకల సందర్భంగా మండల తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ కమలాద్రి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం ముందు ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ,కో ఆపరేటివ్ బ్యాంకు ముందు పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. గ్రామపంచాయతీ కార్యాలయం ముందు పంచాయతీ కార్యదర్శి రమాదేవి,పోలీస్ స్టేషన్ ముందు ఎస్ఐ మధుకర్ రెడ్డి, ఎంఆర్సీ ముందు ఎంఈఓ బుచ్చానాయక్, ప్రభుత్వ కళాశాల ముందు ప్రిన్సిపాల్ శైలజ జాతీయ త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సీఈఓ మధు యాదవ్, మండల గిర్ధవర్ కిషన్,మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నరేందర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మండలంలోని పిల్లుట్ల గ్రామంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# కౌశిక్ రెడ్డికి మానసిక స్థితి బాగోలేదు.ప్రణవ్

-సీజో ఫెర్నియా అనే మెంటల్ డిసాస్టర్ జబ్బుతో బాధపడుతున్నాడు.
-అతని వైద్య ఖర్చులు నేనే భరిస్తాను..
-హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్.
- ఆరోపణలు కాదు,ఆధారాలు ఏవీ?దమ్ముంటే ఆధారాలు చూపెట్టాలి.
- నిజాయితీ ఉంటే ముగ్గురు ఎంపీల పేర్లు చెప్పాలి,ఆ ముగ్గురు ఎవరు?
- సీజో ఫెర్నియా అనే మెంటల్ డిసాస్టర్ జబ్బుతో బాధపడుతున్నాడు.
- కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే ముందు ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో ఒక్క కమిటీ కూడా ఎందుకు వేయలేదు?
- కౌశిక్ రెడ్డి పై తీవ్ర స్థాయిలో మండిపడిన ప్రణవ్.

హుజూరాబాద్ సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక)

కౌశిక్ రెడ్డి సీజో ఫెర్నియా అనే మానసిక జబ్బుతో బాధపడుతున్నాడని,వెంటనే కౌశిక్ రెడ్డిని దవాఖానలో చూపించాలని వారి కుటుంబసభ్యులను కోరారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజా పరిపాలన దినోత్సవం భాగంగా జాతీయ జెండాను ఎగురవేసి



ఆనాటి రజాకార్ల నుండి పోరాడిన పోరాట యోధులనుగుర్తు చేసుకున్నారు.అనంతరం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు.వారు మాట్లాడుతూ స్కూల్ పిల్లాడికంటే చిన్నవాడిలాగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతున్నాడని,తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు,రాష్ట్ర అభివృద్ధి,రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం కేంద్ర ప్రభుత్వాన్ని కలుస్తామని స్వయంగా ముఖ్యమంత్రే చెప్పారని ఆధారాలు లేకుండా ఆరోపణలు చేసే కౌశిక్ రెడ్డి దమ్ముంటే ఆధారాలు చూపెట్టాలని అన్నారు.ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎందుకు ఓటు వేయలేదో చెప్పాలని,ఒక తెలుగువాడిగా ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇవ్వాల్సింది పోయి అసలు ఎన్నికకే దూరంగా ఉండి రాజకీయాలు చేయడం చూస్తుంటే బీఆర్ఎస్ నాయకులు ఎంత అక్కసుతో ఉన్నారో అర్థం అవుతుందని అన్నారు.అవినీతి గురించి,స్కాంల గురించి బీఆర్ఎస్ నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్,కవిత నే చెప్పారని,హుజురాబాద్ లో రెండేళ్లు ఎమ్మెల్సీగా ఉండి ఒక్క కమిటీ వేయకుండా కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన కౌశిక్ రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడడం సిగ్గు చేటని,తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ,ఆలయాల,పార్టీ కమిటీలను నియమించామని ఇది కౌశిక్ రెడ్డికి మాకు ఉన్న తేడా అని అన్నారు. అంతేకాకుండా ఉద్యమ పార్టీగా మొదలెట్టి రాజకీయ పార్టీగా మారిన తర్వాత దేశంలోనే అత్యంత డబ్బు కలిగిన ప్రాంతీయ పార్టీగా ఎలా ఎదిగింది బిఆర్ఎస్ నాయకులు చెప్పాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితిగా తెలంగాణ ను దోచుకొని భారత రాష్ట్ర సమితిగా దేశాన్ని దోచుకోవడానికి బయలుదేరితే రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పి ప్రతిపక్షానికి కూర్చోబెడితే పార్లమెంట్ ఎన్నికల్లో ఇంటికే పరిమితం చేశారని అన్నారం.ఇకపై భారత రాష్ట్ర సమితిని బోగస్ రాష్ట్ర సమితిగా నామకరణం చేయాలని అన్నారు.కౌశిక్ రెడ్డి వన్ టైం ఎమ్మెల్యే అని,హుజూరాబాద్ భవిష్యత్ కాంగ్రెస్ పార్టీదేనని,ఆరోపణల కంటే అభివృద్ధిలో పోటీ పడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

-బిజెపి బీఆర్ఎస్ ను చిత్తుచిత్తుగా ఓడిస్తాం..
-కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు అత్యధికంగా ఎంపీపీ జడ్పిటిసి స్థానాలను గెలిచి బహుమతిగా అందిస్తాం ..
-పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ ను కలిసిన వెలిచాల రాజేందర్ రావు
-పదవీ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన వెలిచాల..
-శాలువాతో ఘన సన్మానం

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17:

కరీంనగర్ ప్రజలు కాంగ్రెస్ పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారనీ, కరీంనగర్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పేర్కొన్నారు. పీసీసీ చీఫ్ గా మహేష్ కుమార్ గౌడ్ పదవీ బాధ్యతలు స్వీకరించి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం హైదరాబాదులోని గాంధీభవన్లో మహేష్ కుమార్ గౌడ్ ను వెలిచాల రాజేంద్రరావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో రాజేందర్ రావు పలు అంశాలపై మాట్లాడారు. కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాబోయే మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నాయకులను.. శ్రేణులను.. కార్యకర్తలను సన్నద్ధం చేస్తున్నామని రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారనీ అండగా నిలుస్తున్నారని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కరీంనగర్



మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు జడ్పిటిసి ఎంపిటిసి స్థానాలను అత్యధికంగా గెలిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బహుమతిగా అందిస్తామని రాజేందర్ రావ్ తెలిపారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిజెపి, బీఆర్ఎస్ పార్టీలను చిత్తచిత్తుగా ఓడుస్తామనీ, ప్రజలు అందుకు సిద్ధంగా ఉన్నారని వివరించారు. తమరి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు మరింత బలపడుతున్నదనీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మంచి సానుకూల వాతావరణ ఏర్పడిందని మహేష్ కుమార్ గౌడ్ తో రాజేంద్రరావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జోడెద్దుల పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి నిరంతరం పాటు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందేలా ప్రత్యేక కృషి చేస్తున్నారని చెప్పారు. ఇటీవల కరీంనగర్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయని పిసిసి అధ్యక్షులు దృష్టికి రాజేందర్ రావు తీసుకొచ్చారు. కరీంనగర్లో తొమ్మిది రోజులపాటు ఒక ఆధ్యాత్మిక పండుగలాగా వినాయక నవరాత్రి ఉత్సవాలు సాగాయని తెలిపారు. ఇందులో భాగంగా కరీంనగర్ లో పెద్ద ఎత్తున వినాయక మండపాలను సందర్శించానని వివరించారు. ఎక్కడికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పట్టారని ఆనందం వ్యక్తం చేశారు. నిత్యం కరీంనగర్లో ప్రజలు పార్టీ శ్రేణులతో మమేకం అవుతూ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తున్నానని రాజేందర్ రావు వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక ప్రణాళిక బద్ధంగా పార్టీ విజయం సాధించేలా వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రాజేందర్ రావు చెప్పిన అంశాలను విన్న మహేష్ కుమార్ గౌడ్ పార్టీ పటిష్టతకు ఇలాగే పని చేయాలని సూచించారు. మంచి పనితీరు కనబరుస్తున్నారనీ, ఇదే ఒరవడితో పార్టీని విజయతీరాలకు చేర్చాలని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పెద్ద ఎత్తున విజయం సాధించేలా ప్రణాళిక రూపొందించుకొని ముందుకు సాగాలని సూచించారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చొరవ చూపాలని రాజేంద్రరావుకు మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేయాలని పేర్కొన్నారు.

-గాంధీభవన్లో జరిగిన వేడుకలకు
- వెలిచాల రాజేందర్ రావు హాజరు..

హైదరాబాద్ గాంధీభవన్ లో బుధవారం జరిగిన హైదరాబాద్ విలీన దినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నేతలతో కలిసి రాజేంద్రరావు జాతీయ జెండాకు వందనం చేశారు. మహాత్మా గాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటాలకు రాజేందర్ రావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు చేసిన సేవలను స్మరించుకున్నారు.

# వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తాం

-సాయుధ రైతాంగ పోరాటం గురించి మాట్లాడే అర్హత బిజెపికి లేదు
-సంగారెడ్డి సభకు బయలుదేరిన సిపిఎం నాయకత్వం
-సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్

సదాశివపేట, సెప్టెంబర్ 17, (తెలంగాణ పత్రిక)

వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో ప్రజల సమస్యల పరిష్కారం కోసం వారి స్ఫూర్తితో పోరాటాలు నిర్వహిస్తామని ఈ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఏమాత్రం పాల్గొనని బిజెపి పార్టీకి మాట్లాడే అర్హత లేదని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ అన్నారు.ఈరోజు సంగారెడ్డి పట్టణంలో జరిగే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట బహిరంగ సభకు సదాశివపేట నుండి బైక్ ర్యాలీతో వెళ్లడం జరిగింది.. ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నైజాం నవాబుకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వాల భూమి కోసం భుక్తి కోసం పోరాటం నిర్వహించిన చరిత్ర ఎర్రజెండా పార్టీలది అన్నారు. ఈ పోరాటంలో 4,000 మంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు వీర మరణం పొందారు అన్నారు ఈ పోరాటంలో బిజెపి పార్టీ దాని అనుబంధ సంస్థలు ఏమాత్రం ఈ పోరాటంలో పాల్గొనలేదు అన్నారు. ఈ పోరాటంలో ఏమాత్రం పాల్గొనకుండా ఇలాంటి సంబంధం లేకుండా ఈ రోజు బిజెపి పార్టీ మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనం. బిజెపి పార్టీ వాళ్లు ఒక్కరైనా ఈ పోరాటంలో అమరులు అయినా వారి యొక్క ఫోటోను ప్రజలకు చూపిస్తారా అని ఆయన సవాల్ విసిరారు . ఈరోజు హైదరాబాద్లో బిజెపి పార్టీ వాళ్లు సభ



పెట్టడం అంటే ప్రజలను మోసం చేయడమే అని అన్నారు. చరిత్రను వక్రీకరిస్తే ప్రజలు క్షమించరని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలు పోరాట వారసత్వం కలిగిన వారు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు భూషణం మల్లేష్ ,నీలం మల్లేశం ప్రశాంత్ శ్రీకాంత్ అనిల్ మూర్తి ప్రసాద్ ఎండి ఖయ్యూం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధిలో నూతన ప్రణాళికలు

**-ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కలెక్టర్ బాదావత్ సంతోష్...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)






వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలో ప్రాధాన్యతతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామంలో అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ,కలెక్టర్ సంతోష్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముఖ్యమంత్రి సోదరుడు ఎనుముల కృష్ణారెడ్డిలు పర్యటించారు. సోలార్ విద్యుత్తులో ముందుంటున్న కొండారెడ్డిపల్లి, విద్యుతీకరణ సోలార్ గ్రామం ప్రణాళిక, అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎనుముల కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కలెక్టర్ బాదావత్ సంతోష్, బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూర్ మండలం కొండారెడ్డి పల్లి గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎనుముల కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్. కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ కి వివరించినారు. . జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశంలో శాఖల వారీగా అభివృద్ధి పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ కొండారెడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు తమ తమ శాఖలకు కేటాయించిన పనులను ప్రాధాన్యత క్రమంలో అమలు చేయాలని సూచించారు. అభివృద్ధి పనులపై తరచూ మానిటరింగ్ నిర్వహించి, లోపాలను వెంటనే సరిదిద్దాలని కూడా ఆదేశించారు. పనుల నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండకూడదని, సమయపాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను హెచ్చరించారు. కొండారెడ్డిపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. గ్రామంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, పనులను వేగవంతం చేసి సమయానికి ప్రజల వినియోగానికి అందించాలని ఆదేశించారు. చిల్డ్రన్ పార్కులు, ఓపెన్ జిమ్‌లు, పోస్టాఫీస్, యూనియన్ బ్యాంక్, ప్రాథమిక ఉన్నత పాఠశాల అదనపు భవనాలు, విద్యుతీకరణ, వ్యాయామశాల వంటి అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అన్ని వసతులతో రూపుదిద్దుకోవాలని సూచించారు. గ్రామంలో కొనసాగుతున్న రోడ్ల విస్తరణ పనులను పరిశీలించారు. గ్రామ రవాణా వ్యవస్థ సులభతరం కావాలంటే రోడ్ల నిర్మాణం, విస్తరణ అత్యంత కీలకమని సూచిస్తూ, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని విభాగాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న చివరిదశ అభివృద్ధి పనులను, నాణ్యత ప్రమాణాలను అతిక్రమించకుండా, నిర్ణీత గడువుకి పూర్తి చేసి ప్రజల వినియోగానికి అందించాలని స్పష్టం చేశారు. విద్యుత్ సదుపాయాలు మెరుగుపరచడంపై కూడా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. విద్యుత్ లైన్లను భూమి లోపల ఏర్పాటు చేయడం ద్వారా సురక్షితమైన మరియు ఆధునిక సదుపాయాలు అందించవచ్చని సూచించారు. అదేవిధంగా గ్రామంలో సోలార్ పద్ధతిలో వీధి లైట్లు అమర్చాలని, వాటి కోసం అవసరమైన కరెంటు స్తంభాలను సిద్ధం చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించిన కలెక్టర్, మిషన్ భగీరథ కింద గ్రామానికి నాణ్యమైన నీటి సరఫరా కోసం అవసరమైన పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. త్రాగునీటి సరఫరా కోసం కొత్తగా వాటర్ ట్యాంక్ ను త్వరితగతిన ప్రారంభించాలని సంబంధిత అధికారులను కోరారు. గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లే ప్రణాళికలో భాగంగా, కొండారెడ్డిపల్లిని వంద శాతం సోలార్ విద్యుత్ గ్రామంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ స్పష్టం చేశారు, ఈ దిశగా తక్షణ చర్యలు చేపట్టాలని రెడ్కో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సోలార్ విద్యుత్ పర్యావరణ హితమైనదే కాకుండా, గ్రామాన్ని రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు కల్పించేలా చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు సమకూర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. కాబట్టి సంబంధిత శాఖాధికారులు ప్రణాళికాబద్ధంగా, సమన్వయంతో, పారదర్శకతతో పనులు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్వగ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు అచ్చంపేట నియోజకవర్గానికి గుర్తింపు వచ్చేలా ఉండాలని, నిర్ణీత గడువులోగా వాటిని పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఇప్పటికే అభివృద్ధి పనులకు కావలసిన నిధులను ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అదనంగా చేపట్టిన పనులకు అవసరమైన అనుమతుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేసే దిశగా తక్షణ చర్యలు తీసుకుంటానని తెలిపారు. గ్రామంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ ఎమ్మెల్యే పరిశీలించి పలు సూచనలు సలహాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ సెప్టెంబర్ 17( తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయనకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా పాలన దినోత్సవం తెలంగాణ చరిత్రలో గర్వకారణమైన రోజు అని, 1948 సెప్టెంబర్ 17న హైదరాబాదు సంస్థానం భారతదేశంలో విలీనం అయిన చారిత్రక ఘట్టాన్ని గుర్తుచేసారు. ప్రజాస్వామ్యం అంటే ప్రజలే పాలకులన్న స్ఫూర్తిని ఈ రోజు అందరికీ గుర్తు చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యుత్తు, నీటిపారుదల, వ్యవసాయం, పరిశ్రమలు, ఐటీ, ఉపాధి, సంక్షేమ రంగాల్లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా పథకాల ద్వారా రైతు సంక్షేమానికి కేరాఫ్‌గా నిలుస్తోందని తెలిపారు. జిల్లా అభివృద్ధిపై మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్ట్, ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ, రైల్వే లైన్, కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్, రింగ్ రోడ్, నేషనల్ హైవే పనులు పురోగతిలో ఉన్నాయని చెప్పారు. సింగరేణి సంస్థ బలోపేతం, భవిష్యత్‌లో థర్మల్, సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుపై ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. తరువాత మంత్రి విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి నివాళు లర్పించారు. శిల్పకళ, శ్రమ విలువను గుర్తించి, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, బీసీ కులగణన వారిని గౌరవప్రద స్థాయికి చేర్చే చారిత్రక అడుగని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలతో పాటు జిల్లా అధికారులు, బీసీ సంఘ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రీజనల్ రింగ్ రోడ్డును వ్యతిరేకిస్తున్న మాడ్గుల మండల రైతులు







**-హైదరాబాద్- సాగర్ జాతీయ రహదారిపై ధర్నాకు దిగిన బాధిత రైతులు...**

**-బాధిత రైతులకు మద్దతుగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సంఘీభావం**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

రంగారెడ్డి జిల్లాలో త్రిబుల్ ఆర్ రోడ్డుపై కొత్త అలైన్మెంట్ మార్చడంతో సన్నకార రైతులు ఆందోళన దిగారు కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలో మాడుగుల మండలం అన్నబోయినపల్లి గ్రామ రైతులు హైదరాబాద్-సాగర్ జాతీయ రహదారిపై ధర్నాకు దిగడం బిఆర్ఎస్ నేత కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మద్దతు పలకడంతో పోలీసులు జైపాల్ యాదవ్ తో సహా రైతులను అరెస్ట్ చేసి రంగారెడ్డి జిల్లా యాచారం పోలీస్ స్టేషన్ కు తరలించారు. అన్న బోయిన్ పల్లి రైతులు మాట్లాడుతూ గతంలో డిండి లిఫ్ట్ ఇరిగేషన్ కాలువలో దాదాపుగా 150 ఎకరాలు కోల్పోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు మళ్లీ ట్రీబుల్ ఆర్ రోడ్డులో పోవడంతో అన్న బోయినపల్లి గ్రామం మొత్తానికి సన్నకార రైతులు నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయం వల్ల భూములు కోల్పోతున్న రైతులు అన్ని జిల్లాల్లో ఆందోళనకు దిగుతున్నారు. జీవనాధారమే లేకుండా పోతుందని కడుపుమండిన వేలాది మంది రైతులు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా రోడ్లపై కొచ్చి నిరసనలు తెలుపుతున్నారు. ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ విషయంలో ప్రభుత్వం నిస్సిగ్గుగా వ్యవహరిస్తూ ఇష్టారీతిగా అలైన్‌మెంట్‌ను మారుస్తూ రైతుల జీవితాలతో ఆడుకుంటున్నది. ట్రిపుల్ ఆర్ పేరిట వేలాది ఎకరాలు సేకరించే క్రమంలో పెద్దల కోసం అలైన్‌మెంట్ మార్చి పేద, మధ్యతరగతి కుటుంబాల పొట్టలు గొట్టే ప్రణాళికలకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.**

రంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక):-




రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కొంగరకలాన్ లో బుధవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర నీటి పారుదల శాఖ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు,ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పుర ప్రముఖులను,అధికార అనధికారులను కలిసి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా ప్రగతిని,సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ యొక్క కార్యక్రమంలో టియుఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నరసింహారెడ్డి,తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి,గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలక మధుసూధన్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మధుసూదన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి,మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి,అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి,శ్రీనివాస్,జిల్లా రెవెన్యూ అధికారి సంగీత,కలెక్టరేట్ ఏ.ఓ.సునీల్,ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖలకు చెందిన అధికారులు,సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం




తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్న ఉపాధ్యాయులను తలకొండపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మండల మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. తలకొండపల్లి మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న విష్ణుమూర్తి, దుగ్గపురం పాండు,లను జ్ఞాపికలను బహుకరించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాల మహానాడు సంఘం మండల అధ్యక్షులు మకాన కిరణ్ కుమార్ మాట్లాడుతూ. అవార్డు అందుకున్న ఉపాధ్యాయులు వృత్తి ధర్మాన్ని పాటిస్తూ నిబద్ధతతో పనిచేస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా పేరు తెచ్చుకున్నారన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో వీరి కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సంఘం మండల ఉపాధ్యక్షులు కట్టు మాల కృష్ణయ్య,కట్టు మాల విజయ్,కట్టుమాల సాయిలు, ఆలయ కమిటీ చైర్మన్ కట్టుమాల మధు,వైస్ చైర్మన్ వడ్డేమోని నరసింహ,జూలపల్లి యాదయ్య,తుమ్మ రమేష్,తుమ్మ నరసింహా,తుమ్మ నితీష్,కామిరే వంశీ,జూలపల్లి సాయి,కట్టుమాల సాయి,తదితరులు పాల్గొన్నారు.

## జేబీఎస్ పార్క్ లో భారత రత్న,మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్..

**-పాల్గొన్న మంత్రులుగజేంద్ర సింగ్ షెకావత్,కిషన్ రెడ్డి, బండి సంజయ్,ఎంపీ ఈటెల, బోర్డు సీఈవో మధుకర్ నాయక్..**

**-నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున**



సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్17 తెలంగాణ పత్రిక :

కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని జేబీఎస్ పికెట్ పార్క్ లో కంటోన్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన భారత రత్న,మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 11అడుగుల విగ్రహాన్ని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, కేంద్రమంత్రులు గజేందర్ సింగ్ షెకావత్, జి.కిషన్ రెడ్డి,బండి సంజయ్,మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు, బిగేడియర్ ఎస్.రాజీవ్, కంటోన్మెంట్ బోర్డ్ సీఈఓ మధుకర్ నాయక్ తో కలిసి ఆవిష్కరించారు..ఈకార్యక్రమం లో బోర్డు అదనపు సీఈఓ పల్లవి విజయ వంశ, ఫణి కుమార్,ఉమా శంకర్,దేవేందర్, మహేందర్,అని,బోర్డు ఉన్నత అధికారులు, బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున, మాజీ మేయర్,కార్పొరేటర్ లు, మాజీ నామినేటెడ్ సభ్యుడు,బిజెపి సీనియర్ నేత జె.రామకృష్ణ,బిజెపి నేత బిఎన్ శ్రీనివాస్,బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



తెలంగాణ పత్రిక/ సెప్టెంబర్ 17 /అడవిదేవులపల్లి :

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాగ్య నాయక్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మాతంగి రమేష్, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ శేఖర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ వరలక్ష్మి,అడవిదేవులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి దుర్గయ్య జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలు నాయక్, మండల నాయకులు బండి నాగేశ్వరరావు, వివిధ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## చిరు ధాన్యాలు ఆరోగాన్నిచ్చే సిరి ధాన్యాలు

-జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి




రంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక):-

చిరు ధాన్యాలు ఆరోగాన్నిచ్చే సిరి ధాన్యాలు అని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.బుధవారం కలెక్టరేట్ సముదాయం ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన చిరు ధాన్యాలు - ఆహార పదార్థాల విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తృణ ధాన్యాలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని,ముఖ్యంగా శరీరానికి పోషకాలు పుష్కలంగా లభిస్తాయని,మాంసాహారంతో పోలిస్తే చిరు ధాన్యాల్లో ప్రోటీన్స్ ఎక్కువగా ఉంటాయని తెలిపారు.చిరు ధాన్యాలు రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలని ఆయన సూచించారు.ఈ యొక్క కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్,డీఆర్ఓ సంగీత,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉష,సీపీఓ సౌమ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



లక్షెట్టిపేట, సెప్టెంబర్ 17, తెలంగాణ పత్రిక:



తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండా ఎగురవేసి వందనము చేశారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దిలీప్ కుమార్, ఏంపీడీఓ కార్యాలయంలో ఏం పీ డీ ఓ సరోజ, మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ విజయ్ కుమార్,సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో సబ్ రిజిస్ట్రార్ సాయి కుమార్, వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏ ఓ శ్రీకాంత్, ఐసీడీఎస్ లో సీడీపీఓ రేష్మ తో పాటు పలు కార్యాలయాలలో అధికారులు జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతూ అన్ని వర్గాలకు పథకాలు అందేలా చేస్తోందని తెలిపారు. ఏం పీ డీ ఓ సరోజ మాట్లాడుతూ మండలంలో అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజురైనట్లు వివరించారు. ఇంకా రాబోయే రోజుల్లో పేదలకు మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని వెల్లడించారు. అదే విధంగా మున్సిపల్ కమీషనర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ స్వేచ్ఛ లక్షెట్టిపేట కు కట్టుబడి పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, ఆయా విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

-పి ఆర్ టి యు టి ఎస్. గూడూరు ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల పి ఆర్ టి యు టి ఎస్. శాఖ ఆధ్వర్యంలో, సెప్టెంబర్ ఐదున డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా, ఈ సంవత్సరం జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కు ఎంపికైన, డాక్టర్ వాంకుడోతు గోపీనాథ్, దయ్యాల రవీందర్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి బింబిరాల రవి కుమార్ మాట్లాడుతూ... అన్ని వృత్తుల్లో ఉపాధ్యాయ వృత్తి గొప్పదని, దేశానికి, దేశ అభివృద్ధికి అవసరమైన మానవ వనరులను, అభివృద్ధి చేసేది ఉపాధ్యాయులు మాత్రమేనని, దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లో నిర్మితమవుతుందని తెలియజేశారు. ఈసందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్. గూడూరు మండల శాఖ అధ్యక్షుడు సానబోయిన రవిచంద్ర మాట్లాడుతూ... సన్మాన గ్రహీతలు గోపీనాథ్, రవీందర్ లు, ఎంతో నిబద్ధతతో పాఠశాలల అభివృద్ధికి కృషి చేశారని, ఈ నిబద్ధతను ఈ వృత్తిలో ఉన్నంతకాలం కొనసాగించి, ఉపాధ్యాయులందరికీ ఆదర్శ ప్రాయులుగా మారాలని కోరారు. వారు మరిన్ని ఉన్నత స్థానాలను అందుకోవాలని కోరారు. మండల ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గోపీనాథ్ ప్రతి సంవత్సరం అన్ని పాఠశాలల, పదవ తరగతి విద్యార్థులకు స్టేషనరీ మెటీరియల్స్ అదేవిధంగా స్టడీ మెటీరియల్ అందిస్తూ.. వారి చదువుల కోసం ఈ ఏజెన్సీ మండలమైన మన గూడూర్ ప్రాంతంలో, విద్యార్థుల చదువు అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు తొగరు కమలాకర్ రెడ్డి, మనుగొండ రమేష్, నీలం రమేష్, వాంకుడోత్ రాముడు, షాహిద్ అలీ, నన్నపు శ్రీధర్, మండల బాధ్యులు కొత్తపల్లి శ్రీనివాస్, వేముల కృష్ణమూర్తి, సిహెచ్. జగదీశ్వర్, డాక్టర్ జి. చంద్రమౌళి, పవన్ కుమార్, జి. శీను, నవీన్, యాప వెంకటయ్య, మహిళా బాధ్యులు రమాదేవి, జ్యోతి రాణి, కళ్యాణి, ఇ. రాణి, తదితరులు పాల్గొన్నారు.

## వీడిసి లపై క్రిమినల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలి

- అమరవేణి నర్సాగౌడ్ పట్ల పోలీసుల వైఖరిని ఖండించిన హైకోర్టు న్యాయవాది
- మోకుదెబ్బ జాతీయ అధికార ప్రతినిధి బాలసాని సురేష్ గౌడ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక):



నిర్మల్ జిల్లా కేంద్రంలోని దివ్య నగర్ లోని మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ నివాసంలో మంగళవారం నాడు జరిగిన దాడి అక్రమ అరెస్టు పై మోకుదెబ్బ జాతీయ, రాష్ట్ర నాయకులు నర్సాగౌడ్ ను బుధవారం పరామర్శించడం జరిగింది. అనంతరం సమావేశంలో రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది మోకుదెబ్బ జాతీయ అధికార ప్రతినిధి బాలసాల సురేష్ గౌడ్, జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్ధిరాములు గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేసరి ఆంజనేయులు గౌడ్ లు మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలోని తాళ్ళరాంపూర్ గ్రామంలో గౌడ కులస్తులపై,గత 20, సంవత్సరాలనుండి బౌతిక దాడులు చేస్తూ గౌడ కులస్తుల తాటి ఈత చెట్లను నరికివేస్తూ, తగుల బేడుతూ, గౌడ కమ్యూనిటీ హాల్ పై దాడి చేసి ఫర్నిచర్ విరగగొట్టి బైకులను ధ్వంసం చేసి అబ్కారి శాఖ అధికారును, ఆఖరికి మీడియా ప్రతినిధులపై బౌతిక దాడులు చేస్తూ చట్టాన్ని చేతులలోనికి తీసుకోని కుల, సాంఘిక భహిస్కరణాలు చేస్తు, గౌడ కులస్తులపై హత్య ప్రయత్నాలుచేస్తున్న తాళ్ళారాంపూర్ విడిసి సభ్యులపై క్రిమినల్, నాన్ బేలెబుల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తాళ్ళ రాంపూర్ గౌడ కులస్తుల సమస్యలపై పోరాడుతున్న టీజీఎస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సా గౌడ్ ఇంటిపై నిర్మల్ పోలీసులు దాడి చేసి తలుపులను బాధి అర్ధరాత్రి వేధింపులకు గురించేసి కుటుంబ సభ్యులను బయభ్రాంతులకు గురించేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. లా-ఆడర్ ప్రాబ్లమ్స్ ఉంటే హౌస్ అరెస్టు చేయాల్సింది ఉండగా అలా చట్టపరంగా చేయకుండా అర్ధరాత్రి దాదాపు 20 మంది పోలీసులు ఇంటి పై దాడి చేసి తలుపులను బాదుతూ ఇష్టం వచ్చినట్టుగా మిస్ బియేవ్ చేసి సెల్ ఫోన్ లాక్కొని బలవంతంగా పోలీస్ స్టేషన్ తీసుకవెల్లి దాదాపు 14 గంటలు పోలీస్ స్టేషన్ లో నిర్బంధించి వేధించడం చాల దారుణం అన్నారు. వేధింపులకు గురిచేసిన పోలీసులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం అన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఇప్పటికైనా తాళ్లరాంపూర్ సమస్యను పరిష్కరిష్కరించి నిరుపేద గౌడ కులస్తులకు రక్షణ కల్పించాలని కోరారు. అకారణంగా దాడులకు పాల్పడుతున్న వారి పైన చట్ట పరిధిలో క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాల్సినటువంటి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై రెవెన్యూ, పోలీస్ అధికారులపై ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో, మోకుదెబ్బ జాతీయ కమిటీ సభ్యులు మహారాష్ట్ర ఇంచార్జి కదిరే ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర కార్యదర్శి కొంద్ర మనోహర్ గౌడ్, పలువురు గౌడ కులస్తులు జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

-జిల్లా పోలీసులకు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17:



తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలపన చేశారు. అనంతరం పోలీసు అధికారులకు, సిబ్బందికి, జిల్లా ప్రజలందరికి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శ్రీశైలం, కాళేశ్వరం, ద్రాక్షారామం ఈ మూడు దేవాలయాల మధ్య భూభాగాన్ని కాకతీయులు పాలించిన ప్రాంతం త్రిలింగ దేశం, తెలుగు మాట్లాడే కాకతీయుల రాజ్యం, తెలుగు దేశం ం ఆణెం అంటే దేశం, కాలగమనంలో "తెలంగాణ" అనే పదంగా మారింది. జానపద కళలు: కోలాటం, యక్షగానం, చిందు బాగోతం, ఒగ్గుకథ, బుర్రకథ వంటి జానపద కళారూపాలు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని పెంచుతున్నాయి. అనాది కాలం నుండి తెలంగాణకు అత్యంత వైభవమైన చరిత్ర ఉంది. అఖండమైన వారసత్వం ఉంది. దేశంలోనే పేరు పొందిన శాతవాహన చక్రవర్తుల పాలనకు తొలి మూలాలు తెలంగాణలోనే ఉన్నాయి. తెలుగు తత్వానికి తెలంగాణ అస్తిత్వానికి ఆకృతి ఇచ్చిన కాకతీయ నిర్మాణాత్మక ప్రజారంజక పాలనకు పునాదులు తెలంగాణలోనే ఉన్నాయి. ఇలా గొప్ప చారిత్రాత్మక వారసత్వం, మహోన్నత పాలన విధానాలకు కొలువైన తెలంగాణ, సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి పట్టుదలతో 1948వ సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీన సువిశాల భారతదేశంలో అంతర్భాగంగా మారి రాచరిక పరిపాలన నుండి ప్రజలచే పాలించబడే ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందింది. ఈ రోజును మనం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకుంటున్నాం అన్నారు. ప్రజాపాలన ప్రభుత్వం అనగా ప్రజలచేత, ప్రజలకొరకు ఎన్నుకోబడిన ప్రభుత్వం అని, ప్రజల సంక్షేమం కొరకు అనేక పథకాలు అమలు చేస్తూ ప్రతి పల్లె, ప్రతి వాడ, ప్రతి ఇంటి వరకు ప్రభుత్వ సేవలను చేరవేయడం ప్రజాపాలన ప్రధాన ధ్యేయమని, ఇది ప్రజల పాలన అనే లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుంది అన్నారు. ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. పోలీసు అధికారులు, సిబ్బంది మరింత సమన్వయంతో నీతిగా నిజాయితీగా విధులు నిర్వహించి వనపర్తి జిల్లా పోలీసుకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, జిల్లా పోలీసు కార్యాలయం ఏఓ, సునందన, కొత్తకోట సీఐ, రాంబాబు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, సిసిఎస్ సీఐ, రవిపాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, జిల్లాలోని ఎస్సైలు, పోలీసు సిబ్బంది, కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ పనులకు నిధులు మంజూరు

-ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి సెప్టెంబర్ 17 తెలంగాణ పత్రిక





సారంగాపూర్ మండలంలోని బీరవెల్లి, ఆలూరు గ్రామాల్లో లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ పనులకు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. బీరవెల్లి గ్రామ లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణకు రూ.69,10,000/- (అరవై తొమ్మిది లక్షల పదివేల రూపాయలు), ఆలూరు గ్రామ లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణకు రూ.32,50,000/- (ముప్పై రెండు లక్షల యాభైవేల రూపాయలు) మంజూరయ్యాయని ఆయన వెల్లడించారు. ఆలూరు లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియ ఇప్పటికే పూర్తయిందని తెలిపారు. ఈ పనులు పూర్తయితే గ్రామాల్లోని రైతులకు నీటి సౌకర్యం లభించి, వ్యవసాయానికి మేలు కలుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. నిధుల మంజూరులో కృషి చేసిన ఎమ్మెల్యే కు గ్రామాల రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# బహదూర్ పేట కుమ్మర సంఘం ఎన్నిక ఏకగ్రీవం

**ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ పరిధిలోని బహదూర్ పేటలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం బుధవారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఆలేరు మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్, కో కన్వీనర్ జివికపల్లి సత్యనారాయణ హాజరై కార్యక్రమాన్ని నడిపించారు. ఈ సమావేశంలో బహదూర్ పేట గ్రామశాఖ నూతన కమిటీలో గ్రామశాఖ అధ్యక్షునిగా కొరుటూరు ఉపేందర్, ఉపాధ్యక్షుడిగా కొరుటూరు ఉదయ్ కిరణ్, ప్రధాన కార్యదర్శిగా కొరుటూరు



ఉదయ్ కుమార్, కోశాధికారిగా కొరుటూరు శివకుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ – కుమ్మరులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికపరంగా అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, కుమ్మర్లు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అన్నారు. కుమ్మర్ల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక సహాయ సహకారాలు అందించాలని కోరారు. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొరుటూరు బాలరాజ్, కొరుటూరు శ్రీనివాస్, సాయి గూడెం అధ్యక్షుడు గంగాధరి పరమేష్, గంగాధరి కిరణ్ కుమార్, గంగాధరి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థితిల వ్యవస్థకి చేరిన గుడుపల్లి గ్రామ పాఠశాల భవనం



**జహీరాబాద్ నియోజకవర్గం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17,**



మొగుడంపల్లి మండలంలోని గుడుపల్లి గ్రామంలో పాఠశాల భవనం పూర్తి స్థాయిలో స్థితిల వ్యవస్థలోకి వచ్చిన కూడా సంబంధించిన ఆధికారులు కానీ,ప్రభుత్వాలు కానీ, పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు మరియు గ్రామ పెద్దలు అందరూ పాఠశాల భవనాన్ని వెంటనే కూల్చేసి కొత్త భవనాన్ని నిర్మించాలని కోరుతున్నారు. గత ప్రభుత్వాలు కూడా ఇదే విధంగా నిర్లక్ష్య ధోరణితో పరిపాలించాయని ప్రజలు వాపోయారు.

## ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజా పాలన దినోత్సవాలు



**నూతనకల్, సెప్టెంబర్ 17( తెలంగాణ పత్రిక)**

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా నూతనకల్ మండలంలోని ఎమ్మార్వో,ఎంపీడీవో కార్యాలయాల ఆవరణలో ఎమ్మార్వో శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,మరియు PACS చైర్మన్ నాగం జయసుధ రెడ్డి, ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచనం...

**-కరెంటు,రోడ్డు,నీళ్లు లేవు**
**-ఆదివాసీల బతుకులు అగమ్య గోచరం.**
**-జాతీయ జెండా ఎగురేసిన సామాజిక కార్యకర్త అడ్వకేట్ కర్నె రవి.**

**మణుగూరు సెప్టెంబర్ 17, తెలంగాణ పత్రిక.-**

ఎందరో తెలంగాణ సాయుధ పోరాట వీరుల కృషి ఫలితంగా నేడు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త అడ్వకేట్ కర్నె రవి అన్నారు. బుధవారం కరకగూడం మండలం కన్నాయిగూడెం పంచాయతీలోని ఆదివాసీ గ్రామం అంగూరి గూడెం గ్రామంలో కర్నే రవి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనులు మహానుభావులు తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించి తమ ప్రాణ త్యాగం చేసి,



రాష్ట్రాన్ని సాధించి పెట్టారని అన్నారు. గ్రామంలోని ఆదివాసీల సమస్యలు నేటికీ పరిష్కారం కాకుండా అలాగే ఉన్నాయని అన్నారు. గ్యాస్ సౌకర్యం, కరెంటు సౌకర్యం, రోడ్డు సౌకర్యం లేకుండా ఆదివాసులు



ఇబ్బంది పడుతున్న ఎమ్మెల్యేలు ఎంపీలు ఏమి పట్టించుకోకుండా పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. అంగూరి గూడెం గ్రామానికి రోడ్డు సౌకర్యం, కరెంటు వచ్చినప్పటికీ, స్థానిక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు నిర్లక్ష్యం అధికారులు అశ్రద్ధా చేస్తున్నారు అన్నారు. అతి త్వరలోనే గ్రామానికి రోడ్డు కరెంటు నీళ్ల సౌకర్యం కల్పిస్తానని కర్నె రవి గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

# జిల్లా కాంగ్రెస్ నాయకులు రోకటి సురేష్ దశదినకర్మల్లో పాల్గొన్న

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఉమ్మడి ఖమ్మం జిల్లా,కాంగ్రెస్ నాయకులు జూలూరుపాడు మండలం పాపకోట్ల నివాసి రోకటి సురేష్, ఇటీవల అనారోగ్యంతో మరణించారు.,పాపకొట్ల, లోని ఆయన స్వగృహంలో జరిగిన దశదినకర్మల్లో,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ



సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.పాత పాల్వంచ కు చెందిన రైతు నాయకులు రావెళ్ల ఆదినారాయణ,యాట సురేష్, మామిళ్ళ రమేష్, దశదినకర్మల్లో కొత్వాల, పాల్గొని సంతాపం సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు,పాల్వంచ,సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, చింతలపూడి రాజశేఖర్,పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వరరావు, ఉండేటి శాంతివర్ధన్,సాంబయ్య నాగార్జున,చింతలపూడి వెంకన్న, మున్నూరు కాపు సంఘం నాయకులు నాగేశ్వరరావు,వివిఎస్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# అదిలాబాద్ పత్తి రైతులను నిండా ముంచుతున్న కేంద్ర సర్కారు

**-విదేశీ పత్తి దిగుమతిని నిలిపివేయాలి**
**-పిడిపిఎస్ విధానాన్ని ఆదిలాబాద్ లో అమలు చేయవద్దు**
**-అమెరికా మక్కల దిగుమతిని కూడా నిలిపివేయాలి**
**-బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అదిలాబాద్ జిల్లా పత్తి రైతాంగం పై శరగాతం విధించిందని, దీనివల్ల పత్తి రైతులు పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోతారని వ్యవసాయం దెబ్బతింటుందని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి పేర్కొన్నారు



బోథ్ మండలంలోవర్షాల వల్ల నష్టపోయిన పంటలను పరిశీలిస్తూ ములిగే నక్క పై తాటి పండు పడ్డట్టుగా యూరియా కొరత, వర్షాకాలం ప్రారంభంలో అనావృష్టి, పంట పూతాకాయ దశలో అతివృష్టి వల్ల, వరదల వల్ల రైతాంగం నష్టంలో ఉన్న సమయంలో విదేశీ పత్తి దిగుమతి సుంకాన్ని ఎత్తివేసి దేశీయ పత్తికి గిరాకీ లేకుండా చేయడం రైతాంగం నడ్డి విరవడమే అవుతుందని తెలియజేశారు అదిలాబాద్ జిల్లాలో పీఎం ఆశా పథకం(Pradhanamantri Annadatha Aay Sanrakshan Abhiyan) కింద పిడిపిఎస్ విధానం(Price Deficiency Payment Scheme)ద్వారా కొనుగోలు చేపట్టడం వెనుకబడిన జిల్లాలో పంట రిజిస్ట్రేషన్, పారదర్శక వేలం, ప్రత్యక్ష చెల్లింపులు సాధ్యం కాక రైతుల నష్టపోయే ప్రమాదం ఉంది కావున ఈ విధానాన్ని ఆదిలాబాద్ జిల్లాలో చేపట్టకుండా ఉండాలని రైతు సంఘం తరఫున డిమాండ్ చేశారు అమెరికాకు తలొగ్గి పత్తిపై దిగుమతి సుంకాన్ని రద్దు చేసిన మోడీ ప్రభుత్వం, ప్రస్తుతం సీజన్లో అధికంగా సాగుతున్న మక్కా (మొక్కజొన్న) దిగుమతులను కూడా చేసుకోవద్దని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, పిఎసిఎస్ డైరెక్టర్ చట్ల ఉమేష్, ఆత్మ డైరెక్టర్ మడావి గంగారం, యువజన కాంగ్రెస్ మండల ఉపఅధ్యక్షులు సుద్దుల అరుణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజశేఖర్, అచ్చుతానంద రెడ్డి, గోజల భోజ రెడ్డి, సుదర్శన్, స్వామి పలువురు రైతులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ బాలికల పాఠశాలలో ఘనంగా జాతీయ పతాకం ఆవిష్కరణ



**కోదాడ : సెప్టెంబర్ 17 ( తెలంగాణ పత్రిక )**

పిఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత కోదాడ పాఠశాలలో తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా పాఠశాల ఇన్చార్జ్ అయినటువంటి ప్రధానోపాధ్యాయురాలు ఎం.మంగమ్మ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని తెలంగాణ విమోచన యోధుల త్యాగాలను స్మరించుకున్నారు. విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక చైతన్యం పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని ఇన్చార్జ్ హెడ్ మాస్టర్ ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## విధులను బాధ్యతగా నిర్వహిస్తా

**-గ్రామ పరిపాలన అధికారి అజీజ్**



**ముధోల్,17సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు విధులను బాధ్యతగా నిర్వహిస్తానని అష్ట గ్రామ పరిపాలన అధికారి అజీజ్ అన్నారు. బుధవారం మండలంలోని అష్ట గ్రామ పరిపాలన అధికారిగా బాధ్యతలను చేపట్టారు. దీంతో గ్రామ మాజీ సర్పంచ్ రమేష్, నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో జరిగే ప్రభుత్వ పథకాలపై అర్హుల ఎంపిక, పలు అంశాలను పర్యవేక్షణ చేసి ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీడీసీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి




**కోదాడ :సెప్టెంబర్ 17(తెలంగాణ పత్రిక)**

లంబాడీల ఆత్మగౌరవ సభకు వేలాదిగా తరలి రావాలని లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి భూక్యా కోట్యా నాయక్ అన్నారు. ఈనెల 19న హైదరాబాద్ లోని ఇందిరా పార్కులో జరిగే లంబాడీల ఆత్మగౌరవ సభ విజయవంతం కోసం ప్రతి ఒక్కరు రావాలని కోరారు. అనంతరం బాలాజీ నగర్ కెఆర్ఆర్ కాలేజీ ఆవరణలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. లంబాడీల వేష,భాషలను,జీవన శైలిని మరియు తెలంగాణ రాష్ట్రంలో అప్పటి లంబాడీల సోషల్ స్టేటస్ ను పరిగణలకు తీసుకుని ఆర్టికల్ 342 ప్రకారం 1976లో పార్లమెంట్లో అమలు చేయటం జరిగింది.. అప్పటికి 20 సంవత్సరాల రిజర్వేషన్ ని బంజారాలు కోల్పోయి ఉన్నారు.. ఆత్మగౌరవ సభ కు వేలాదిగా తరలి రావాలని కోరారు. ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలిగించడం సరికాదని అన్నారు. బ్రిటీష్,నిజాం కాలంలోనే లంబాడీలు ఎస్టీలుగా గుర్తించబడ్డారని చరిత్ర స్పష్టం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బర్మావత్ రాజునాయక్ జిల్లా అధ్యక్షుడు భూక్య రవినాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బానోతు నందలాల్ నాయక్, రాజు నాయక్ ,బానోతు సైదానాయక్ సేవాలాల్ సేన అజ్మీరా వాసునాయక్, కృష్ణ, నాగు, బాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చింతల పాణి శ్రీనివాస్ రెడ్డికి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పరామర్శ

**ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి :**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల పాని శ్రీనివాస్ రెడ్డి ఇటీవల యాక్సిడెంట్లో గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వారిని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఏజస్, మాజీ ఎంపిటిసి ఆరే ప్రశాంత్, పిఎస్పిఎస్ డైరెక్టర్ సాగర్ రెడ్డి , కృష్ణ, రాములు, శ్రీను ,భాస్కర్ ,సిద్ధులు ,యాదగిరి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక



## వ్యవసాయ మార్కెట్ లో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు




పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)ప్రతినిధి పున్నం సారయ్య : సెప్టెంబర్ 17

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ప్రజల త్యాగస్ఫూర్తిని స్మరించుకున్నారు.ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, తెలంగాణ అభివృద్ధి దిశగా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భట్టు నాయక్, డైరెక్టర్లు, రైతులు, సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



నూతనకల్ సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక)

నూతనకల్ మండల పరిధిలో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానం ఉమాదేవి ఫంక్షన్ హాల్ గుండ్ల సింగారం (నూతనకల్ ) నందు ఘనంగా శాలువాలు, పూలమాలలు, ప్రశంసా పత్రాలు,మెమొంటోలతో సత్కరించడం జరిగింది. దీనికి విశిష్ట అతిథులుగా తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి మరియు నూతనకల్ PACS చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, అన్ని ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష,కార్యదర్శులు ఉపాధ్యాయనీ ,ఉపాధ్యాయులు సన్మాన గ్రహీతలు మరియు మండల విద్యాధికారి రాములు నాయక్,మండల నోడల్ అధికారి శివయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.

## పూర్వ విద్యార్థులే పాఠశాలకు తరగని నిధి

–అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి.ఎం. షేక్



తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17 ధర్మారం

పూర్వ విద్యార్థులే పాఠశాలకు తరగని నిధి అనీ, పూర్వ విద్యార్థులు పాఠశాల వసతుల కల్పనలో తమవంతుగా సహకారం అందించటం అభినందించదగ్గ విషయం అని జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి. ఎం. షేక్ ప్రశంసించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో బుధవారం రోజున ఇదే పాఠశాలలో 1995 నుండి 2000 సంవత్సరాల్లో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు జిల్లాల సతీష్,కోల కరుణాకర్, గోనె ఎల్లయ్య,కొత్తూరి నవీన్,గుండా జితేందర్ రెడ్డి,ముత్యాల రమేష్ కోల రాజులు ముందుకు వచ్చి పాఠశాలలోని 95 మంది విద్యార్థులకు పదివేల రూపాయల విలువైన టై, బెల్ట్, ఐడెంటిటీ కార్డులు జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి. ఎం. షేక్ మరియు మండల విద్యాధికారి ప్రభాకర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అలాగే ఫార్మాటివ్ అస్సెస్మెంట్ టెస్ట్ లో ప్రతీ తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులకు నేమ్ బ్యాడ్జిలను అందించారు.ఈ సందర్భంగా షేక్ మాట్లాడుతూ బాల్యంలో తాము చదువుకున్న పాఠశాలను మరవకుండా పాఠశాల పై ప్రేమతో ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల కొరకు టై,బెల్ట్, ఐడెంటిటీ కార్డులు బహుమతిగా అందించటం అభినందనీయమన్నారు. ఇలాగే పూర్వ విద్యార్థులు ముందుకువచ్చి పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ విద్యాసంవత్సరం పాఠశాల విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు మరింత శ్రమించి పాఠశాలను ఎఫ్. ఎల్. ఎన్ చాంపియన్ పాఠశాలగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రభాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న,ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు సరిత,ఏ ఏ పి సి ఛైర్ పర్సన్ ఏలేటి పద్మ,మాజీ సర్పంచ్ బద్దం సుజాత, ఉపాధ్యాయులు గంద్రాతి శ్రీలత, అనుమల్ల శారద,చెక్కపల్లి అరుణశ్రీ, పూసాల స్రవంతి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఎదుల్ల ప్రేమ్ సాగర్,తల్లిదండ్రులు జిల్లెల సతీష్, ఎదుల్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వికాస్ దివాస్ వేడుకలు

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో వికాస్ దివాస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మేరా యువభారత్ వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరిండెంట్ బానోతు దేవిలాల్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా, పలువురు సంఘసంస్కర్తలు, స్వాతంత్ర్య సమరయోధుల జయంతులను పురస్కరించుకొని ఈ వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థుల కోసం వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ బిందు మాధవి మాట్లాడుతూ,



భారత ప్రధాని కలలుగన్న అభివృద్ధి భారత్ సాధనలో యువత ప్రధాన భూమిక పోషించాలి. క్లీన్ ఇండియా,గ్రీన్ ఇండియా నినాదాన్ని ఆచరణలో పెట్టి, పరిసరాల పరిశుభ్రతకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి అని పిలుపునిచ్చారు.అలాగే మేరా యువభారత్ వాలంటీర్ బానోతు వీరన్న నాయక్



మాట్లాడుతూ,భారతదేశంలో దాదాపు 35 శాతం యువత ఉంది. దేశ అభివృద్ధికి వారి పాత్ర కీలకం. విద్యార్థి దశ నుంచే మంచి నైపుణ్యాలు, సత్ప్రవర్తన అలవర్చుకోవాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్ యాదలక్ష్మి, అధ్యాపక వర్గం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు గూడూరు మోహన్ రెడ్డి కంస్య విగ్రహావిష్కరణ



–ఇనాగ్రేషన్ చేసిన స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబరు 17.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంఘం బ్రిడ్జి దగ్గర శ్రీ వెంకటేశ్వర ఎత్తిపోతల పథకం ఎదుల గూడెం ముఖ్య సలహాదారులు మరియు ఎస్సీఈ కామన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ రిటైర్మెంట్ కీర్తిశేషులు గూడూరు మోహన్ రెడ్డి గారి సమస్య విగ్రహావిష్కరణ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆవిష్కరణ చేసినారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక్కడి ప్రాంతం రైతుల శ్రేయస్సు ఆలోచన చేసి ఇరిగేషన్ డిపార్ట్మెంటులో ఉండి రైతాంగం కోసం అనేక సేవా



కార్యక్రమాలు చేసిన గూడూరు మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు. మోహన్ రెడ్డి ఆశయ సాధనాలు వారి కుటుంబ సభ్యులు చెడి ప్రాంతం రైతులు ఆచరించాలని లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు విషయంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడినారు. ఎమ్మెల్యేకు కాలువ మరమ్మతు కోసం పరిసర రైతులు 5 లక్షల



రూపాయలు నిధులు ఇవ్వాలని అడిగినారు ఎమ్మెల్యే గారు చేపిస్తానని మాట ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మండల నాయకులు డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మార్కెట్ చైర్మన్ బీమా నాయక్ పాశం సత్తిరెడ్డి కనుక కిష్టయ్య కాసుల వెంకన్న మాజీ ఎంపీపీ సత్యనారాయణ మాజీ మార్కెట్ చైర్మన్ కందాల రామకృష్ణారెడ్డి బద్దం సంజీవరెడ్డి చెరుకు శివయ్య గౌడ్ ఈ తాప రాములు జక్క జంగారెడ్డి మామిడి సత్తిరెడ్డి పసల విజయ్ బోళ్ల శ్రీనివాస్ గుండు దానయ్య ఇరిగేషన్ డిపార్టుమెంటు ఉద్యోగస్తులు రైతులు పాల్గొన్నారు.

# పోషణ మాసోత్సవాలు విజయవంతం చేయాలి



–మంత్రి సీతక్క.

ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

మారుతున్న జీవనశైలి మార్పుల కారణంగా ఎదురయ్యే ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొనేందుకు పోషకాహారం తీసుకోవాలని, ఈనెల 17 నుండి వచ్చే నెల 16 వరకు జిల్లాలో నిర్వహించనున్న పోషణ మాసోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క సూచించారు. కేంద్ర సమాచార శాఖ యొక్క సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో బుదవారం స్థానిక గిరిజన భవన్‌లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌కు, పోషణ మాసోత్సవాల ప్రారంభోత్సవం కు ముఖ్య అతిథిగా విచ్చేసి మంత్రి సీతక్క ప్రారంభించారు. అనంతరం మంత్రి సీతక్క చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. సమక్షంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఫోటో ఎగ్జిబిషన్ నిర్వాహకులైన శ్రీధర్ సూరునేని పోషకాహార దృశ్యాలను మంత్రి సీతక్కకు వివరించారు. పోషణమాసం పురస్కరించుకొని ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ సూరునేని ఏర్పాటు చేసిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సెల్ఫీ బూత్, 360 డిగ్రీ సెల్ఫీ కెమెరాతో సెల్ఫీ తీసుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన అంగన్వాడీ టీచర్లను కేంద్ర సమాచార శాఖ తరఫున సన్మానించారు. ఈ సందర్భంగా సభా అధ్యక్షత వహించిన శ్రీధర్ సూరునేని మాట్లడుతూ, దేశవ్యాప్తంగా నేటి నుంచి పోషణ మాసం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో



ములుగులో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామని తెలిపారు. పోషకాహారం ఆవశ్యకత, వివిధ అనారోగ్య సవాళ్లను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ఆహారం గురించి ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ గురించి వివరించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సీతక్క మాట్లాడుతూ.... నెలరోజుల పాటు జిల్లాలో విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తూ పోషకాహారం ప్రాధాన్యతను వివరించాలని అన్నారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తీసుకోవలసిన ఆహారం, పోషణ పర్యవేక్షణపై గ్రామస్థాయిలో సభలు సమావేశాలు ఏర్పాటు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల బరువు, ఎత్తు తూచడం, తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి పోషకాహారం ప్రాధాన్యత వివరించడం, కిశోర బాలికలకు వైద్య పరీక్షలు వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తల్లిపాల ప్రాధాన్యత, కిచెన్ గార్డెన్ ఏర్పాటు, పరిశుభ్రత పాటించడం, పోషకాహారాల ప్రదర్శన ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని తెలిపారు. విద్య, వైద్య, పంచాయతీరాజ్, డిఆర్డీఓ తదితర శాఖల అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో శిశు, మహిళా సంక్షేమానికి పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఆంగ్ల మాద్యమంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, పిల్లలకు అందించే పోషకాహారంలో కాలమాణ పరిస్థితులకు తగినట్లు మార్పులు చేస్తున్నామని తెలిపారు. ఉత్తమమైన ఆహారం ఆవశ్యకత గురించి తెలియజేసేలా ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు




చేసిన ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ ను అభినందించారు. అనంతరం పోషణ మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేశారు. పోషకాహారంపై ఏర్పాటు స్టాల్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోషణమాసం పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో అవగాహన కోసం ఉద్దేశించిన ఎగ్జిబిషన్‌కు వేదికగా ములుగు ఎంచుకోవడం సంతోషకరమన్నారు. పౌష్టికాహార ఆవశ్యకతను క్షేత్ర స్థాయిలో తెలియజేయడంలో అంగన్వాడీ కార్యకర్తల పాత్ర ముఖ్యమైనదని తెలిపారు. పిల్లలు, వృద్ధుల్లో ఎదురవుతున్న పోషకాహార సమస్య, పరిష్కార మార్గాలు గురించి విపులంగా తెలియజేయాలని అన్నారు. సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ వైఎల్ శ్రీనివాస్ ప్రసంగిస్తూ, వెనుకబడిన ములుగు జిల్లాలో పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు కేంద్ర సమాచార శాఖ ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శకులు వీక్షించారు. సెల్ఫీ బూత్‌లో ఫోటోలు దిగడంతో పాటుగా 360 డిగ్రీ కెమెరాతో ఫోటోలో తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, పీడీ డీఆర్‌డీఏ శ్రీనివాస్ రావు, జిల్లా సంక్షేమాధికారి తుల రవి, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, డీపీఆర్ఓ రఫీక్, సీడీపీఓ శిరీష, వివిధ విభాగాల జిల్లా అధికారులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.